VISALAANDHRA. VIJAYAWADA PHONE NO. 376

700860

Dept. of Information and Public Relations, Hyd. A. P.

6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం. A 203

శ్రీ గోపాలన్‌ను చూడటానికై కొట్టాయంకు కేలప్పన్ పయనం

కోళికోడ్, జూన్ 16

శ్రీ గోపాలన్‌ను చూడటానికై సర్వోదయ నాయకుడు శ్రీ కేలప్పన్ నేడు కొట్టాయంకు పయనమై వెళ్ళారు.

శ్రీ కేలప్పన్ అమరావతికి కూడ వెళ్ళి అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలిస్తారు.

విశాలాంధ్ర

సంపుటి 11] విజయవాడ • 17 జూన్ 1961 శనివారం • [సంచిక 92

నెల్లూరు సహకార భూమి తనఖా బ్యాంకు సర్వసభ్య సమావేశం

అపుచేస్తూ హైకోర్టు ఉత్తర్వు

హైదరాబాద్, జూన్ 16

ఈనెల 17వ తేదీన నెల్లూరు సహకార భూమి తనఖా బ్యాంకు సర్వసభ్య సమావేశం జరపవలసిందిగా సహకార సంఘాల రిజిష్ట్రారు లోగడ ఇచ్చిన ఉత్తర్వును అపుచేస్తూ నిన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వు చేసింది.

కేరళలో కొట్టాయం కలెక్టరాఫీసుముందు పికెటింగ్ ప్రారంభం

ప్రసిద్ధ పాత్రికేయుడు శ్రీ ఖాసా సుబ్బారావు మృతి

మద్రాసు, జూన్ 16

సుప్రసిద్ధ పత్రికా సంపాదకుడు శ్రీ ఖాసా సుబ్బారావుగారు నేడు తెల్లవారుజామున గుండెజబ్బువల్ల 8-10 గంటలకు శాశ్వతంగా కన్నుమూశారు. ఆయన వయస్సు 65. ఒక పక్షంరోజులుగా ఊపిరితిత్తులలో శోథంచేరుకొని వారు మంచంలో వున్నారు.

ఆయనకు ఇద్దరు బిడ్డలున్నారు. శ్రీ సుబ్బారావుగారు సహాయ నిరాకరణోద్యమం రోజుల్లో పత్రికా రంగంలో ప్రవేశించారు. శ్రీ ప్రకాశం స్థాపించిన "స్వరాజ్య" అనే దినపత్రికలో మొదట చేరారు. ఆ తరువాత బొంబాయినుండి వెలువడే "ఫ్రీప్రెస్ జర్నల్" కలకత్తానుండి ప్రచురితమయ్యే "ఇండియన్ ఫైనాన్స్" అనే పత్రికలలో సహాయ సంపాదకులుగానూ, ఆ తరువాత మద్రాసు ప్రముఖ దినపత్రికల్లో ఒకటైన "ఇండియన్ ఎక్స్‌ప్రెస్"లో సంపాదకులుగానూ పనిచేశారు.

'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' నుండి రాజీనామాచేసి 'స్వతంత్ర' అనే పేరుతో ఒక రాజకీయ ఇంగ్లీషు వారపత్రికను స్థాపించి దానికి సంపాదకుడుగా వున్నారు.

శ్రీ సుబ్బారావు జీవిత సంగ్రహం

శ్రీ ఖాసా సుబ్బారావు 1896 జనవరి 28న నెల్లూరు జిల్లాలో ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. మద్రాసులోని ప్రెసిడెన్సీ కళాశాలలో పట్టభద్రులయ్యారు.

రాజమండ్రి ట్రెయినింగుకాలేజీలో యల్.టి. ప్యాసయి ఒక మిడిల్ స్కూలు హెడ్‌మాస్టరుగ రెండేళ్లు పనిచేశారు.

1928 లో శ్రీ టంగుటూరి ప్రకాశంగారి ప్రోత్సాహంపై రాజకీయాల్లో ప్రవేశించి నెల్లూరుజిల్లాలో కాంగ్రెసు ప్రచారం చేశారు. ఆ తరువాత 1924 లో 'స్వరాజ్య' పత్రికలో చేరారు. జాతీయోద్యమంలో శ్రీ సుబ్బారావు మూడు సార్లు జైలుకు వెళ్ళారు. విదేశవస్త్రాల బహిష్కరణపై పికెటింగ్ జరిపినందుకు ఆయన్ను పోలీసులు తీవ్రంగా కొట్టిన సందర్భాలున్నాయి.

ఆయన 'ఫ్రీప్రెస్ జర్నల్'కు సహాయ సంపాదకుడుగా పనిచేస్తున్నప్పుడు ప్రభుత్వ ఉత్తర్వులను ధిక్కరించి క్వెట్టాభూకంపానికి సంబంధించిన వివరాలు ప్రకటించినందువల్ల పత్రిక కట్టిన ధరావతు మొత్తం 40,000 ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నది.

శ్రీ ఖాసా సుబ్బారావు మృతికి గాఢ సంతాపం తెలుపుతూ స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి నేడొక ప్రకటన చేశారు.

గణతంత్ర పరిషత్ కొత్త నాయకుడు పాట్నా మహారాజు

భువనేశ్వర్ జూన్ 16

ఒరిస్సా శాసనసభకు కొత్తగాఎన్నికయిన గణతంత్ర పరిషత్తు సభ్యులు పాట్నా మహారాజా శ్రీ ఆర్. యన్. సింగ్‌దేవ్‌ను నాయకుడుగా ఎన్నుకొన్నారు. 120 మంది సభ్యులున్న ఒరిస్సా శాసనసభలో 37 మంది గణతంత్ర పరిషత్తు సభ్యులున్నారు. పార్టీ ఉపనాయకుడుగా రఘునాధమిశ్రాను, చీఫ్ విప్ గా ఒరిస్సా మిశ్రమ మంత్రివర్గంలో ఆరోగ్యశాఖ మంత్రిగావున్న శ్రీ రాంప్రసాద్ మిశ్రాను ఎన్నుకొన్నారు.

మాజీ నీలగిరిసంస్థానాధీశ్వరుడయిన శ్రీ హరేంద్రచంద్ర మర్దరాజ్ హరిచంద్రన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

కృష్ణ నీటిమట్టం

విజయవాడ, జూన్ 16

నేటి మధ్యాహ్నం 3 గంటలకు ఆనకట్టవద్ద 8.0 అడుగులనీరు ప్రవహిస్తోంది.

భారత కమ్యూనిస్టు పార్టీ ఐక్యత

శ్రీ అజయ ఘోష్ ప్రకటన

బెంగుళూరు, జూన్ 15

భారత కమ్యూనిస్టుపార్టీలో ఐక్యత లేదని ప్రచారమయ్యే పత్రికావార్తలు తప్పులతడకలనీ, భ్రాంతిగా నిరాధారమైనవనీ, ఐక్యతలేదని భావించేందుకు ఎలాంటి ఆస్కారం కనిపించడంలేదనీ భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ ఘోష్ నేడిక్కడ ప్రకటించారు.

నేడు విలేకరులతో మాట్లాడుతూ విజయవాడలో జరిగిన మహాసభలో కమ్యూనిస్టుపార్టీ అన్ని తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించిందనీ, ఆ నిర్ణయాలను పార్టీశాఖలన్నీ ఆమోదించాయనీ తెలిపారు.

శ్రీ ఏ. కె. గోపాలన్‌ను నిరశన వ్రతాన్ని విరమించమని కోరుతూ పార్టీ ప్రధాన కార్యాలయంనుండి ఆదేశం వచ్చిందని వెలువడిన వార్తను ఖండిస్తూ "అసలు అలాంటి ఆదేశమే లేదు. ఆ వార్త పచ్చి అబద్ధం. నేను ఇక్కడేవుంటే ఢిల్లీనుండి ఆ ఆదేశం పంపడానికెక్కడెవరున్నారు! అది కేరళలో మా పార్టీ శాఖ నిర్ణయించుకోవలసిన సమస్య" అని చెప్పారు.

గోవా జాతీయ నాయకురాలు విజయవాడ రాక

విజయవాడ, జూన్ 16

"ఫ్రీ గోవా" పత్రిక సంపాదకురాలు, గోవా జాతీయ నాయకురాలు అయిన శ్రీమతి బెర్టాబ్రాగంజా నేటి ఉదయం బొంబాయినుండి యిచ్చటకు వచ్చారు. నేడు ఏలూరులో ఏర్పాటు చేయబడ్డ కార్యక్రమాల్లో పాల్గొనటానికి అక్కడికి వెళ్ళారు.

రేపు విజయవాడకు వచ్చి ఇక్కడ సమావేశాల్లో పాల్గొంటారు.

రైల్వేస్టేషనులో స్థానిక శాంతి సంఘం తరపున శ్రీయుతులు జి. రాధాకృష్ణమూర్తి, పొన్నం వీరరాఘవయ్యగార్లు, యువజన నాయకులు శ్రీ చిగురుపాటి వీరయ్య, చిట్టినేని జనార్దనరావుగార్లు ఆమెకు స్వాగతం యిచ్చారు.

అమరావతి రైతులపట్ల వైఖరికి నిరసనగా కర్షకసంఘ ఉద్యమం

ఇప్పటికి 20 మంది వాలంటీర్ల అరెస్టు

కొట్టాయం, జూన్ 16

ఉడుంపంచి కోయల్ తాలూకాలోని అటవీ భూములనుండి బేదఖల్ చేయబడ్డ రైతుల, వ్యవసాయ కార్మిక కుటుంబాలపట్ల కేరళ ప్రభుత్వం అవలంబిస్తున్న అమానుష వైఖరికి నిరసనగా కేరళ కర్షక సంఘం నేడు కొట్టాయం జిల్లా కలెక్టరాఫీసుముందు పికెటింగ్ ప్రారంభించింది.

పికెటింగ్ చేస్తున్న 20 మంది వాలంటీర్లను పోలీసులు నేడు అరెస్టుచేశారు.

శాసనసభ్యుడు శ్రీ పి. భాస్కరన్ నాయర్ నాయకత్వాన 10 మంది వాలంటీర్లు కలెక్టరు కార్యాలయం పశ్చిమ సింహద్వారంవద్ద పికెటింగ్ చేశారు.

తరువాత మరో పదిమంది వాలంటీర్లు తూర్పునవున్న గేటుముందు పికెటింగ్ ప్రారంభించారు.

పికెటింగ్ నేడుదయం 11 గంటలకు ప్రారంభమయింది. 12-30 కు పికెటింగ్ చేస్తున్నవారి అరెస్టు జరిగింది. పోలీసులు బలప్రయోగం చేసి వాలంటీర్లను పోలీసువానులోనికి ఎక్కించారు.

అరెస్టు తరువాత పట్టణ ముఖ్య వీధుల్లో పెద్ద ఊరేగింపు జరిగింది. ఆ తరువాత బహిరంగసభలో ప్రభుత్వ వైఖరిని విమర్శిస్తూ పలువురు ప్రసంగించారు.

నంబూద్రిపాద్ చాకో చర్చలు

కొట్టాయం, జూన్ 15

అమరావతి రైతుల సమస్యలను పరిష్కరించే మార్గాన్నిగూర్చి కేరళ ప్రతిపక్ష నాయకుడు శ్రీ నంబూద్రిపాద్‌తో కేరళ హోంమంత్రి శ్రీ చాకో నేటిసాయంత్రం చర్చలు జరిపారు. ఈ సంభాషణలు శ్రీ చాకో అభ్యర్థనపైన జరిగాయి. శ్రీ నంబూద్రిపాద్‌తో చర్చించడానికి శ్రీ చాకో ఇక్కడికి వచ్చారు.

ఈ సంభాషణలలో మాజీ రెవెన్యూ మంత్రి శ్రీమతి ఆర్. కె. గౌరికూడా పాల్గొన్నారు.

ఆల్జీరియా యుద్ధ విరమణ పొడిగింపు

ఫ్రెంచి ప్రభుత్వ ప్రకటన

పారిస్, జూన్ 15

ఆల్జీరియాలో తాను ప్రకటించిన యుద్ధవిరమణ గడువును యింకా పొడిగించేందుకు ఫ్రెంచి ప్రభుత్వం నేడు నిర్ణయించిందని నేడొక అధికార ప్రకటన వెలువడింది. ఒక నెలరోజుల వరకు అమలు జరపదలచుకున్న మొదటి ప్రకటన గడువు వచ్చే మంగళవారంతో పూర్తి కానుంది.

తాత్కాలిక ఆల్జీరియా రిపబ్లిక్ ప్రభుత్వంతో ఎవియాన్‌లో సంప్రతింపులు ప్రారంభించినప్పటినుండి తాము ఆల్జీరియాలో యుద్ధ విరమణను అమలుజరుపుతున్నామని ఫ్రెంచి ప్రభుత్వం వాదిస్తున్నారు. కాని, అలా జరగడంలేదని ఆల్జీరియా జాతీయవాదులు తెలుపుతున్నారు.

ఎవియాన్ సంప్రతింపులు ప్రస్తుతం వాయిదా పడ్డాయి.

యుద్ధ విరమణను పొడిగించాలనే నిర్ణయం, ఈరోజ డిగాల్ అధ్యక్షతన జరిగిన ఫ్రెంచి మంత్రివర్గ సమావేశం చేసింది.

'ఇది పార్టీ బలాబలాలు తేల్చుకొనేసమస్యకాదు'

అమరావతి రైతుల సమస్యపై బహిరంగ సభలో శ్రీ నంబూద్రిపాద్ వివరణ

కొట్టాయం, జూన్ 15

అమరావతి రైతుల సమస్య కేరళలో అధికారంలోవున్న పార్టీలకు ప్రతిపక్షంలోవున్న కమ్యూనిస్టు పార్టీకి మధ్య బలాబలాలు తేల్చుకొనే రంగంకాదనీ, బలాబలాలు తేల్చుకొనే సంకల్పం ఎన్నికలకే కేరళ ప్రతిపక్ష నాయకుడు శ్రీ నంబూద్రిపాద్ నేడిక్కడొక బహిరంగసభలో మాట్లాడుతూ అన్నారు.

రేపు కొట్టాయం కలెక్టరు కార్యాలయంముందు కేరళ కర్షక సంఘం ప్రారంభించనున్న పికెటింగ్ కార్యక్రమానికి ప్రారంభోత్సవం జరపడానికై మున్సిపల్ మైదానంలో ఈ బహిరంగసభ జరిగింది. సభకు వేలాది ప్రజలు వచ్చారు.

శ్రీ నంబూద్రిపాద్ తన ప్రసంగంలో ఇలా అన్నారు:

"అమరావతి సమస్య వేలాది బీద రైతుల జీవితాలకు సంబంధించిన మానవ సమస్య. ఇందులో రాజకీయ పార్టీల బలాబలాలు తేల్చుకొనే సమస్య ఉత్పన్నంకాదు. దీన్ని తమ ప్రతిష్ఠకు సంబంధించిన విషయంగా ప్రభుత్వం పరిగణించరాదని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మానవతకు సంబంధించిన ఈ సమస్యకు ప్రభుత్వం వెంటనే పరిష్కారమార్గం ఆలోచించాలి. రైతుల క్షేమము మినహా కమ్యూనిస్టుపార్టీకి ఈ విషయమై మరే ఉద్దేశ్యాలు లేవని గట్టిగా చెప్పుతున్నాను.

బేదఖల్ చేయబడిన కుటుంబాల బాధలు తొలగించడానికై మేము ప్రభుత్వం ముందు కొన్ని కనీస కోర్కెలు వుంచాము. వీటిని నెరవేర్చడానికి ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకొన్న తక్షణమే శ్రీ గోపాలన్ తన నిరాహారదీక్ష విరమించగలరు."

కమ్యూనిస్టుపార్టీ, శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రాణాలతో చెలగాటమాడుతున్నదనే ఆరోపణకు శ్రీ నంబూద్రిపాద్ సమాధానం చెబుతూ ఇలా అన్నారు:

"గోపాలన్ మాదిరిగానే వేలాది రైతుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటమాడుతున్నదనే విషయాన్ని మరుగుపరచటానికే ఈ ఆరోపణ. ఎటువంటి సౌకర్యాలు లేకుండా పశువులను దొడ్డిలో తోలిన విధంగా ప్రభుత్వం అమరావతిలో కొన్ని పాకల్లో ఈ కుటుంబాలను ఉంచిన దుర్భర పరిస్థితులు వర్ణనాతీతం.

ఏ సమస్య పరిష్కారానికై శ్రీ గోపాలన్ నిరాహారదీక్ష ప్రారంభించారో అది తీరకుండా శ్రీ గోపాలన్ తన దీక్షను విరమించే సమస్యలేదు.

శ్రీ గోపాలన్ నిరశనవ్రతం విరమించాలని కోరుతూ పార్టీ కేంద్ర కమిటీనుండి కేరళ కమ్యూనిస్టు సమితికి ఎట్టి ఆదేశమూ రాలేదు.

ప్రాజెక్టు ప్రాంతంలో నివసిస్తున్న కుటుంబాలను అక్కడినుండి తరలించడం అవసరమనే విషయంలో ఎవరూ వాదించరు. ఆ విషయమై వివాదమే లేదు. రాష్ట్రాభివృద్ధికి ప్రాజెక్టు ఎంత అవసరమో రైతుల ప్రాణాలు కూడా అంతవిలువైనవి. ఇదే నేడు అమరావతిలోని సమస్య.'

సభలో మాజీ రెవెన్యూ మంత్రి శ్రీమతి గౌరి కూడా ప్రసంగించారు.

హరిజనులను లోనికి రానీకుండా దేవాలయాలను మూసివేస్తున్నట్లు తేలితే వాటిని తీసివుంచడానికి వీలుగా తాము శాసనాన్ని సవరిస్తామని కేరళ దేవాలయాల మంత్రి అన్నారు.

శాసనసభనుండి కమ్యూనిస్టు సభ్యుల వాకౌట్:

ప్రభుత్వ వైఖరికి నిరసనగా

తిరువనంతపురం, జూన్ 16

శ్రీ ఎ. కె. గోపాలన్ నిరాహారదీక్షపట్ల కేరళ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా కమ్యూనిస్టుపార్టీ శాసనసభ్యులు నేడు మళ్ళీ వాకౌట్ చేశారు వీరు మొన్ననే ఈ శాసనసభనుండి సమస్యపై వాకౌట్ చేసిన విషయం పాఠకులకు తెలుసు.

నేడు శాసనసభ కార్యక్రమంలో తాము పాల్గొనదలచుకోలేదని పార్టీ ఉపనాయకుడు శ్రీ అచ్యుతమీనన్ ప్రకటించారు.

శ్రీ గోపాలన్ నిరాహారదీక్షపై శ్రీ అచ్యుతమీనన్ ప్రతిపాదించదలచిన వాయిదా తీర్మానాన్ని స్పీకరు మహమ్మద్ కోయా త్రోసిపుచ్చిన తరువాత ఈ వాకౌట్ జరిగింది.

అమరావతి రైతులసమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ నేడు శాసనసభ సమావేశం ప్రారంభమయ్యేముందు, ప్రజలు ప్రదర్శనలు జరిపారు.

వాయిదా తీర్మానాన్ని త్రోసిపుచ్చుతూ స్పీకరు రూలింగ్ ఇచ్చేముందు అటవీశాఖామంత్రి శ్రీ [illegible] ప్రభుత్వవైఖరిని వివరిస్తూ ఒక ప్రకటన చేశారు

అమరావతిలో ప్రస్తుతమున్న పరిస్థితుల పరిమితిలో అవసరమయిన చర్యలన్నిటినీ తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని శ్రీ [illegible] అన్నారు. ప్రస్తుతం అమరావతిలో రైతులకు కేటాయించిన భూములు సేద్యానికి ఉపయోగపడకపోతే, వారికి వేరే భూములు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదనీ, ఇవ్వనున్న సేవలు చాలవని తేలితే వారికిచ్చే ఉచితసేవల సమస్యను కూడా ప్రభుత్వం పరిశీలిస్తుందనీ అన్నారు; తానిస్తున్న ఈ హామీల దృష్ట్యా సాధ్యమయినంత త్వరలో శ్రీ గోపాలన్ నిరశనవ్రతం విరమించుకొనేలా ప్రతిపక్ష సభ్యులు చూడాలని అన్నారు.

ఇంకా ఇలా అన్నారు:

శ్రీ గోపాలన్ ఎందుకు నిరహారదీక్షను పూనుకొన్నారో నాకు స్పష్టం కాలేదు. అంతకుముందు అమరావతికి తరలించబడ్డవారు తమకు ప్రభుత్వమిచ్చిన భూముల్ని తీసుకోవడానికి నిరాకరించినటు మాకునేదీ రాలేదు.

అమరావతిలో 840 కుటుంబాలకు స్థలాలు కేటాయించాము కాని 400 మంది మాత్రమే ఈ స్థలాలు తీసుకొన్నారు."

శ్రీ అచ్యుతమీనన్ ప్రసంగం

శ్రీ అచ్యుతమీనన్ ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

మంత్రిగారు పరిస్థితులను వివరిస్తూ ప్రకటన చేసినందుకు నాకు కొంతవరకు సంతోషంగావుంది. అయితే ఆయన చెప్పిన మాటలను యథాతథంగా అంగీకరించడానికి ప్రతిపక్షసభ్యులు సిద్ధంగా లేరు.

శ్రీ గోపాలన్ ఎందుకు నిరాహారదీక్షను పూనుకున్నారో తనకు అర్థం కాలేదని మంత్రి అన్నమాటలు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నవి.

అమరావతి రైతులకు సహాయకారిగా వుండే వైఖరి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అయితే మంత్రి చేసిన ప్రకటన ప్రభుత్వం అలాంటి వైఖరి తీసుకొంటుందనే అభిప్రాయం కలిగించటంలేదు.

అమరావతి రైతులకు ప్రభుత్వం ఇస్తున్న సహాయం ఏమాత్రమూ చాలదని ప్రభుత్వపక్ష సభ్యులే మొన్న చర్చ సందర్భాలలో స్పష్టం చేశారు కాని ఇతోధిక సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం ఇంతవరకు ఎట్టి చర్యలూ తీసుకోలేదు. అమరావతికి డాక్టర్లను పంపించామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే అక్కడకు ఒక డాక్టరుకూడా వెళ్ళలేదని తాజాగా మాకు వచ్చిన వార్త. అక్కడికి కొత్తగా వస్తున్న కుటుంబాలకు ప్రభుత్వం కొత్తపాకలు వేయలేదు. మొత్తంపై శ్రీ గోపాలన్ నిరాహారదీక్షపట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని ఖండించక తప్పదు.

శ్రీ గోపాలన్‌పై ఐ. పి. సి 309వ సెక్షన్ క్రింద ఆత్మహత్యా నేరం మోపా

క్షీణిస్తున్న గోపాలన్ ఆరోగ్యం

కొట్టాయం, జూన్ 15

కొట్టాయంజిల్లా ఆసుపత్రిలో నిరాహారదీక్ష కొనసాగిస్తున్న లోక్‌సభలో కమ్యూనిస్టుపార్టీ ఉపనాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ పరిస్థితి నేడింకా క్షీణించింది.

రక్తంలో పంచదార శక్తి తగ్గినందువల్ల శ్రీ గోపాలన్ నేటి ఉదయం మూర్ఛపోయి రెండు నిమిషాలపాటు స్పృహలేకుండా వున్నారని ఆయనకు చికిత్స చేస్తున్న డా॥ కె. యస్. పాయ్ తెలిపారు.

వెంటనే అమ్మోనియా స్పిరిట్ సహాయంతో ఆయనకు స్పృహవచ్చేలా చేశామని, డాక్టరు తెలియజేశారు.

[illegible] బ్రిటిష్ ప్రభుత్వం అవలంబించడానికి సాహసించని విధానం ఈ ప్రభుత్వం అవలంబిస్తున్నది.

ప్రభుత్వం బలప్రయోగంతో శ్రీ గోపాలన్‌కు ఆహారం ఇచ్చేందుకు కూడా పూనుకోవచ్చునని భయం."

శ్రీ గోపాలన్ అరెస్టుకు శ్రీ రాజశేఖరరెడ్డి నిరసన

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, జూన్ 16

కేరళలో పేదరైతులు, వ్యవసాయ కార్మికులపట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి, యీ ప్రజల హక్కులరక్షణకై నిరసనవ్రతంబూనిన శ్రీ ఎ కె గోపాలన్‌ను అరెస్టు చేసినందుకు నిరసన తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి ఒక ప్రకటన చేశారు. శ్రీ గోపాలన్ వెలిబుచ్చిన కోర్కెలను కేరళ ప్రభుత్వ ఆమోదించే విధంగా ప్రజాతంత్ర వాదులంతా ఆందోళన చేయాలని కూడా కోరారు.

ఆ ప్రకటనపాఠం ఇలా వుంది:

"కామ్రేడ్ ఎ. కె. గోపాలన్‌ను కేరళ ప్రభుత్వం అరెస్టుచేసి కొట్టాయం ఆస్పత్రికి తరలించారని విని దిగ్భ్రాంతి చెందాను.

"పార్లమెంటు సభ్యుడు, అఖిల భారత కిసాన్‌సభ అధ్యక్షుడు, భారత కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకులలో ఒకరుఅయిన కామ్రేడ్ ఎ. కె. గోపాలన్ గత వారంరోజులనుండీ నిరసన వ్రతం చేస్తున్నారు. పేదరైతులు, వ్యవసాయ కార్మికులపట్ల కేరళ ప్రభుత్వం చూపుతున్న సానుభూతిరహిత వైఖరికి వ్యతిరేకంగా చిట్టచివరి ప్రయత్నంగా వీరు యీ నిరశనదీక్ష బూనవలసివచ్చింది. ఒక చోట ఒక ప్రాజెక్టును నిర్మించదలచి ఆ ప్రాంతంనుండి రెండువేల కుటుంబాల వారిని ప్రభుత్వం బేదఖలు చేసింది. ఈ అభాగ్యుల పునరావాసానికి తీసుకున్న చర్యలు బహు స్వల్పం.

"అమరావతిలో యీ కుటుంబాలవారికి కేటాయించిన భూమి ఒట్టి పర్ర; సాగుకు లాయకీ అయినది కాదు. నివేశనపరిస్థితులు చాలా దైన్యం గొల్పుతున్నాయి; సౌకర్యపు సాధనాలు దాదాపు లేనేలేవు. అమరావతిలో తాండవిస్తున్న యీ అనారోగ్య పరిస్థితులవల్ల ఇప్పటికే 11 మంది చనిపోయారు. ఇంతకంటే మంచి సౌకర్యాలు, హెచ్చు భూమి అవసరమని పంపుకున్న విజ్ఞప్తులన్నిటినీ పెడచెవిని పెట్టారు. కేరళ ప్రభుత్వం తీసుకున్న ఈ అతినిర్లక్ష్య వైఖరికే కామ్రేడ్ గోపాలన్ నిరసన ప్రకటిస్తున్నారు. అక్కడి ప్రజల ఇక్కట్లు స్వయంగాచూచి, వారి నికృష్ట పరిస్థితులు ఎలావున్నాయో గమనించమని ఆ సమస్యతో సంబంధించిన మంత్రిని కామ్రేడ్ గోపాలన్, తదితర కిసాన్‌సభ, కమ్యూనిస్టు నాయకులు కోరారుగాని యీ అభ్యర్థనను కూడా అధికారులు నిరాకరించారు.

"గ్రామీణ పేదప్రజలపట్ల సానుభూతి ప్రకటించే వారందరికి ఆందోళన కలిగించే సమస్య ఇది. ఆ ప్రజలకోర్కెలు అసామాన్యమైనవికావు; అసాధ్యమైనవి కావు. చాలా కొద్దిపాటి కోర్కెలు. అనేక రాష్ట్రాలలో అనేక ప్రభుత్వాలు అనుసరించే విధానాలకుకూడా ఇవి అనుగుణంగానే వున్నాయి. ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లోకూడా భూమిలేని వ్యవసాయదారులందరికి మాగాణి అయితే రెండున్నర ఎకరాలు, మెట్ట అయితే ఐదుఎకరాలు కేటాయించటం ప్రభుత్వ విధానమని ప్రకటించారు. దీనినిబట్టి పరిశీలిస్తే కామ్రేడ్ గోపాలన్‌గాని, నిర్వాసితులైన ఆ కుటుంబాలవారుగాని కోరే కోర్కెలు అత్యంత సహజమైనవని బోధపడుతుంది.

"ఎవరికైనా ఒక ప్రాంతంనుండి

(మిగతా 6వ పేజీలో)

దామాషా ఎన్నికల పద్ధతిని ప్రవేశపెట్టడం అవసరం

ప్రస్తుత ఎన్నికల పద్ధతిని మార్చాల్సిన అవసరాన్ని గురించి బెంగుళూరు పత్రికాగోష్ఠిలో శ్రీ అజయఘోష్ వివరణ

బెంగుళూరు, జూన్ 15

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ ఘోష్ నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, మన దేశంలో దామాషా ఎన్నికల పద్ధతిని ప్రవేశపెట్టడం అవసరమని, ప్రస్తుత ఎన్నికల విధానాన్ని మార్చడం అవసరమని అభిప్రాయం వెలిబుచ్చారు.

జూన్ 18వ తేదీ నుండి ఇక్కడ కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి సమావేశమవుతుంది. ఈ సమావేశంలో జనరల్ ఎన్నికలకు సంబంధించిన సమస్యలను చర్చించి, పార్టీ ఎన్నికల ప్రణాళికలో వుండవలసిన అంశాలను నిర్ణయిస్తారు. ఒరిస్సాలో మధ్యంతరపు ఎన్నికలను గురించి, అస్సాం సమస్యను గురించికూడా ఈ సమావేశంలో పరిశీలించుతారు.

అంతేగాక, ఈ సమావేశంలోనే పార్టీ కేంద్ర కార్యవర్గాన్ని, కార్యదర్శివర్గాన్ని ఎన్నుకొంటారు

జనరల్ ఎన్నికల్లో యితర పార్టీలతో ఎన్నికల ఒడంబడికలు, సర్దుబాట్లు చేసుకొనే విషయంకూడా ఈ సమావేశంలోనే ఒక నిర్ణయానికి వస్తారు.

శ్రీ అజయఘోష్ ప్రస్తుత ఎన్నికల విధానాన్ని గురించి మాట్లాడుతూ "ఇది కేవలం జూదం" లా వున్నదన్నారు. మైనారిటీ ఓటుతో ఒక పార్టీ అధికారానికి ఎన్నుకోబడితే దాన్ని ప్రజానిర్ణయంఅని పేర్కొనడం పొరపాటని శ్రీ అజయ్ స్పష్టంచేశారు.

దామాషా ఎన్నికల పద్ధతి ప్రకార

(మిగతా 8 పేజీలో)

తిరువనంతపురానికి వాలంటీర్ల యాత్ర

కొట్టాయం, జూన్ 15

రైతులు బేదఖల్ చేయబడ్డ ఉడుంబంచోల, ఎరుమేలి ప్రాంతాలనుండి 150 మంది వాలంటీర్లున్న యాత్రాదళాలు కేరళ కర్షక సంఘం, కర్షకసమితి అధ్వర్యాన తిరువనంతపురానికి బయలుదేరాయి.

బేదఖల్ చేయుటంలో అధికారులు అవలంబించిన వ్యావహారికమైన పద్ధతులను రాష్ట్రప్రభుత్వానికి నివేదించనున్నారు. ఈ మూడు యాత్రాదళాలు ప్రచారంచేసుకుంటూ మూడు వేరువేరు మార్గాలద్వారా జూన్ 21న తిరువనంతపురానికి చేరుకొంటాయి.

ఆంధ్ర గవర్నమెంటువారి బెల్లంపల్లి ఫ్యాక్టరీ ఎరువులు

ఆలపాటి రామమూర్తి & కంపెనీ,

యినపకోట్ల బజారు, విజయవాడ-1

గ్రామ్సు: అలారం (ALARAM)   ఫోన్: 197

బ్రాంచిలు: (1) కొత్తా బిల్డింగు, గవర్నరుపేట
(2) హైదరాబాదు రోడ్డులో రథంవద్ద

ప్లవనామ సంవత్సర
నిజజ్యేష్ఠం చవితి సా 6-16
పుష్యమి ఉ 9-57

విశాలాంధ్ర

శనివారం 17-6-61

దామాషా ప్రాతినిధ్యం

ఒరిస్సా ఎన్నికలలో అత్యధిక స్థానాలను సంపాదించుకో గలిగినందుకు కాంగ్రెసుపార్టీ సంతృప్తి చెందవచ్చు. స్థూలదృష్టికి ఇది కాంగ్రెసుపార్టీ విజయంగానే ఎంచవలసి ఉంటుంది. మొత్తం 140 స్థానాలలో 82 స్థానాలు కాంగ్రెసు పార్టీ సంపాదించగలిగి నందున, మిశ్రమ మంత్రివర్గ ప్రస్తావన లేకుండా సుస్థిర ప్రభుత్వాన్నిఏర్పరిచే అవకాశమూ కాంగ్రెసుపార్టీకి ఏర్పడ్డది.

కాని ఈ ఎన్నిక విజయాలను మరింత లోతుగా పరిశీలించటం అవసరం.

ఒరిస్సాలోని మొత్తం ఓటర్లలో 36 శాతం మాత్రమే పోలింగ్‌లో పాల్గొన్నారు. అందులో కాంగ్రెసు పార్టీకి లభించిన ఓట్లు 50 శాతం మాత్రమే. ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ లక్షలకొద్దీ డబ్బు ఖర్చుపెట్టిన విషయం జగద్విదితం. మరొక తొమ్మిది నెలల్లో జనరల్ ఎన్నికలు జరగనుండగా, మధ్యంతర ఎన్నికలు జరపటం ద్వారా ఏర్పడిన ప్రత్యేక సౌకర్యాలన్నీ కాంగ్రెసుపార్టీకి లభించాయి కూడా.

ఈ పరిస్థితులన్నిటినీ గుర్తుంచుకున్నప్పుడు, ఒరిస్సా ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ విజయం, ప్రజాతంత్రశక్తుల విజయమని ఎలా చెప్పగలం?

ఓటర్లలో 64 శాతం అసలు పోలింగులోనే పాల్గొనకపోవటం ఉపేక్షించక మనలేము. నిన్న మొన్నటిదాకా, గణతంత్ర పరిషత్తుతోకలిసి మిశ్రమ మంత్రివర్గం ఏర్పరచిన కాంగ్రెసుపార్టీ ఈనాడు ఆ పొత్తును తెంచుకుని స్వతంత్రంగా పోటీచేసినప్పటికీ, ఫ్యూడల్ వర్గాలతో, శక్తులతో, కాంగ్రెసుపార్టీ పూర్తిగా తెగతెంపులు చేసుకోలేదు. కాంగ్రెసు పార్టీ ప్రకటించుకునే ఆశయాలకు, ఆచరణకు మధ్య అగాధం, అన్నిరాష్ట్రాలలోవలెనే ఒరిస్సాలో కూడా వ్యక్తమౌతూనే ఉంది. ఓటర్లలో హెచ్చుమంది ఎన్నికల పట్ల వైముఖ్యాన్ని ప్రదర్శించటానికి ఇదే కారణమని చెప్పవలసి ఉంటుంది.

ఓటర్లు ఎంతమంది పాల్గొన్నా అదే శాతంలో ఆ ఓట్లు విభజింపబడతాయిగదా అని కాంగ్రెసు పార్టీ వాదించవచ్చు. గణిత సూత్రాల ప్రకారం ఆ వాదన సరియైనదే కావచ్చు కాని రాజకీయాలు, సాధారణ గణితసూత్రాలకు అతీతమైనవి. ప్రజలలో ఉత్సాహ వాతావరణం ఉన్నదా, లేక నిస్పృహ, నిరాశ వ్యాపించి ఉన్నవా అనే అంశంపై పోలింగు శాతం ఆధారపడి ఉంటుంది.

అలాంటి పరిమిత పోలింగు జరిగిన సందర్భాలలో సైతం ప్రజాభిప్రాయం సక్రమంగా వ్యక్తం కావాలంటే, దామాషా ప్రాతినిధ్య పద్ధతి ఒక్కటే మార్గం.

ప్రస్తుతమున్న ఎన్నికల పద్ధతి ననుసరించి, ఒక్క ఓటు అధికంగా వచ్చిన అభ్యర్థి గెలిచినట్లు, ఒక్క ఓటు తగ్గిపోయిన అభ్యర్థి ఓడిపోయినట్లు ఎంచుతున్నాం. ఓటర్లు దాదాపు సగభాగంగా చీలి ఉన్న సందర్భాలలో గెలిచిన అభ్యర్థి ఓటర్లలో సగంమందికి మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తాడు. మిగతా సగంమందికి ప్రాతినిధ్యమే ఉండటంలేదు.

దామాషా ప్రాతినిధ్య పద్ధతిలో ఈ లోపం ఉండదు. ఒక పార్టీకి వచ్చిన మొత్తం ఓట్ల ననుసరించి, ఆ పార్టీకి సీట్లు కేటాయించటం ఈ పద్ధతిలో మూలసూత్రం. ఈ పద్ధతి ప్రజాస్వామ్య సూత్రాలకనుగుణమైనది. పాశ్చాత్య దేశాలలో పెక్కుచోట్ల అమలులో ఉన్నది కనుక ఈ పద్ధతిని మన దేశంలో కూడా ప్రవేశపెట్టే విషయమై ప్రజాతంత్ర వాదులందరూ తీవ్రంగా ఆలోచించవలసి ఉంటుంది.

కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ అజయఘోష్ బెంగుళూరులో మాట్లాడుతూ పైసూచన చేశారు. ఒరిస్సా శాసనసభలో కమ్యూనిస్టులకు లోగడ 9 స్థానాలుండగా, ఇప్పుడు 4 స్థానాలు మాత్రమే లభించాయి. ఆశించిన వాని కంటె తక్కువ స్థానాలు పొందినందున, కమ్యూనిస్టుపార్టీ ఈ కొత్త పద్ధతిని సూచిస్తున్నదని కొందరు ఆరోపించవచ్చు; కాని అది సరికాదు.

ప్రజలు అధికసంఖ్యాకులు ఎన్నికలలో పాల్గొనడం, ఆ ఎన్నికలలో పోలైన ఓట్లలో దామాషా పద్ధతిన ఆయా పార్టీలకు స్థానాలు కేటాయించబడటం, ప్రజాభిప్రాయానికి మరింత అనుగుణంగా ఉండే పద్ధతి కనుకనే శ్రీ అజయఘోష్ పై సూచన చేశారు.

పార్టీల గెలుపు - ఓటములతో నిమిత్తం లేకుండా, నిష్పాక్షికంగా ఆలోచించేవారందరూ, ఈ పద్ధతిని బలపరుస్తారనడంలో సందేహంలేదు.

విశాఖ ఓడరేవు కార్మిక పథకం

స్టీవెడోర్ల ఆందోళన

విశాఖపట్నం, జూన్ 15

విశాఖపట్నం ఓడరేవులో డాక్ లేబరుబోర్డు రూపొందించిన డాక్ లేబర్ పథకం నేటినుండి అమలులోకి వచ్చింది.

ఈ పథకంవల్ల స్టీవెడోర్ కార్మికుల ప్రయోజనాలకు చాలా నష్టం కలుగుతున్నందున ఈ పథకం క్రిందికి వచ్చే ఎనిమిది గాంగుల స్టీవెడోర్లు నేడు ఉదయం నుండి సమ్మెచేయ బూనుకున్నారు.

అయితే ఆచరణలో యీ పథకం ఎలా పనిచేస్తుందో పరిశీలించిన తర్వాత అవసరమైతే తగుమార్పులు చేయబడతాయని వారి నాయకులు నచ్చచెప్పిన తర్వాత కార్మికులు రెండవ షిఫ్టునుండి తిరిగి పనిలో ప్రవేశించారు.

సమ్మెజరిగినందువల్ల నేడు ఉదయం సరుకులందించే పని సాగలేదు.

డాక్ లేబరు పథకంవల్ల స్టీవెడోర్ల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఈ క్రింది మార్పులు జరుగుతాయి:

(1) ప్రస్తుతం రోజుకు మూడు సమానమైన షిఫ్టులు వుంటున్నాయి. ఇకనుండి మొదటిషిఫ్టు - అంటే పగటి పూట పనికాలం పెరుగుతుంది; (2) గాంగులో సంఖ్యను 15 నుండి ఎనిమిది మందికి తగ్గించారు; (3) కనీసం ఇంతవరకు దొరుకుతుండే హామీ ఇప్పుడు నెలకు 15 రోజుల పనికి సరిపడా వుండగా; ఇకనుండి యీ కనీసహామీ 12 రోజులకు తగ్గించారు.

ఈ కార్మికులకు ప్రాతినిధ్యం వహించే సంఘాలు రెండు వున్నాయి. ఈ రెండూ ఒకదానికొకటి ప్రత్యర్థులుగానే వుంటున్నా రెండూ జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు చెందినవే. ఈ రెంటికీ డాక్ లేబరుబోర్డులో ప్రాతినిధ్యంవుంది. అయినప్పటికీ యీ పథకాన్ని రూపొందించినప్పుడు దాని వివరాలను గురించి కార్మికులకు వివరించడం జరగలేదు. అంతేగాక కార్మికుల ఇబ్బందులను గురించి కూడా ఆబోర్డులో వివరించడం జరగలేదు. అయినప్పటికీ యీ కార్మిక సంఘాల నాయకులు డాక్ లేబరు బోర్డులో యీ పథకానికి అంగీకరించారని తెలుస్తున్నది.

అయితే తాము పథకాన్ని తమ తమ సంఘాల కార్యవర్గాలతో సంప్రతించినమీదటనే, అంగీకరించామని ఆ నాయకులు అంటున్నారు. కాని యీ పథకంవల్ల వచ్చే మార్పులను తమకు వివరించడంగాని, తామ ఆమోదించడంగాని జరగలేదని కార్మికుల వాదన. విశాఖ డాక్ లేబరుబోర్డు 1959 డిసెంబరు 19వ తేదీన ఆరంభమైంది.

నిన్న ఓడరేవు జింఖానా ఆవరణలో జరిగిన సభలో యీ పథకాన్ని వివరించడానికి ఓడరేవు పరిపాలనాధికారి, డాక్ లేబరుబోర్డు అధ్యక్షుడు అయిన శ్రీ సి. ఆర్. రెడ్డి పూనుకొన్నప్పుడు కార్మికులలో అలజడి చెలరేగింది. చాలామంది అడ్డుపడార్లు చేశారు. అధ్యక్షుడుగాని, ఐ. ఎన్. టి. యు. సి. కి చెందిన సంఘాల నాయకులుగాని చేసిన విజ్ఞప్తులను ఎవరూ పట్టించుకోలేదు. సభ భగ్నమయ్యే స్థితి ఏర్పడింది.

సభకు ఆహ్వానితులుగా మాత్రమే హాజరైన పోర్టు వర్కర్ల సంఘ నాయకుడు, నగర కమ్యూనిస్టు నాయకుడు అయిన శ్రీ ఎం. వి. భద్రం వేదికపైకి వెళ్ళి, వచ్చిన మార్పులవల్ల కలిగే ఇబ్బందులను తొలగించుకోడానికి కార్మికుల ఐక్యశక్తి మాత్రమే సహాయపడుతుందనీ, ఆ బలంతో ఏనాడైనా తమ కోర్కెలను సాధించుకొనవచ్చుననీ, ఇప్పుడే సభను కొనసాగనివ్వాలనీ విజ్ఞప్తి చేశారు. సభలో శాంతి నిశ్శబ్దత ఏర్పడింది. అధ్యక్షుడు శ్రీ రెడ్డి ఆ అవకాశాన్ని తీసుకొని సభను ముగించామని ప్రకటించి వెళ్ళిపోయారు.

ఇదంతా నిన్న రాత్రి జరిగింది. నేడు [illegible] అందరూ అనుకున్నట్లుగానే స్టీవెడోర్లు మొదటి షిఫ్టుకు హాజరుకాలేదు. కాని తమ సంఘ నాయకులు తిరిగి 15 రోజుల తర్వాత పరిశీలిస్తామనే హామీ నిచ్చిన తర్వాత రెండవ షిఫ్టు నుండి పనిలోకి వెళ్ళారు. ఈ డాక్ లేబరు పథకం కేవలం స్టీవెడోర్లకు వర్తిస్తుంది. పోర్ట్ వర్కర్ల పరిస్థితులను ఇంకా స్థిరీకరించవలసి వున్నది. (వి. వి.)

6-11 ఏండ్ల పిల్లలకు నిర్బంధప్రాథమికవిద్య

ఈ విద్యా సంవత్సరమునుండి అమలు జరుపుతామని ప్రదేశ్ విద్యామంత్రి ప్రకటన

హైదరాబాద్, జూన్ 15

ఈ విద్యా సంవత్సరం ఆరంభంనుండి రాష్ట్రంలో 6-7 వయస్సుగల పిల్లలందరికీ ప్రాథమిక విద్యను నిర్బంధంగా బోధించాలని ప్రభుత్వం నిశ్చయించిందని ప్రదేశ్ విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు నేడిక్కడ ప్రకటించారు.

జూన్ 17వ తేదీనుండి రాష్ట్రంలో జరగబోయే ప్రాథమిక విద్యావారోత్సవ సందర్భంగా యీ ప్రకటనచేస్తూ నిర్బంధంగా ప్రాథమికవిద్యనుబోధించే కార్యక్రమం క్రమేణా విస్తరింపబడుతుందని విద్యామంత్రి చెప్పారు. 1962-63 లో 6-8 ఏండ్ల పిల్లలకు, 1963-64 లో 6-9 ఏండ్ల పిల్లలకు, 1964-65 లో 6-10 ఏండ్ల పిల్లలకు, 1965-66 లో 6-11 ఏండ్ల పిల్లలకు యీ పథకాన్ని విస్తరింపచేస్తా మన్నారు; ఈవిధంగా మూడవ ప్రణాళికాంతానికి రాష్ట్రంలో 6-11 ఏండ్లున్న పిల్లలందరికీ ప్రాథమికవిద్యావ్యాప్తి జరుగుతుందని చెప్పారు.

ఈ విద్యావారం జరిగే రోజులలో స్త్రీ పురుష వలంటీర్లు ఇంటింటికి వెళ్ళి తమ బిడ్డలను పాఠశాలలకు పంపించవలసిందని ప్రోత్సహిస్తారనీ, పాఠశాలల అభివృద్ధి, మధ్యాహ్న భోజనాల పథకాలకోసం విరాళాలు సమకూర్చేస్తారనీ మంత్రి చెప్పారు.

పిల్లలు ఊరేగింపులు జరిపి, నాటకాలాడి పెద్దలు తమ బిడ్డలను బడులకు పంపవలసిన అవసరాన్ని గురించి ప్రచారం చేస్తారన్నారు.

పాఠశాలలకు ప్రభుత్వమిచ్చే గ్రాంట్లుకుతోడు తల్లిదండ్రులు కూడా విరివిగా విరాళాలిచ్చి ప్రాథమిక విద్యావ్యాప్తికి, మధ్యాహ్నం భోజన పథకాలకు, పేద పిల్లలకు ఉచితంగా పుస్తకాలు, దుస్తులు ఇవ్వడానికి తోడ్పడవలసిందిగా కూడా విజ్ఞప్తిచేశారు.

ఇటలీకి నూనె శాఖ మంత్రి పయనం

నూనెశుద్ధీకరణాల చర్చల నిమిత్తం

న్యూఢిల్లీ, జూన్ 15

భారతదేశంలో నూనె త్రవ్వకంపై ఇటలీలోని ఇ. ఎన్. ఐ. సంస్థతో చర్చలు జరిపేందుకు కేంద్ర నూనెశాఖా మంత్రి శ్రీ కె. డి. మాలవీయ ఈనెల 18వ తేదీకల్లా రోమ్ చేరుకుంటారు.

నూనె త్రవ్వకంపైన ఆయా దేశాల్లోని నూనె కంపెనీలతో చర్చలు జరిపేందుకు ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీలకు కూడా శ్రీ మాలవీయ వెళ్లనున్నారు. ఆ తర్వాత లండను కూడా ఆయన వెళ్తారు.

ఇటలీ సంస్థతో భారత ప్రభుత్వం ఒప్పందానికివస్తే కచ్ ప్రాంతంలో నూనెత్రవ్వే అధికారాన్ని ఆ సంస్థ పొందుతుంది.

జర్మనీ సమస్యపై పశ్చిమరాజ్యాల సమావేశం

వాషింగ్టన్, జూన్ 15

ఉభయ జర్మనీలతో శాంతిసంధి, పశ్చిమ బెర్లిన్‌ను "స్వేచ్ఛానగరంగా" ఏర్పాటుచేసే అంశాలపై నాలుగు అగ్రరాజ్యాలసభ జరగాలని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ యిటీవల చేసిన ప్రతిపాదనను పరిశీలించేందుకై అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సుదేశాల ప్రతినిధుల సమావేశం ఈ వారాంతంలో, జరగవచ్చునని విశ్వసనీయ వర్గాలద్వారా నేడిక్కడ తెలిసింది.

డా॥ కృష్ణన్ మృతికి ప్రొ॥ మహదేవన్ సంతాపం

విశాఖపట్నం, జూన్ 16

ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ మహదేవన్ ప్రఖ్యాతశాస్త్రవేత్త డా॥ కె. ఎస్. కృష్ణన్ మరణానికి సంతాపం ప్రకటిస్తూ నేడొక ప్రకటన చేశారు.

ప్రొఫెసర్ మహదేవన్ డా॥ కృష్ణన్ వద్ద అధ్యయనంచేశారు; వారితో పాటు కలిసి పనిచేసినవారు.

ఆంధ్రయూనివర్సిటీ డిగ్రీ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూన్ 14

ఆంధ్ర యూనివర్సిటీవారు 1961 ఏప్రిల్‌లో జరిపిన క్రింది పరీక్షలలో ఆయా నంబర్లవారు ఉత్తీర్ణులయ్యారు.

బి. ఏ. (ఆనర్సు) డిగ్రీ
(ఓల్డు రెగ్యులేషన్సు)

ఫ్రెంచి ట్రాన్సులేషన్‌లో: 199.

ఎం. ఎస్‌సి. (టెక్) డిగ్రీ
(న్యూ, రెగ్యులేషన్సు)
అప్లయిడ్ ఫిజిక్సు-ప్రథమ సంవత్సరం

జర్మన్ ట్రాన్సులేషన్‌లో: 805 06 08 నుండి 28.

జియో - ఫిజిక్సు
మొదటి సంవత్సరం

జర్మన్ ట్రాన్సులేషన్‌లో: 839 40 41 42 43 44 45 46 47 48 49 50 52 53 54 55

మేథమేటిక్సులో: 843 44 45 46 47 48 52 54

ఎలెక్ట్రానిక్సులో: 839 40 41 42 43 44 45 46 47 48 49 50 52 53 54 55.

మెటిరియాలజీ ఓషనోగ్రఫీ —
మొదటి సంవత్సరం

జర్మన్ ట్రాన్సులేషన్‌లో: 875 నుండి 80 84 88 85 నుండి 92.

మేథమేటిక్సులో: 875 79 82 85 86 89 90 91

జియోఫిజిక్సు, (ఓల్డు, రెగ్యులేషన్సు)

బ్రాంచి I అప్లయిడ్ జియోఫిజిక్సు-ఫైనల్:

ప్రథమశ్రేణి. 955 57 61 63 65 66 67 68

ద్వితీయశ్రేణి. 954 56 58 60 64 962 969 970 971; ఇంకొన్ని ఫలితాలు తర్వాత ప్రకటించబడతాయి.

బ్రాంచి II మెటిరియాలజీ - ఫైనల్

ప్రథమశ్రేణి: 973 974 975 976

ద్వితీయశ్రేణి: 972.

యం. ఏ. డిగ్రీ
ప్రివియస్

1009 12 13 14 15 17 18 21 22 24 25 26 28 30 35 36 38 నుండి 48 51 52 54 55 56 57 60 61 62 63 65 నుండి 71 73 74 నుండి 80 82 83 85 87.

ఈ క్రింది నంబర్లుగలవారి ఫలితాలు తరువాత ప్రకటింపబడతాయి: 1010 16 19 20 29 31 49 58 72 84 88.

బి. టెక్
(కెమికల్ ఇంజనీరింగ్) సెకండ్ ప్రొఫెషనల్ ఇయర్ పార్టు I

మేథమేటిక్సు I లో ఉత్తీర్ణులు: 1 నుండి 9 11 నుండి 19 21 22 23 25 26 27 28 31.

ఫిజిక్సు

మొదటిశ్రేణి: 1 3 4 5 13 21 22 23 26 31.

రెండవశ్రేణి: 6 8 9 11 12 15 16 20.

మూడవశ్రేణి: 2 7 14 17 18 19 25 27 28 32.

కెమిస్ట్రీ-I లో ఉత్తీర్ణులు: 1నుండి 23 25 26 27 28 31.

అప్లైడ్ మెకానిక్సు మరియు ఫ్లూయిడ్ మెకానిక్సు - I లో ఉత్తీర్ణులు: 1 నుండి 9 11 నుండి 23 25 26 27 28 31.

డ్రాయింగ్ I - ప్రాక్టికల్ జామెట్రీ మరియు గ్రాఫిక్ స్టాటిక్సులో ఉత్తీర్ణులు: 1 నుండి 23 25 26 27 28 31.

వర్కుషాపు I లో ఉత్తీర్ణులు: 1 నుండి 23 25 26 27 28 31

మెకానికల్ ఇంజనీరింగ్ I లో ఉత్తీర్ణులు: 1 నుండి 9 11 నుండి 23 25 26 27 28 31

ఈ క్రింది నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటించబడతాయి: 24 29 30.

కోలార్ జిల్లాలో యింకా కొన్ని సువర్ణ గనులు వున్నాయనే విశ్వాసం తనకున్నదని గనుల మంత్రి శ్రీ మాళవ్యా నేడన్నారు.

* * *

జబల్‌పూర్ వద్ద రైలుకట్ట విరిగి పడినందువల్ల ఇద్దరు కార్మికులు మరణించారు.



ఇండోనీషియా అధ్యక్షుడు డాక్టర్ సోకర్నో, చైర్మన్ మావోతో సంభాషిస్తున్న దృశ్యం. (రేడియో ఫోటో)

ఈ ఏడాదిలో జర్మనీ సమస్యా పరిష్కారం

జరగాలని కృశ్చేవ్ ప్రకటన

మాస్కో, జూన్ 15

"యూరప్ సమస్య (జర్మనీసమస్య) శాంతియుత పరిష్కారం ఈ సంవత్సరంలోనే సాధించాలని" సోవియట్ ప్రధాని కృశ్చేవ్ తన టెలివిజన్ ప్రసంగంలో అన్నారు. వియన్నాలో కెన్నెడీతో జరిపిన సంభాషణలను గురించి సోవియట్ ప్రజలను ఉద్దేశించిన ఈ టెలివిజన్ ప్రసంగంలో జర్మనీసమస్యను గురించి ప్రస్తావించి కృశ్చేవ్ ఇలా అన్నారు:

"జర్మనీతో శాంతిసంధికై ఒక శాంతి సమావేశం జరగాలి. రెండవ ప్రపంచయుద్ధంలో నాజీ జర్మనీని ప్రతిఘటించి పోరాడిన దేశాలన్నీ ఆ సమావేశంలో పాల్గొనాలి."

"ఇప్పుడున్న జర్మనీ సరిహద్దులను మార్చడానికి ఏలాంటి ప్రయత్నం జరిగినా అణుయుద్ధం తప్పదు."

జర్మనీతో శాంతిసంధిపై సంతకాలు జరిగిన తరువాత పశ్చిమబెర్లిన్‌తో రాకపోకలు పెట్టుకోదలచినదేశాలు ఆ విషయమై జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ (తూర్పు జర్మనీ) ప్రభుత్వంతో సంప్రతించి ఒప్పందాలు కుదుర్చుకోవలసి ఉంటుందని కృశ్చేవ్ తెలిపారు.

జర్మనీ శాంతిసంధి అత్యవసరం

వాల్టర్ ఉల్‌బ్రిక్ట్ స్పష్టీకరణ

బెర్లిన్, జూన్ 15

నిరాయుధీకరణ సమస్యకన్నా జర్మనీ శాంతిసంధి సమస్య సత్వరం పరిష్కరించవలసిన సమస్యగా తాను భావిస్తున్నానని జర్మనీ ప్రజాతంత్ర రిపబ్లిక్ (తూర్పుజర్మనీ) అధ్యక్షుడూ, తూర్పుజర్మనీ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి అయిన వాల్టర్ ఉల్‌బ్రిక్ట్ నేడొక పత్రికా గోష్ఠిలో అన్నారు.

జర్మనీని తటస్థ దేశంగా రూపొందించే సమస్యను, శాంతిసంధిపై సంతకాలు జరిగిన తరువాత తీసుకోవచ్చు.

వియన్నా చర్చలలో జర్మనీ సమస్యను గురించి కెన్నెడీకి కృశ్చేవ్ ఇచ్చిన మెమొరాండంలోని ప్రతిపాదనలు జర్మనీ ఏకీకరణకు లభించిన కట్టకడపటి అవకాశం అని ఉల్‌బ్రిక్ట్ వ్యాఖ్యానించారు.

ఈ పత్రికా గోష్ఠిలో విలేకరులు అడిగినప్రశ్నలకు జవాబుచెబుతూ ఉల్‌బ్రిక్ట్ ఇంకా ఈ దిగువ విషయాలను తెలిపారు:

జర్మనీ శాంతి సంధి, పశ్చిమ బెర్లిన్ సమస్యా పరిష్కారమూ 1961వ సంవత్సరంలో పూర్తి కావలసిన ఎజెండాలోని అంశాలు.

తూర్పు జర్మనీనుండి పారిపోయే వారికోసం పశ్చిమ బెర్లిన్‌లో ఏర్పరచిన శిబిరాలను రద్దుచేయాలి. ఇది చాల అవసరం.

జర్మనీఅంతటితోనూ ఒకే శాంతి సంధి కుదుర్చుకోవడమూ, లేక ఉభయ జర్మనీలతో వేరువేరు శాంతిసంధులు కుదుర్చుకోవడమూ అనే విషయాన్ని నిర్ణయించే బాధ్యతను సోవియట్ ప్రభుత్వం, కెన్నెడీకి అందజేసినమెమొరాండంలో పూర్తిగా జర్మన్ ప్రజలకే వదలిపెట్టింది. ఈ జనవాక్య సేకరణను గురించి పశ్చిమ జర్మనీ ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపేందుకు తూర్పు జర్మనీ ప్రభుత్వం సిద్ధంగానేవుంది.

పశ్చిమ బెర్లిన్‌కు వచ్చే విమాన మార్గాలు తూర్పు జర్మనీ రిపబ్లిక్ మీదుగా పోతున్నాయి,

ఈవిషయంలో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ మొదలయిన దేశాలకు గల హక్కులకన్నా భిన్నమైన హక్కులను మేమేమీ కోరడంలేదు,

మా ఆకాశంపై మాకు గల సార్వభౌమాధికారాలను అమలుజరప నిశ్చయించుకున్నాము.

పశ్చిమ బెర్లిన్‌లో పశ్చిమదేశాల వారి విమానాశ్రయాలకు అంతరాయం కలిగించే ఉద్దేశం [illegible] మాకు లేదు.

ఈ విషయమై పశ్చిమరాజ్యాలు తూర్పుజర్మనీ ప్రభుత్వంతో సంప్రతింపులు జరపవలసి ఉంటుంది.

జర్మనీ అంతటా 'స్వేచ్ఛాయుతంగా' ఎన్నికలు జరపుతారా అని ఒక విలేకరి అడిగాడు.

ఉభయ జర్మనీల్లోనూ, అక్కడి చట్టాలను అనుసరించి ఎన్నికలు జరుగుతాయని ఉల్‌బ్రిక్ట్ జవాబు చెప్పారు.

"నేనే కాంగ్రెసు అధ్యక్షుణ్ణి ఐతే"

సీటి ఒప్పందం గురించి శ్రీ సంజీవరెడ్డి ప్రసంగాలపై మంత్రి శ్రీ అల్లూరి వ్యాఖ్య

హైదరాబాద్, జూన్ 16

ఇటీవల ఆంధ్ర దేశమంతటా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి పర్యటించినప్పుడు 1951 నాటి కృష్ణా-గోదావరి నీటి ఒడంబడికపై ఏ ప్రస్తావనా బలపరచకుండా చేసిన ఉపన్యాసాలపై మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడిక్కడ వ్యాఖ్యానిస్తూ, "నేనేగనక కాంగ్రెసు అధ్యక్షుణ్ణి అయివుంటే 1951 నాటి ఒడంబడికు కట్టుబడి వుండాలని డిమాండు చేసివాణ్ణి" అని చెప్పారు.

మన వాదనను శ్రీ సంజీవరెడ్డి బహిరంగంగా బలపరచి యుండవలసిందనీ, అలా చేయడానికి కారణం అతను ఆంధ్రుడు అయివుండడమే గాక అఖిలభారత నాయకుడు అయినందువల్లనేనని అన్నారు.

శ్రీ సంజీవరెడ్డిచెప్పిన ప్రసంగాలలో యీసమస్య భారతప్రభుత్వంముందుకు వచ్చిందనీ, అది సంతృప్తికరంగా పరిష్కరించగలదనీ, ఆ ఒడంబడికకు సంబంధించిన రాష్ట్రాల కాంగ్రెసు నాయకులందరూ కలిసి చర్చించుకోవాలనీ మాత్రమే చెబుతూ వచ్చారు.

ఈ సందర్భంలో శ్రీ అల్లూరి తాను ఢిల్లీలో యూనియన్ మంత్రులతో ప్రధాని నెహ్రూతో కలుసుకొని జరిపిన సంభాషణలను ప్రస్తావించి, "పండిత నెహ్రూతో తాను జరిపిన సంభాషణలతో సంతృప్తి చెందాను; ఆయనచాలా సానుభూతి చూపారు" అని అన్నారు.

తాను యీ ఉదయమే రాజధానికి చేరుకున్నందువల్ల కొయినా (మహారాష్ట్ర) ప్రభుత్వం కృష్ణా నీటి ప్రవాహాన్ని ఆపివేస్తున్న విషయం తనకేమీ తెలియదన్నారు.

కాంగ్రెసు ఐక్యతపై శ్రీ అల్లూరి నిరాశ

హైదరాబాద్, జూన్ 16

రాబోయే సాధారణ ఎన్నికల్లో, శ్రీ సంజీవరెడ్డి చెప్పినట్లు కాంగ్రెసుకు 80 శాతం స్థానాలు రావాలంటే ముందు కాంగ్రెసువారిలో ఐక్యత రావడం అత్యావశ్యకమని మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడిక్కడ చెప్పారు.

కాంగ్రెసు అధ్యక్షునితోపాటు రాష్ట్రమంతటా పర్యటించి వచ్చి ఇక్కడ విలేకరులతో చాలా చాలా ఆచితూచి జాగ్రత్తగా మాట్లాడుతూ తమ పర్యటన ఐక్యతకోసం జరిపిన ఒక ప్రయత్నం మాత్రమేననీ, ఆ ప్రయత్నం నిరంతరం జరగవలసినదనీ, ఇక భువనగిరిలో జరగబోయే రాజకీయ మహాసభలో కొత్త పరిణామమేమీ సంభవిస్తుందని తాను ఆశించడంలేదనీ చెప్పారు.

ఈనాడు ఐక్యతలేది ప్రధాన కర్తవ్యంగా ఉన్నదని, అదిలేకపోతే ప్రతిపక్షం కాంగ్రెసు విభేదాలను ఉపయోగించుకుంటుందని అన్నారు. అలాంటి ఐక్యతను సాధించగలమనే సూచనగాని, ధ్వనిగాని ఆయన మాటల్లో వెల్లడికాలేదు. (వి.వి.)

ఉస్మానియా ప్రాచ్య భాషా పరీక్షల ఫలితాలు

హైదరాబాద్, జూన్ 16

1961 ఏప్రిల్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయం జరిపిన ఎం.ఓ.ఎల్.; డిప్. ఒ. ఎల్.; బి. ఒ. ఎల్. పరీక్షల ఫలితాలు:

ఎం.ఓ.ఎల్. పరీక్ష
ఉత్తీర్ణులైనవారు:

సంస్కృతం: 2 7 13 17 23 25 27 నుండి 29 33.

తెలుగు: 34 36 నుండి 38 43 44 47 48 51 54 56 57 61 68 73 75 76

అరబ్బీ: 77 నుండి 79 81 83 84 నుండి 92.

ఉర్దు: 94 నుండి 96 98 నుండి 107 110 111

హిందీ: 112 నుండి 114 117 119 120

మరాఠీ: 121 122 125

డిప్. ఒ. ఎల్. పరీక్ష: సంస్కృతం:

నెం. 14వ నెం. వి. శ్రీ నరసింహాచార్యులు మొదటి డివిజన్‌లో ఉత్తీర్ణులైనారు.

రెండవ డివిజన్ 2 3 7 8 12 16 17 20 23

మూడవ డివిజన్ ... 6 11 15 18

నెం. 24 వ కలవారు పరీక్ష పూర్తి చేసినారు

నెం. 1 వ కలవారు ఒకటి, మూడు గ్రూపులలో ఉత్తీర్ణులైనారు

4 18 నంబర్లుగలవారు కూడ ఒకటి, మూడు గ్రూపులలో ఉత్తీర్ణులైనారు.

నెం 19 వ కలవారు ఒకటి, రెండు గ్రూపులలో ఉత్తీర్ణులు

నెం 21 వ కలవారు రెండు, మూడు గ్రూపులలో ఉత్తీర్ణులు.

తెలుగు రెండవ డివిజన్. 31 36 38 40 45 52 60 61

మూడవ డివిజన్: 27 29 33 35 37 39 50 52 53 70.

44 67 69 నెంబర్లు గలవారు పరీక్ష పూర్తి చేసినారు.

నెం. 58వ కలవారు రెండు, మూడు గ్రూపుల్లో ఉత్తీర్ణులు.

ఉర్దు: నెం. 76 వ కల శ్రీ మహమ్మద్ జాబీయుద్దీన్ మొదటి డివిజన్‌లో ఉత్తీర్ణులు.

రెండవ డివిజన్: 89 9

మూడవ డివిజన్: 91 93

80, 95 నెం. కలవారు పరీక్ష పూర్తిచేశారు.

హిందీ మూడవ డివిజన్: 103 104

నెం. 96 వ కలవారు ఒకటి, రెండు గ్రూపులలో ఉత్తీర్ణులు. నెం. 105 వ కలవారు రెండు, మూడు గ్రూపులలో ఉత్తీర్ణులు:

మరాఠీ: నెం. 109 వ కల దినకర్ దేశపాండే మొదటి డివిజన్‌లో ఉత్తీర్ణులు.

రెండవ డివిజన్: 106 107 110 నుండి 112 114

నెం. 113 వ కలవారు మూడవ డివిజన్‌లో ఉత్తీర్ణులు.

బి. ఒ. ఎల్. పరీక్ష

సంస్కృతం- మూడవడివిజన్: 2 3 5 6.

1 10 నెం కలవారు పరీక్ష పూర్తిచేశారు

తెలుగు- రెండవ డివిజన్ 18 26 32 35 46 51 93

మూడవ డివిజన్ 14 22 23 29 30 33 36 38 40 52

19 28 48 49 50 నెం కలవారు పరీక్ష పూర్తి చేశారు.

ఈ క్రింది నంబర్లుకలవారు రెండు, మూడు గ్రూపులలో ఉత్తీర్ణులు: 11 13 16 17 20 24 31 34 39 43 44 45

నెం. 57 వ కలవారు ఒక, రెండు గ్రూపులలో ఉత్తీర్ణులు

ఉర్దు రెండవ డివిజన్: 64 67 70

మూడవ డివిజన్ 54 57 68 74.

నెం 56 వ కలవారు పరీక్ష పూర్తి చేశారు.

నెం 58 69 వ కలవారు రెండు, మూడు గ్రూపులలో ఉత్తీర్ణులు.

హిందీ రెండవ డివిజన్: 78 87 90 92.

మూడవ డివిజన్: 76 77 85 88 91.

నెం. 80 వ కలవారు రెండు, మూడు గ్రూపులలో ఉత్తీర్ణులు.

నెం. 84 వ కలవారు ఒకటవ గ్రూపులో మాత్రమే ఉత్తీర్ణులు.

ఎవియన్ చర్చల వాయిదాపై ఆందోళన

ఐరాసు, జూన్ 15

ఫ్రెంచి, అల్జీరియా రిపబ్లిక్ తాత్కాలిక ప్రభుత్వాల మధ్య ఎవియాన్‌లో జరుగుతున్న సంప్రతింపులు నిరవధికంగా వాయిదాపడినందుకు ఐరాసులోని ఆసియా, ఆఫ్రికా దేశాలు ఆందోళన వ్యక్తంచేశాయి. ఆసియా, ఆఫ్రికా గ్రూపు ప్రస్తుతఅధ్యక్షుడైయినటువంటి ప్రతినిధి అలి జవారియా, పత్రికా గోష్ఠిలో ఒక ప్రకటన చేస్తూ, ఐరాసు నిర్ణయాలకు అనుగుణంగా అల్జీరియా సమస్య శాంతియుతంగా పరిష్కారం అయ్యేందుకు ఎవియాన్ సంప్రతింపులు జాగు లేకుండా తిరిగి ప్రారంభం కాగలవని ఆశిస్తున్నామని అన్నారు.

న్యూయార్కులోని అల్జీరియా రిపబ్లిక్ తాత్కాలిక ప్రభుత్వ ప్రతినిధి అబ్దుల్ కాదిర్ చాండెర్లి ఎవియాన్ సంప్రతింపులను గురించి ఇచ్చిన ఒక నివేదికను వినేందుకు ఆసియా-ఆఫ్రికా గ్రూపు సమావేశం జరిగింది. ఆ సమావేశం తరువాతనే జవారియా ఈ ప్రకటన చేశారు.

జనరల్ ఎన్నికల్లో వామ పక్షాల ఐక్యసంఘటన

అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ విజ్ఞప్తి

నాగపూర్, జూన్ 15

వచ్చే జనరల్ ఎన్నికల్లో కాంగ్రెసును వోడించేందుకు వివిధ వామ పక్షాలతో ఐక్య సంఘటనకు ప్రయత్నించాలని నిర్ణయించుతూ అఖిల భారత ఫార్వర్డు బ్లాక్ కేంద్రకమిటీ ఒక తీర్మానం చేసింది.

మధ్యప్రదేశ్‌లోని బేతుల్‌లో మూడురోజులుగా జరుగుతున్న కేంద్ర కమిటీ సమావేశాలు నేటితో ముగిశాయి.

పార్టీ అధ్యక్షుడు, బెంగాల్ శాసనసభ్యుడూ అయిన శ్రీ హేమంతకుమార్ బోసు సమావేశానికి అధ్యక్షత వహించారు.

అంగీకరించబడిన ఉమ్మడి కార్యక్రమంపైయితర వామపక్షాలతో ఎన్నికల ఒడంబడికలు చేసుకోవడం అవసరమని పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయించింది.

పార్టీ మహాసభను ఢిల్లీలో అక్టుబరు మాసంలోగాని, సెప్టెంబరు మాసంలోగాని జరపాలని కమిటీ నిర్ణయించింది. జూలై 20 తేదీ లోపల రాష్ట్ర పార్టీ మహాసభలను పూర్తిచేయాలని రాష్ట్ర కమిటీలను కోరింది. అక్టుబరు 10వ తేదీ లోపల రాజకీయ తీర్మానానికి సవరణలను, జూలై 15వ తేదీలోపల పార్టీ నిబంధనావళికి సవరణలను పంపాలని రాష్ట్ర పార్టీ కమిటీలను కోరింది.

అస్సాంలో బెంగాలీని అదనపు అధికారభాషగా అంగీకరించి అవిధంగా అస్సాంలోని భాషా సమస్యను పరిష్కారం చేసుకోవాలని కోరుతూ మరో తీర్మానాన్ని అంగీకరించింది.

మధ్యప్రదేశ్‌లోని బస్తర్‌లో జరిగిన పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరపాలని కోరుతూ ఇంకొక తీర్మానం చేసింది.

కాశ్మీర్ లో సైనిక కూటాల జోక్యానికి పాకిస్తాన్ కుయత్నం

ఆజాద్ కాశ్మీర్‌ను "స్వతంత్ర రాజ్యం"గా గుర్తించే ప్రమాదం; యుద్ధ విరమణ శ్రేణికే ఎసరు

రావల్పిండి, జూన్ 14

త్వరలో జరుగనున్న ఆజాద్ కాశ్మీర్ అధ్యక్షుని ఎన్నిక తతంగం ముగిసిన తర్వాత ఆ ప్రాంతాన్ని "స్వతంత్ర దేశం"గా గుర్తించి ఆ తర్వాత యుద్ధ విరమణ శ్రేణిని గురించి తమ బాధ్యత ఏమీ లేనట్లు పాకిస్తాన్ ఒక పన్నాగం తయారుచేసినట్లు ఇక్కడ రాజకీయ పరిశీలకులు వెల్లడిస్తున్నారు.

ఈ ప్రకటనను పాకిస్తాన్ చేయగానే ఆ "స్వతంత్ర ప్రభుత్వం" యుద్ధవిరమణ శ్రేణిని ఉల్లంఘించుతుందని కూడా పరిశీలకులు తెలియజేస్తున్నారు.

పరిశీలకులు యిలా తెలియజేస్తున్నారు:

కాశ్మీర్ సమస్యపైన తననిర్ధారాన్ని ఆగ్నేయాసియా సైనిక కూటమి, ఉత్తర అట్లాంటిక్ సైనిక కూటమి రాజ్యాలు బలపరిచేందుకు ఆదేశాలపై ఒత్తిడి తెచ్చేందుకు పై పథకాన్ని పాకిస్తాన్ తయారు చేసింది.

భారత - పాకిస్తాన్ వివాదంలో పై సైనికకూటమి రాజ్యాలు ప్రత్యక్షంగా తన కనుకూలంగా జోక్యం కలిగించుకొనేట్లు చేయడమే పాకిస్తాన్ అంతిమ లక్ష్యం.

రెండు సైనిక కూటముల్లోని రాజ్యాలు పాకిస్తాన్‌కు మిత్రరాజ్యాలే. కూటమి రాజ్యాల సమావేశాల్లో కాశ్మీర్ సమస్యను ఎజెండాలో చేర్పించాలని పాకిస్తాన్ ప్రయత్నం చేస్తూనే వున్నది. ఆ ప్రాంతంలో శాంతికి భంగం ఏర్పడలేదనే వాదనపైన కాశ్మీర్ సమస్యను ఎజెండాలో చేర్చడానికి తక్కిన రాజ్యాలు నిరాకరిస్తున్నాయి.

త్వరలో జరగనున్న ఆజాద్ కాశ్మీర్ అధ్యక్షుని ఎన్నికల తతంగం అయిపోయిన తర్వాత ఆ ప్రాంతాన్ని "స్వతంత్రదేశం"గా పాకిస్తాన్ గుర్తిస్తుందట. ఆ తర్వాత యుద్ధ విరమణ శ్రేణిని సంరక్షించే తన బాధ్యతను వదలివేస్తుందట. యుద్ధ విరమణ అనంతరం విదేశీ సైన్యం ఉపసంహరణ, జనవాక్య సేకరణ జరగాలనే షరతులు అనులంఘనీయం, కనుక భద్రతా సమితిలో గతంలో చేసుకొన్న ఒప్పందాలన్నింటినీ, కొత్త అధ్యక్షుడు ఉల్లంఘించవచ్చునని తెలుస్తున్నది. యుద్ధ విరమణ శ్రేణిని అతిక్రమించవచ్చును కూడా.

ఆజాద్ కాశ్మీర్ అధ్యక్షుని ఎన్నిక జరిగినతర్వాత దిగువ ఘటనలు జరగవచ్చునని తెలుస్తున్నది.

ఆజాద్ కాశ్మీర్, 'స్వతంత్ర' దేశమని కొత్త అధ్యక్షుడు ప్రకటిస్తాడు. తన "దేశాన్ని" గుర్తించవలసిందిగా తక్కిన ప్రపంచ రాజ్యాలకు విజ్ఞప్తి చేస్తాడు.

ఈ "ప్రభుత్వాన్ని" పాకిస్తాన్ గుర్తిస్తుంది.

ఉత్తర వియత్నాం ప్రధానితో మావో సంభాషణలు

పెకింగ్, జూన్ 15

చైనాలో పర్యటించుతున్న ఉత్తర వియత్నాం ప్రధాని ఫామ్ వాన్ డాంగ్‌తో చైనా కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షులు మావో సేటుంగు నేడు చర్చలు జరిపారు

సంప్రతింపుల సమయంలో చైనా ప్రధాని చౌ-ఎన్-లై కూడవున్నారు. చర్చలు చాలా స్నేహపూరిత వాతావరణంలో జరిగాయని నవచైనా వార్తా సంస్థ ప్రకటించింది.

ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గం ప్రస్తుతం చైనాలో పర్యటించుతున్న విషయం పాఠకులకు విదితమే.

సోకర్నో, చైనా నాయకుల చర్చలు

పెకింగ్, జూన్ 1

ప్రస్తుతం చైనాలో పర్యటించుతున్న ఇండోనీషియా అధ్యక్షుడు సోకర్నోతో చైనా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు మావో సేటుంగ్, చైనా రిపబ్లిక్ అధ్యక్షులు లీషావ్‌చీ, ప్రధాని చౌఎన్‌లైలు నేడు వివిధ సమస్యలపైన రెండున్నర గంటలపాటు సంభాషించారు.

చర్చనీయాంశాలేమిటో వెల్లడి కాలేదు. అయితే ఆసియా వ్యవహారాలపై సోషలిస్టు రాజ్యాల విధానం పట్ల ఇండోనీషియా వైఖరిని గురించి, ఆసియాలో అమెరికా యుద్ధస్థావరాలనుగురించి నాయకులు చర్చించినట్లు తెలుస్తున్నది.

ఆ తర్వాత ఉభయదేశాల స్నేహ సంధిపత్రాలు పరస్పరం అందచేసుకొన్నారు.

మావో సేటుంగ్, తదితర చైనా నాయకుల గౌరవార్థం నేటి రాత్రి సోకర్నో విందు చేస్తున్నారు.

శ్రీ గోపాలన్ అరెస్టుకు నిరసన

కోజికోడ్‌లో బహిరంగసభ

కోజికోడ్, జూన్ 15

అమరావతి పునరావాసుల పట్ల కేరళ ప్రభుత్వం వహిస్తున్న అక్రమ వైఖరికి నిరసనగా గత పదిరోజులుగా నిరాహార దీక్షను సాగిస్తున్న అఖిల భారత కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ ఎ. కె. గోపాలన్‌ను అరెస్టుచేయడం అక్రమమని కోజికోడ్ తాలూకా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన యిక్కడ జరిగిన బహిరంగసభ ఖండించింది.

ఉండులబంకోట్టై అడవి భూముల నుండి ప్రభుత్వం బేదఖల్ చేసినవారికి ప్రాథమిక జీవితావసరాలైన తిండి, బట్ట, యిల్లు, వైద్యసౌకర్యాలు ఏవీలేక వేలాది కుటుంబాలు బాధపడుతున్నాయని బహిరంగసభ ఆమోదించిన తీర్మానం తెలియజేసింది.

బేదఖల్ కాబడ్డవారి సమస్యలపై చర్చించేందుకు కేరళ రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. యస్. గోవిందన్ నాయర్ పట్ల ముఖ్యమంత్రి ప్రవర్తించిన తీరును తీర్మానం నిరసించింది. శ్రీ గోవిందనాయర్ మాట్లాడుతుండగానే ముఖ్యమంత్రి సమాధానం చెప్పకుండా గదినివదిలి కోపంగా వెళ్ళిపోయిన విషయం పాఠకులకు విదితమే.

బేదఖల్ కాబడ్డ పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం జోక్యం కలిగించుకోవలసిందిగా బహిరంగ సభ కోరింది.

గోపాలన్ నిరాహారదీక్ష

ఉపసంహరించమని పార్టీ కేంద్రం కోరలేదని కేరళ కమ్యూనిస్టుపార్టీ ప్రకటన

తిరువనంతపురం, జూన్ 15

నిరాహార దీక్షను ఉపసంహరించేట్లు శ్రీ ఎ. కె. గోపాలన్‌కు నచ్చచెప్పవలసిందిగా భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యాలయంనుండి రాష్ట్ర పార్టీకి సూచనలు వచ్చాయని పత్రికలు ప్రకటించిన వార్తలు నిజం కావని కేరళరాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి వర్గం నేడు ప్రకటించింది.

కార్యదర్శివర్గం విడుదలచేసిన ప్రకటనలో ఇంకా ఇలా వున్నది:

"దీక్షను విరమింపజేయమనే సూచనలు రాకపోవడమేగాక ప్రస్తుతం సాగించిన పోరాటం విజయం కావాలని కాంక్షిస్తూ, సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకొనవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ ఘోష్ బెంగుళూరునుండి సందేశంకూడా పంపారు.

అరెస్టు అయినతర్వాత నిరాహార దీక్షను శ్రీ గోపాలన్ విరమించుకొన్నాడంటూ కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలుకూడ శుద్ధ అబద్ధం. అందులో నిజం ఆవగింజంతకూడా లేదు. అరెస్టు చేయబడినప్పుడు ప్రకటించినట్లుగా శ్రీ గోపాలన్ దీక్షను కొనసాగిస్తున్నారు.

పోరాట ప్రాధాన్యాన్ని తగ్గించేందుకై ప్రభుత్వం మరికొన్ని స్వార్థపరవర్గాలు చేసే ప్రయత్నమే యీ నిరాధారవార్తలకు మూలం. ఆ విధంగా వారు ప్రజల మనస్సుల్లో గందరగోళం పుట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి ప్రచారంవల్ల పార్టీ శాఖలు, ప్రజలు మోసపోరాదు.

ప్రభుత్వ వైఖరినిబట్టి చూస్తే ఒకటి, రెండు రోజుల్లో సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు సిద్ధపడేట్లుగా లేదు. పరిస్థితినిబట్టి న్యాయమైన నిర్ణయాలను ప్రభుత్వం తీసుకొనేట్లు కనపడడంలేదు. అందువల్ల నిరాహారదీక్షను ఇంకా కొనసాగించడానికే శ్రీ గోపాలన్ కృతనిశ్చయులై వున్నారు.

ఎన్ని త్యాగాలైనా చేసి ఈ పోరాటాన్ని జయప్రదం చేయడానికి కమ్యూనిస్టుపార్టీ దృఢసంకల్పంతో వున్నది. పేదప్రజలకు న్యాయం కలుగచేయడానికి ప్రభుత్వం పూనుకొనేట్లు చేయడానికి అన్ని రకాల ఆందోళనలను పార్టీ కొనసాగిస్తుంది."

తణుకు పంచాయతీ సావనీర్

తణుకు, జూన్ 15

తణుకు పంచాయతీ సావనీర్ (1960 లో) కార్యాలయానికి చేరింది. పంచాయతీకి డెబ్బయి సంవత్సరాలు పూర్తికావడాన్ని పురస్కరించుకొని సావనీర్ వెలువరించారు. 1891 నుండి ఇప్పటివరకు ఈ పంచాయతీ అధ్యక్షుల ఫొటోలు, పంచాయతీ ఆర్థిక సాంస్కృతిక చరిత్ర యిందులో ముద్రితమైనాయి.

కొట్టాయంలో శ్రీ నంబూద్రిపాద్

కొట్టాయం, జూన్ 15

కేరళ ప్రతిపక్ష నాయకుడు శ్రీ శంకరన్ నంబూద్రిపాద్ ఈ వేళ మధ్యాహ్నం యిక్కడికి వచ్చారు

శ్రీ ఎ. కె. గోపాలన్ ఆరోగ్య పరిస్థితిపట్ల ఆందోళనను వెలిబుచ్చుతూ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సెక్రటేరియట్ నుండి తనకు ఒక టెలిగ్రామ్ వచ్చినమాట వాస్తవమేనని, ఆయన పత్రికా విలేకరులు కలుసుకొనగా చెప్పారు. నిరాహారదీక్ష త్వరలోనే ముగియగలదనే ఆశాభావాన్ని ఆ టెలిగ్రామ్‌లో వారు వ్యక్తపరిచారన్నారు. అయితే శ్రీ గోపాలన్‌ను నిరాహార దీక్షను విరమించేటట్లు విజ్ఞప్తి చేయవలసిందిగా వారు నాకు సలహా ఇవ్వలేదన్నారు.

శ్రీ గోపాలన్ తన నిరాహారదీక్షను కొనసాగించుతున్నారని ఇప్పటికి దీక్ష ప్రారంభమై పదిరోజులైందని శ్రీ నంబూద్రిపాద్ తెలిపారు.

కేరళ హోమ్ మంత్రి శ్రీ పి. టి. చాకో నేటి మధ్యాహ్నం ఇక్కడికి వచ్చి జిల్లా ఆసుపత్రిలో పోలీసు కస్టడీలోవున్న శ్రీ ఎ. కె. గోపాలన్‌ను కలుసుకొన్నారు.

కేరళ ముస్లింలీగ్ కొత్త నాయకుడు

తిరువనంతపురం, జూన్ 15

కేరళ శాసనసభలోని ముస్లింలీగ్ సభ్యులు శ్రీ కె. హస్సన్ గులాంను కొత్త నాయకుడుగా ఎన్నుకొన్నారు. ఇంతవరకు నాయకుడుగా వున్న శ్రీ మహమ్మద్ కోయా స్పీకరుగా ఎన్నికయినందువల్ల ఈ స్థానం ఖాళీపడిన విషయం పాఠకులకు విదితమే.

దీక్షను సాగించడానికే శ్రీ గోపాలన్ సంకల్పం

తనను కలుసుకొన్న పార్లమెంటు సభ్యులతో వెల్లడి

కొట్టాయమ్, జూన్ 15

కొట్టాయంజిల్లా ఆసుపత్రిలో నిరాహారదీక్షను సాగించుతున్న శ్రీ ఎ కె గోపాలన్ ఈ దశలో తాను దీక్షను విరమించ దలచలేదని తెలియజేశారు

ఈ విషయాన్ని ఆయన తనను ఆసుపత్రిలో కలుసుకొన్న యిద్దరు పార్లమెంటు సభ్యులు - శ్రీ టి. సి. యన్. మీనన్, శ్రీ పి కె వాసుదేవన్ నాయర్‌లకు తెలియజేశారు.

తన న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం ఆమోదించేంతవరకూ దీక్షను విరమించదలచలేదనే కృతనిశ్చయాన్ని ఆయన వెలిబుచ్చారు.

గోపాలన్ ఆరోగ్యాన్ని పరీక్షించేందుకు ప్రభుత్వంచే ప్రత్యేకంగా పంపించబడిన డాక్టర్ కె కె పాయి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, గతరాత్రి శ్రీ గోపాలన్‌కు బాగా నిద్రపట్టిందని, అయితే బలహీనత వలన అప్పుడప్పుడు బాధపడుతూ వచ్చారని తెలిపారు.

ఈవేళ ఉదయం శ్రీ గోపాలన్ పండ్లుతోముకొనేటప్పుడు వాంతి చేసుకొన్నారు. వికారం హెచ్చుగా వున్నందున మందునిచ్చామని డాక్టర్ చెప్పారు.

రక్తంపోటు 180 వుంది.

జిల్లా మెడికల్ ఆఫీసర్ అయిన డాక్టర్ పరుకుట్టి అమ్మ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, శ్రీ గోపాలన్‌కు అవసరమైన సౌకర్యాల నన్నింటినీ తాము కలుగజేస్తున్నామన్నారు.

శ్రీ గోపాలన్ ప్రస్తుతం జ్యుడిషియల్ కస్టడీలో వున్నారు. ఆయనను చూడటానికి ఎవ్వరినీ రానీయడంలేదు.

ఉత్కళప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేడు సమావేశమయింది. సమావేశానికి ఎ. ఐ. సి. సి. ప్రధానకార్యదర్శి శ్రీ రాజగోపాలన్ హాజరయ్యారు.

* * *

బర్మా ప్రభుత్వం 1963 లో జనాభా లెక్కలు సేకరించ దలచింది.

మాస్కోకు సోకర్నో రాక

మాస్కో, జూన్ 15

ఇండోనీషియా అధ్యక్షులు సోకర్నో నేడు చైనా రాజధాని పెకింగ్ నుండి ఇక్కడికి వచ్చారు. మాస్కో విమానాశ్రయంలో సోకర్నోకు సోవియట్ అధ్యక్షులు బ్రెజ్‌నెవ్, ప్రధాని క్రుశ్చేవ్ స్వాగతమిచ్చారు. యుగోస్లేవియాకు వెళ్ళే మార్గ మధ్యంలో సోకర్నో మాస్కోలో దిగారు. సోకర్నో రెండు నెలలపాటు ప్రపంచ పర్యటనను ప్రస్తుతం సాగిస్తున్న విషయం విదితమే.

పెకింగ్ నుండి బయలు దేరేటప్పుడు పెకింగ్ విమానాశ్రయంలో సోకర్నోకు చైనా అధ్యక్షులు లీషావ్‌చీ, ప్రధాని చౌఎన్‌లై, తదితర నాయకులు వీడ్కోలు చెప్పారు.

శ్రీ అజయ్ ఘోష్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

పైగా ప్రతి ఒక్క పార్టీ తనకు వచ్చిన ఓట్ల దామాషా ననుసరించే స్థానాలను కూడా తెచ్చుకుంటుంది. ఇది ప్రతిపక్షాలకు సహాయకారిగా వుంటుంది. కాని యిప్పుడున్న పద్ధతి ఇతర పార్టీలకంటె హెచ్చుడబ్బు, అధికారం, ఇతర అవకాశాలు గల కాంగ్రెసు పార్టీకి అనుకూలంగా వుంటుందని శ్రీ అజయ ఘోష్ వివరించారు.

దేశంలో వివిధ పార్లమెంటరీ సంస్థలకు విభిన్న సమయాల్లో ఎన్నికలు జరిపే పద్ధతికి శ్రీ అజయఘోష్ తన ప్రాతికూల్యాన్ని వెల్లడించారు. ఈ విధంగా ఎప్పుడుపడితే అప్పుడు ఎన్నికలు జరిపే పద్ధతి కాంగ్రెసుకు చాల లాభదాయకంగా వుంటుందని చెప్పారు. అన్ని సంస్థలకు అయిదేండ్ల కొకసారి ఎన్నికలు జరపడం న్యాయంగా వుండదా అని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుత పద్ధతి రాజకీయాల్లో అవినీతిని ప్రవేశపెడుతున్నదని వివరించారు.

ఒరిస్సా మధ్యంతరపు ఎన్నికలను గురించి ప్రస్తావించి శ్రీ అజయఘోష్ ఇలా అన్నారు:

త్వరలో దేశమంతటా జనరల్ ఎన్నికలు జరుగబోతూవుండగా ఒరిస్సాలో మధ్యంతరపు ఎన్నికలు జరపడం పూర్తిగా దుర్బుద్ధితో చేసిన పని అని అనవలసివుంది. రాష్ట్రపతి పరిపాలన మరికొద్దికాలం కొనసాగి వుంటే కొంపమునిగివుండేదికాదు. కాని తన స్వప్రయోజనంకోసం ఎన్నికలు జరపాలని కాంగ్రెసు నిర్ణయించింది.

గత ఫిబ్రవరిలో తమపార్టీ జాతీయ సమితి సమావేశమైనప్పుడు ఒరిస్సాలో మధ్యంతరపు ఎన్నికలు జరపకూడదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానం చేసిన విషయాన్ని శ్రీ అజయఘోష్ పత్రికలవారి దృష్టికి తీసుకొని వచ్చారు. ఆ సమయంలో తను ప్రధాన మంత్రిని కలుసుకొని పార్లమెంటు ఎన్నికలతోపాటు శాసనసభా ఎన్నికలను జరపమని కోరిన విషయాన్నికూడా చెప్పారు.

ఇప్పుడు శాసనసభ ఎన్నికలుజరపడం ఇతరపార్టీలకు నష్టదాయకం ఎలాగో వివరించానని కూడా చెప్పారు.

అసలు ఇప్పుడు ఎన్నికలు జరపడం ఓటర్లకు అనుకూలం కాదని, ఎండలు తీవ్రంగా వుంటాయని, రైతులకు పనిపాటులు ముమ్మరంగా ప్రారంభం కావచ్చునని కూడా ప్రధాన మంత్రికి తెలియజేయబడింది.

కాంగ్రెసు విజయంలోని బండారం

పోలింగ్‌లో హెచ్చుమంది పాల్గొనలేదని ఇటీవల ఎన్నికలు స్పష్టంచేసినవి కూడా. మొత్తం ఓటర్లలో 36 శాతం మాత్రమే ఎన్నికల్లో పాల్గొన్నారని అంచనా వేయబడింది. తిరిగి ఆ పోలైన ఓట్లలోకూడా కాంగ్రెసుకు 40శాతం మాత్రమే వచ్చాయి. ఈ విధంగా ఎన్నికలు ఒక 'తమాషా'గా తయారయినాయి. ఓటర్లలో మూడోవంతు మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. దీనిని బట్టి ఒక బ్రహ్మాండమైన విజయంగా కాంగ్రెసు నాయకులు చెప్పడం హాస్యాస్పదం.

ఈ ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీ విపరీతంగా డబ్బును ఖర్చుపెట్టింది. ఏదో విధంగా అధికారానికి రావడమే కాంగ్రెస్ ఏకైకలక్ష్యమనీ ఎన్నికలు మరోసారి రుజువు చేశాయి. ఒరిస్సాలో జనరల్ ఎన్నికలు జరిగిన గతరెండు సార్లు కాంగ్రెస్ మెజారిటీని తెచ్చుకోలేక పోయింది.

ఆంధ్ర, కేరళ, ఒరిస్సాలలో వరుసగా మధ్యంతరపు ఎన్నికలు జరిపి కాంగ్రెసుపార్టీ మెజారిటీ సీట్లను సాధించుకొన్నది. ఈ రకమైన ఎత్తుగడలు కాంగ్రెసుకు సహాయపడవచ్చు. కాని ప్రజాస్వామ్యానికి ఇది దోహదం కాగలదా అని నేను ప్రశ్నించుతున్నాను.

కాంగ్రెసు ఏకైక 'లక్ష్యం'

కేరళ శాసనసభా స్పీకర్ ఎన్నికను గురించి శ్రీ అజయ్ ప్రస్తావించి ఇలా అన్నారు:

ఇప్పుడు ఎన్నికైన స్పీకర్ శాసనసభలో ముస్లింలీగ్ పార్టీ నాయకుడుగావుండి తెల్లవారేటప్పటికి స్వతంత్రుడుగా మారిపోయాడు. దుర్గాపూర్‌లో జరిగిన ఎ.ఐ.సి.సి. సమావేశంలో అన్ని రకాలకు చెందిన కుల మత తత్వాలను కాంగ్రెసువారు గట్టిగా ఖండిస్తూ తీర్మానం చేశారు. అయితే ఆ తీర్మానాన్ని కేరళలో అమలు జరపడంలో దాని సారాంశాన్ని వమ్ము చేశారు. ఏదోవిధంగా అధికారాన్ని సంపాదించడం కాంగ్రెసుకు స్వభావంగా మారింది. అలాగే సంపాదించిన తరువాత ఆ అధికారాన్ని అంటిపెట్టుకోవడం కూడా ఒక లక్ష్యంగా మారింది.

ముస్లింలీగ్, జనసంఘం, హిందూ మహాసభ, అకాలీదళంలాంటి కుల మత సంస్థలతో ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ ఎలాంటి పొత్తును కుదుర్చుకోదని శ్రీ అజయఘోష్ స్పష్టంచేశారు. ఇంక స్వతంత్రపార్టీలాంటి ఇతర పార్టీలున్నాయని, అయితే వాటి లక్ష్యాలకు తమ లక్ష్యాలకు ఏమాత్రం సంబంధంలేదని తెలిపారు. అందువలన కులమత తత్వాలకు సంబంధంలేని యితర పార్టీలతో ఒడంబడికలుగాని, సర్దుబాట్లుగాని వచ్చేవిషయమై పార్టీ జాతీయసమితి పరిశీలించగలదని ఆయనన్నారు.

అఖిల భారత ప్రాతిపదికపై ఏ పార్టీతోనూ ఒడంబడికలుగాని, సర్దుబాటులుగాని కమ్యూనిస్టుపార్టీ వచ్చే అవకాశం తనకు కనబడటంలేదన్నారు.

రాష్ట్రాల్లో ఏదో రకమైన ఎన్నికల సర్దుబాటులు, ఒడంబడికలు ఇతరపార్టీలతో చేసుకొనే అవకాశాలు వున్నాయన్నారు.

ప్రజాసోషలిస్టుపార్టీ విధానం

ప్రజాసోషలిస్టుపార్టీతో కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ఒడంబడిక చేసుకొనే అవకాశమున్నదా అని ప్రశ్నించగా ఆ పార్టీ విధానం కాంగ్రెసు పార్టీ విధానానికన్నా మితవాదంగా వున్నదని శ్రీ ఘోష్ సమాధానమిచ్చారు. ఉదాహరణకు విదేశాంగ విధానం విషయంలో ప్రజాసోషలిస్టు పార్టీ కనీసం కాంగ్రెసుపార్టీ వైఖరి లాగానైనా లేదన్నారు. మరొక విషయం ఏమంటే ప్రజాసోషలిస్టుపార్టీ రాష్ట్రశాఖలు కేంద్రంతో నిమిత్తం లేకుండా తమ ఇష్టంవచ్చినట్లు అది నిర్ణయాలు చేస్తున్నది కాబట్టి ఆ పార్టీ నిజంగా ఒక అఖిలభారత పార్టీ కాదన్నారు.

అయితే ప్రజాసోషలిస్టుపార్టీ కన్నా కాంగ్రెసుతోనే పొత్తుకుదుర్చుకోటానికి మీరు సుముఖులా అని విలేకరులు ప్రశ్నించగా ఇలా అన్నారు:

'అలాంటిది జరగడం సాధ్యమని నేను అనుకోవడంలేదు ఎందుకంటే కాంగ్రెసు అనుసరిస్తున్న అనేక విధానాలకు పార్టీ వ్యతిరేకము. కాబట్టి కాంగ్రెసుకు, మా పార్టీకి మధ్య ఒడంబడిక అనే సమస్య ఉత్పన్నం కాదు.'

కాంగ్రెసు ఇంకా అధికారంలోనే వుంటే అధికారాన్ని కమ్యూనిజంపై ప్రయోగించుకొని జాగ్రత్తగా వుండగలదని స్వతంత్ర పార్టీ అభిప్రాయపడుతున్న విషయం శ్రీ ఘోష్ దృష్టికి తీసుకొనిరాగా ఇలా అన్నారు:

"మాటలకు, చేతలకు హస్తిమశకాంతరంవుంది. చేతలనుబట్టి ఒక పార్టీని అంచనావేసిన పక్షంలో కాంగ్రెసును పెట్టుబడిదారీ వర్గాల ప్రయోజనాలకోసం పనిచేసేపార్టీ అని ముద్రవేయవలసివుంది. కాబట్టి స్వతంత్ర పార్టీ కాంగ్రెసును గురించి చెప్పే మాటలు నిజంకాదు."

నిరాయుధీకరణకు పశ్చిమ రాజ్యాల వైముఖ్యం

కనుకనే నాలుగేళ్లపాటు జరిగిన చర్చలు ఫలప్రదం కాలేదని కృశ్చేవ్ వివరణ

మాస్కో, జూన్ 15

నిరాయుధీకరణ సంప్రతింపులు విఫలం కావడానికి కారణం పశ్చిమ రాజ్యాలు నిరాయుధీకరణకు వ్యతిరేకం కావడమేనని సోవియట్ ప్రధాని నికిటా కృశ్చేవ్ నేడిక్కడ స్పష్టంచేశారు

ఈ నెలారంభంలో వియన్నాలో అమెరికా అధ్యక్షుడు కెన్నెడీతో తాను జరిపిన సంప్రతింపులను గురించి టెలివిజన్‌లో ప్రసంగిస్తూ పైవిషయం తెలియజేశారు.

తన ప్రసంగంలో కృశ్చేవ్ యిలా అన్నారు:

"జర్మనీ, అణ్వస్త్రపరీక్షల నిషేధంపై కెన్నెడీకి అందజేసిన పత్రాలను ప్రజలంతా చదివే వున్నారు.

వ్యక్తిగతహోదాలో సమావేశం చాల అవసరం. దౌత్యపద్ధతులద్వారా పరిష్కారంకాని సమస్యలు పరిష్కారం చేసుకోడానికి ఇదొక్కటే మార్గం.

కెన్నెడీతో జరిపిన సంభాషణలు నాకు సంతృప్తిగా వున్నాయి.

శాంతిని పరిరక్షించడానికి, ప్రపంచంలో ఉద్రిక్తతను తగ్గించడానికి సంప్రతింపులు అవసరమని మనం భావించే చర్చలకు వెళ్ళాము.

అణ్వస్త్ర పరీక్షల నిలుపుదలను సంపూర్ణ సమగ్రనిరాయుధీకరణతో జతచేసి నేటి పరిస్థితుల్లో చూడాలి. నిరాయుధీకరణపై ఒప్పందానికి రావడంద్వారా మరో ప్రపంచ యుద్ధాన్ని అరికట్టడానికి ప్రయత్నిస్తున్నాము.

నిరాయుధీకరణపై న్యూయార్కులో జరిగిన సంప్రతింపుల్లో సోవియట్ యూనియన్ నాలుగేళ్లు పాల్గొన్నది. పదిమందితోకూడిన కమిటీ ఏర్పాటైంది కాని నిరాయుధం కావడానికి పశ్చిమరాజ్యాల ప్రతినిధులు అంగీకరించడంలేదు.

ఈ కమిటీ సమావేశాల్లో వ్రాతకోతలకు ఉపయోగించిన కాగితాల్ని మొత్తం జెనీవా సరస్సులో పారేస్తే నీరు చుక్కకూడా మిగలకుండా ఇంకిపోతుంది.

నిరాయుధీకరణ చర్చల్లో ప్రయోజనం సాధించలేకపోవడానికి పశ్చిమ రాజ్యాలదే నేరం. చర్చలు విఫలమయ్యాయి. వాటిని జయప్రదం చేయాలని ఆ రాజ్యాలకు లేదు. నిరాయుధీకరణకు తాము వ్యతిరేకమని ఆ దేశాల ప్రజలకు బహిరంగంగా చెప్పే ధైర్యం ప్రభుత్వాలకు లేదు. అందుకే సంప్రతింపుల నటనను సాగించాయి.

సంపూర్ణ, సమగ్ర నిరాయుధీకరణకు పశ్చిమరాజ్యాలు అంగీకరిస్తే ఎలాంటి కంట్రోలు పద్ధతినైనా సోవియట్ యూనియన్ అంగీకరిస్తుంది. అదేవిషయాన్ని మరోసారి చాటి చెబుతున్నాను. గట్టి కంట్రోల్లు వుండాలని సోవియట్ యూనియన్ భావిస్తున్నది.

[illegible] గుర్తింపు విధానం భవిష్యత్తులో కూడా కొనసాగుతుందనే ఆశిస్తున్నాను.

సోవియట్ - అమెరికా సంబంధాలు మెరుగు అయ్యేకాలం వస్తుందని మనం నమ్ముతున్నాము. తద్వారా ప్రపంచ పరిస్థితిపైన ప్రయోజనకరమైన ప్రభావాన్ని ఈ సంబంధాలు కలగజేస్తాయని నమ్ముతున్నాము".

ఆంధ్ర వైస్ ఛాన్సలర్‌గా శ్రీ ఏ.ఎల్. నారాయణ

కమిటీ సూచించిన ముగ్గురిలోనుండే గవర్నరు నియామకం

హైదరాబాదు, జూన్ 15

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఏ. యల్. నారాయణను యూనివర్శిటీ ఛాన్సలర్ అయిన రాష్ట్ర గవర్నరు నియమించినట్లు నేడిక్కడొక ప్రకటన వెలువడింది.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుణ్ణి నియమించడంలో, ఏడు మాసాలకు పైగా ఈ సమస్యపై జరుగుతూన్న తర్జన భర్జనలు, రగడ అంతమైనట్లుగా భావించవచ్చును.

డాక్టరు ఏ ఎల్. నారాయణతో సహా ముగ్గురితోకూడిన పానల్‌లో ఒకరిని నియమించడానికి నిరాకరించినగవర్నరు నేడు తిరిగి వారిలోనే ఒకరిని నియమించవలసి వచ్చింది.

ఏడుమాసాలక్రింద విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షస్థానం ఖాళీఅయింది. ముగ్గురి పేర్లను సిఫార్సు చేసేందుకై యూనివర్శిటీ సిండికేట్, గవర్నరు కలిసి ముగ్గురితోకూడిన కమిటీని గతంలో నియమించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు, మద్రాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ లక్ష్మణస్వామి మొదలియార్‌లను సిండికేటు నియమించగా, కేంద్రమంత్రి బెజవాడ గోపాలరెడ్డిని గవర్నరు నియమించారు. డాక్టరు ఏ. యల్. నారాయణ, కె.వి. గోపాలస్వామి, యం. ఆర్. అప్పారావుగార్ల పేర్లను కమిటీ సిఫార్సు చేసింది.

ఈ ముగ్గురిలో ఎవరినో ఒకరిని నియమించవలసిన గవర్నరు "విద్యా విషయాల్లో ప్రావీణ్యత"గల వారినే మాత్రమే తాను నియమించ దలచుకొన్నట్లు తెలియజేసి ముగ్గురిలో ఏ ఒక్కరిని నియమించడానికికూడా గవర్నరు నిరాకరించారు.

అందుకు నిరసనగా కమిటీ సభ్యులు శ్రీయుతులు మొదలియార్, సుబ్బారావు గారలు రాజీనామా ఇచ్చారు. రాజీనామాలను ఉపసంహరించుకోవలసిందిగా సిండికేటు కోరినా వారు అంగీకరించలేదు.

ఈ పరిస్థితుల్లో ప్రస్తుతమే ఎవరినో ఒకరిని నియమించవచ్చునట్లు ఇటీవల తెలియవచ్చింది. ఈ విషయాలన్నీ 'విశాలాంధ్ర' పాఠకులకు విదితమే.

విద్యా విషయాల్లో ప్రావీణ్యంలేని వారని పరోక్షంగా తెలియజేసి ముగ్గురిని నిరాకరించిన గవర్నరు ఇప్పుడు వీరిలోనే ఒకరిని నియమించవలసివచ్చింది.

డాక్టరు నారాయణ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ముఠా రాజకీయాల్లో మంత్రివర్గ అధికార ముఠాకు చెందిన వారనే విషయం విదితమే. అలాగే శ్రీ యం. ఆర్. అప్పారావు అధికార ముఠావ్యతిరేక యూనిటీఫ్రంటుకు చెందినవారు.

పరిశుభ్రంగాను, ఆరోగ్యంగాను, వుండండి...



ఆరోగ్యంకోసం, శరీర పరిశుభ్రతకోసం

నహాన్

అంటునిరోధక సబ్బుతో రోజూ స్నానం చేయండి

టాటా ఉత్పత్తి

రేడియో

ఆదివారం, జూన్ 18
శక 1883 నిజ జ్యేష్ఠ 28

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 శుభోదయం, ప్రసార వివరాలు; 6-40 భక్తిరంజని: అన్నమాచార్య కీర్తనలు: 7-0 తె. వా; 7-15 'అమరవాణి' సంస్కృత కార్యక్రమం- కాళిదాసుని తపోవన భావనా ప్రసంగం; 7-30 త్యాగరాజ కృతి సమారాధనం; 7-45 సంగీత శిక్షణ; 8-0 ఆం.వా; 8-15 హిం.వా; 8-30 పాలవెల్లి: చిన్నపిల్లల కార్యక్రమం; 9-0 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 డి. పాండురంగరాజు: వయొలిన్; 1-0 షేక్ అక్బర్: హింది. ఘజల్; 1-30 గీతమంజరి; 1-50 తె.వా; 2-0 సమాప్తి.

3-0 ప్రతాపరుద్రీయము - రంగస్థల నాటకము; 4-0 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థులకు - ప్రణాళిక పురోగతి మంగళగిరి సమితిలో; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు - [illegible] విత్తనాలు: ప్రసంగం: 7-30 ఉభయ కుశలోపరి: శ్రోతల లేఖలకు జవాబులు; 7-45 లలిత సంగీతం; 8-0 షేక్ [illegible]; 9-0 ఆం. వా; 9-15 లలిత సంగీతం; 9-30 ఢిల్లీ నుండి రిలే; 9-45 మల్లమదేవి అప్పగింతలు. బొబ్బిలి నాటకం నుండి ఒక ఘట్టం; 10-0 వయొలిన్; 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ; 6-40 భక్తిరంజని; 7-0 తె. వా; 7-15 'అమర వాణి' సంస్కృత కార్యక్రమం (వి జ); 7-30 మీరా ఉదయశంకర్: ఖయాల్ విభాస్; 7-45 సంగీత శిక్షణ; 8-0 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 ఇండియన్ మార్చ్ ట్యూన్స్; 8-35 సుగమసంగీత్; 8-45 పిల్లల పాటలు; 9-0 'బహనోం కేలియే'; 9-20 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 చిత్రగీత్, 1-0 రంగవల్లి; 1-45 [illegible]సంగీతం; 1-50 తె. వా, 2-0 ప్రాదేశిక సంగీత్; 2-10 ఉ. వా; 2-30 బాల వినోదం - పిల్లల కార్యక్రమం; 3-0 విజయవాడ రిలే; 4-0 సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 నగరవాణి - శీర్షికా పరిచయం: [illegible] (వెంకటి భాగం). 7-0 తె వా; 7-15 కన్నడ శ్రోతలకు - చిత్ర సంగీత్; 7-30 నాటిక (హింది); 8-0 చిత్రగీత్; 8-30 మీరా ఉదయశంకర్: ఖయాల్ జయత్ కల్యాణ్; 9-0 ఆం. వా; 9-15 ఉ. వా; 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 మల్లమదేవి అప్పగింతలు - బొబ్బిలి నాటక ఘట్టం (వి. జ); 10-0 ఉర్దూ ఖబర్; 10-30 సమాప్తి.

హైద్రాబాద్ - బి

49.02 మీ (6120 కిలోసై)

ఉదయం: 6-30 హై. ఎ. రిలే; 8-45 టి. ఎస్. చంద్రశేఖర్: వేణువు; 9-30 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. రిలే; 2-10 శాస్త్రీయసంగీతం; 2-20 హైదరాబాద ఎ రిలే; 4-0 సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సాయంత్రం: 6-0 హై. ఎ. రిలే; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 టి. ఎస్. చంద్రశేఖర్: వేణువు, 8-0 హై.ఎ.రిలే, 9-15 రాగలక్షణం ముఖారి- ఉదాహరణార్థక ప్రసంగం; 9-30 హై. ఎ.రిలే; 10-30 సమాప్తి

మద్రాస్ - బి

211.8 మీ (1420 కిలోసై)

ఉదయం: 6-55 మంగళగానం; 7-0 తె. వా; 7-15 సంగీతమంజరి; 7-30 మ. ఎ. రిలే, 8-0 ఆం. వా; 8-15 మ. ఎ. రిలే; 9-15 సమాప్తి.

211.8 మీ (1420 కిలోసై)

మధ్యాహ్నం: 10-45 ఆటవిడుపు పిల్లల కార్యక్రమం; 11-30 కళారంగం- మలయాళమున కార్యక్రమం; 12-0 [illegible]- కన్నడ కార్యక్రమం; 12-30 'సూర్యకాంతి'- తిరుచ్చి రిలే; 1-0 వాద్యగోష్ఠి; 1-30 ఆం. వా; 1-40 తిరుప్పుగళ్; 1-50 తె. వా; 2-0 మధురగీతం, 2-10 'పాపా మలర్' పిల్లలకు (తమిళం): 3-0 దైవ పిరవి - రేడియో సంక్షిప్త శబ్దచిత్రం (తమిళం); 4-0 సమాప్తి.

211.8 మీ (1420 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లం); 6-0 ఆం. వా; 6-5 మ. ఎ. రిలే; 6-15 కార్యక్రమవివరణ (తమిళం); 6-20 కీర్తనలు; 7-0 తె. వా; 7-15 వాద్యగోష్ఠి; 7-30 వామనావతారం - కథాకాలక్షేపం; 8-30 మ. ఎ. రిలే; 9-0 ఆం. వా; 9-15 ఆంగ్ల ప్రసంగం; 9-45 పాశ్చాత్య సంగీతం; 10-20 సమాప్తి

అక్షరతూణీరం

'సినీవాలి' పుట్టుకలోని గుట్టు

—శ్రీ కె. వి. రమణారెడ్డి

ప్రబుద్ధులు కొందరుంటారు. వాళ్ళు ఆకాశ శాఖల వేదులు, ఘటనాఘటన సమర్థులు, అగ్రహానుగ్రహ సక్తులు. వాళ్ళ మాట తట్టిపోదు. అది ఒకొకప్పుడు శాపంగానూ, మరొకప్పుడు వరంగానూ, పనిచేస్తుంది. వాళ్ళను మనమిచ్చిన పేరు ఋషులు. అంత బరువెందుకు, ఋషులంటే సరిపోతుంది. ఈ కాలంలో కూడా అట్టి ఋషులుంటున్నారట! ఆ ఋషిత్వ పదవిని శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారు [illegible] చేసుకొన్నారు.

అయితే ఒక చిక్కు వచ్చింది. ఈ ఋషిగారు ఏదో చెప్పబోయి, ఇంకేదో చెప్పారు. తప్పు చెప్పిన దానిని ఒప్పు చేసుకొనేందుకు తంటాలుపడక ముందే ఆరుద్ర దానిని పసిగట్టాడు. సంగతేమిటంటారా, వినండి. భారతీయసాహిత్య ఎకాడమీవారు సదరు ఋషిగారిచేత తెలుగు కావ్యమాలను కూర్పించారు. అనుభవంలో యేమోగాని, సానుభూతిలో, వెంకటేశ్వరరావుగారు ఈ పనికి తగుదురో తగరో అన్నది వేరే విషయం, దాన్ని విడిచిపెడదాం. సదరు గ్రంథం చివర, ఎన్నికచేసిన కవులను పరిచయం చేస్తూ, ఆరుద్రనుగురించి రాసేటప్పుడు పుట్టుక, ఆయన రాసిన "త్వమేవాహం" పేరు సమయానికి గుర్తురాక, దానికి మారుగా "సినీవాలి" అని తప్పు సమాచారం ఇచ్చి అచ్చు వేయించారు. ఈ రెండు మాటలలోనూ గల మాత్రలు ఒకటే కాబట్టి, ఇది పెద్ద తప్పిదమేమీ గాదని అనవచ్చు వెంకటేశ్వరరావుగారు అనవచ్చు. అన్నారు కూడాను. భారతీయ సాహిత్య ఎకాడమీ తరఫున ఒక గ్రంథం వెలువడడమేమిటి, కావ్యాంధ్ర కవిత్వధోరణు లన్నీ వెంకటేశ్వరరావుగారికి పరిచయమై ఉన్నాయని వాళ్ళు భావించడమేమిటి, ఆయనకు "త్వమేవాహం" వంటి విలక్షణమైన పేరు గుర్తుకు రాకపోవడమేమిటి? [illegible] బాధ్యతారాహిత్యం!

పుట్టని బిడ్డకు పేరుపెట్టినట్లు, వెంకటేశ్వరరావుగారు ఆరుద్రచేత ఈ కావ్యాన్ని రాయించే పనిపెట్టారనడం నిజంకాదు. కావ్యం పేరు "సినీవాలి" అయినందుచేత ఇది నిజమనిపించవచ్చునేమోగాని, అంతకుముందునుంచే ఈ కావ్యంలోని భాగాలు వేరువేరు పేర్లతో పత్రికలకెక్కాయి. ఇక, కాటూరి వారిని తృప్తిపెట్టేందుకు, ఆయన [illegible] చేసేందుకు, ఆరుద్ర ఈ పేరును తన కావ్యానికి పెట్టాడా? కాదనుకొంటాను. అయితే ఎన్నిక చేయడంలో ఒక స్పష్టమైన ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొన్నాడు. దానిని గురించి తర్వాత. కవుల సాంప్రదాయాన్ని విడువకుండా, ఆరుద్ర మానసికంగా కావ్య 'కన్యక'ని కన్నాడు. కన్నది మగబిడ్డ అయివుంటే, ఆరుద్ర [illegible] వచ్చివుండేది. ఆ బిడ్డను కనిన కొడానికి, ఆబిడ్డను ఒక అయ్య చేతుల్లో పెట్టవలసివచ్చింది. కన్నబిడ్డను ధనానికో, కీర్తికో, ప్రచారానికో అమ్మే తల్లిదండ్రులు ఇంకా కవిలోకంలో ఉంటున్నారంటే మనం బాధపడాలి. అంకితం, ఆవిష్కరణం, సమర్పణం, వంటి మాటలు ఇంకా కవికులంలో చెలామణిలో వున్నాయి. ముద్రణ వ్యయం భరించలేనివాళ్ళు ఒక ధనికుని ప్రాపు సంపాదిస్తే బోధపరచుకోవచ్చు గాని, ఈ తంతంతా ఒక నకిలీ రాజకీయ వ్యాపార స్థాయికి పడిపోతే, చింతించక తప్పదు. కావ్యానికి లేని ఘనత, దానిని ముఖ్యమంత్రిగారో ఆ ముఖ్య మంత్రి గారో ఆవిష్కరిస్తే, కలుగుతుందా? వరొక కవిచేత ఆవిష్కరింపించకూడదా? ఒక కావ్యాన్ని సినిమా నటునికి అంకితం చేయడంలో రాజకీయాలేవీ లేకపోవచ్చు. కాని, గుమ్మడి వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, కె. జగ్గయ్యవంటి ఉన్నతస్థాయి గల మగవారలకు అంకితమిస్తే, వారికి గల ప్రజాభిమానంలో ఒక [illegible] రచయిత మీదికి ప్రసరిస్తే చాలునని తపాతా తప్ప, అంతకంటె ఉన్నతమైన ప్రయోజనం కాదనిపించదు. ఆరుద్రకు జగ్గయ్యపట్ల ఎంతో స్నేహభావముండవచ్చును. కాని, జగ్గయ్యవల్ల ప్రఖ్యాతి రావలసిన అగత్యం లేకుండానే, ఆరుద్ర ఆంధ్రుల గుండెలను [illegible]న్నాడు. ఆరుద్రవంటి ఆలోచనా పరుడైనా ఈ నకిలీ జమీందారీ పట్టునుంచి తెలుగు కవుల [illegible] విముక్తి పరిస్తే కొన్నాళ్ళకైనా నారాయణ రెడ్డి వంటి మంచి కవులు వెంటపడకపోరు. ఇక్కడ, మనమనిద్దరి మరికొన్ని విషయాలలో మనకు అనుసరణీయులైతే మేలు. 'సినీవాలి'ని [illegible], తనలో నటరాజాంశ పులకించి, పరమశివత్వం దక్కిన "జగ్గయ్య" ఒకప్పుడు జహంగీర్, ఇంకొకప్పుడు [illegible], ఎల్లప్పుడూ [illegible] దృష్టితో (లోలయదృష్టితో) [illegible] 'సినీవాలి'ని చూస్తున్నారు. పార్వతిదేవి కూడా ఆయనకు అర్ధాంగినో, మార్కండేయునో దర్శించే [illegible] ఆయన రసికత్వానికి [illegible] శృంగారకావ్యం అర్పించడం మరి [illegible]! ఎందుకంటే,

"నేను నాయకుణ్ణి
అక్షరాలా దక్షిణనాయకుణ్ణి" అని

ప్రకటించుకొన్నారు జగ్గయ్య. 'సినీవాలి'కి మాత్రం జగ్గయ్య ఆదర్శపతి కాదు.

"సినీవాలి" సందేశంగురించి నవ్యాతి నవ్యమైన పక్కాలో ఒక గేయం రాసి పోలేసిన శ్రీ కాటూరి వెంకటేశ్వర రావుగారు, ఈ కావ్యసందేశంమీద వెలుతురు ప్రసరింపచేద్దామని, పూర్వరంగమంతా చీకటిలో నడిపేశారు. ప్రస్తుతవ్యవస్థలో లవలేశమైనా శాంతిని కాపాడక, ఇంతకంటె ఉత్తమమైన వ్యవస్థను సాధించలేక, అసంతృప్తితో, నిత్యగోవనంతో, ఆందోళనతో బతికే వారిని పరిహసించారు. వీర్లు "తెల్లవార నిద్రరు, ప్రొద్దు క్రుంక నిద్రరు."

"అల్లా! అల్లా!
వీళ్ళతో ఎల్లా?
కడుపునిండా తినలేరు, కమ్మగా బతకలేరు.
వడిగల జీవితపు మాలు వడకలేరు.
మూర తక్కువా, గోరెక్కువా?
కొలలు చూస్తారు, దూరంచూస్తారు.
పరుగులు తీస్తారు
మరుగులు వేస్తారు
ఎందుకో" (వారసాలవాడు)

అని మూర్ఖుని [illegible] వెంకటేశ్వరరావుగారు వీళ్ళకిస్తున్న సందేశసారం! అందుచేతనే ఆయన ఋషి కాగలిగాడు. "తనకు వచ్చినివాళ్ళు," బల్లకాళ్ళలో బొల్లిగడ్డల్లా, [illegible] కల్లబొల్లి నక్కల్లా, ముళ్ళ కంపలపై కాకుల్లా," ఆయనకు కనిపిస్తున్నారు. ఎవరి కనిపేరక బిడ్డలని అడక్కండి, కాటూరి వారిచేత రాజకీయోపన్యాస మిప్పించవలసి వస్తుంది. కమ్యూనిస్టుపార్టీతోసహా అభ్యుదయ కవులను తిట్టించవలసి వస్తుంది. అసలి వాటిని ఈ ఋషి ఇంత సరసంగా అర్థం చేసుకోగలడు. వీరినుంచి ఆరుద్రను తప్పించి, అతనికొక ఉన్నతమైన ప్రత్యేక స్థానాన్ని చేకూర్చడమే ఋషిగారి దొడ్డ కృషిలోగల ఆంతర్యం! తనను నగుబాటు నుంచి తప్పించిన ఆరుద్రకు ఈమాత్రం మేలు కలిస్తే తప్పేముంది? అయితే, ఆరుద్ర ఈ కళా, రాజకీయాలకు లోబడక ఉండవలసింది. కమ్మగా విని ఓంటే ఈ పొగడ్తలకు మెత్తబడకుండా ఉండవలసింది. ఎందుకంటే, ఇది పరమదూషణం!

ప్రారంభంలోని ఈ [illegible]లను మనం మనుష్యులనుంచి తరిమి వేయవచ్చు. మనకు కావలసింది 'సినీవాలి'లో దర్శనమిచ్చే ఆరుద్ర కవి హృదయం!

బజారు ధరలు

విజయవాడ, జూన్ 16
(మధ్యాహ్నం గం. 1 వరకు)

బంగారం		
మేలిమి పొట్టు	142/- 40	0 0
[illegible]	142	8 0
నవరసు	96	12 0
వెండి: 100 తులములు	255	0 0
1 తులము	2	8 0
ధాన్యం (కొత్తవి)		
24 నెంబరు	32	0 0
సంకరమ్మాలు	29	8 0
అక్కుళ్ళు	27	8 0
మసూరి	,,	
బియ్యం (కొత్తవి)		
24 నెంబరు	78	0 0
సంకరమ్మాలు	69	8 0
అక్కుళ్ళు 62 8 0	64	0 0
మసూరి	,,	
అపరాలు		
మినుములు (100 శే)	51	8 0
కందులు (100 శే) 55/-	57	0 0
[illegible] [[illegible]]	49	0 0
పచ్చపెసలు 280	49	0 0
శనగలు (పంజాబ్) 921.	41	0 0
ధనియాలు [illegible] (408) 34/-	36/-	
ఆవాలు (100 శే) 35/-	41	0 0
ఆముదాలు (75 శే)	58	0 0
పంచదార (ఉయ్యూరు)	110	0 0
[illegible] 1½ మ.	41	8 0
బెల్లం 10 శే. 5-8-0	6	12 0
బెల్లం 11.20 శే. 8 0 0	8	0 0
మిర్చి 10 శే(కొత్త) 17/-	20	0 0
[illegible] ,, 1 14 0	2	0 0
చింతపండు(10శే) 7 8 0	10	0 0
నువ్వులనూనె ,, మ.	80	0 0
[illegible] నూనె	90	0 0
[illegible]	79	0 0
[illegible]	25	9 6
[illegible] 160 [illegible]	27	4 0
[illegible] 1000 210/-	190/-	
సంచులు 100	147	0 0
[illegible]	187	0 0
వత్తులు 2 క కట్టు	14	0 0
వత్తులు 3 కట్టు	16	0 0

రాజమండ్రి వర్తకసంఘ వార్షికోత్సవం

రాజమండ్రి, జూన్ 18

రాజమండ్రి పప్పులు, మరియు కిరాణా, చిల్లర వర్తక సంఘ ప్రథమ వార్షికోత్సవం మొన్న రాజమండ్రి వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ దేవత రామమోహనరావుగారి అధ్యక్షతను జరిగింది. స్థానిక వర్తక ప్రముఖులు, సంఘ సభ్యులు, చిల్లర వర్తకులు, విజయవాడ, భీమవరం, లింగంపర్తి, నగరాల పట్టణాల సౌహార్ద ప్రతినిధులు పాల్గొన్నారు.

భీమవరం కిరాణా మర్చంట్సు ఎసోసియేషను కార్యదర్శి శ్రీ సుంకర సుబ్బయ్యగారు తమ ప్రారంభోపన్యాసములో, ఆంధ్ర ప్రదేశ్ సేల్సుటాక్సు ఎడ్వైజరీ కమిటీలో సభ్యులుగా కూడా వర్తకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గూర్చి క్షుణ్ణంగా చర్చించి తగువిధంగా పరిష్కారం చేయుటకు కృషి చేయగలమని హామీ ఇచ్చారు.

ఇతర గ్రామాలనుండి వచ్చిన ప్రతినిధులు కూడా మాట్లాడారు.

ఉదయం జరిగిన సర్వసభ్య సమావేశంలో కార్యదర్శి నివేదిక ఆమోదించి నూతన సంవత్సరానికి యీ దిగువ కార్యవర్గమును ఎన్నుకొన్నారు.

శ్రీ కోదాటి వీరభద్రరావు (అధ్యక్షులు), శ్రీ కొత్త సూర్యనారాయణమూర్తి, శ్రీ వెంకట్ల రామచంద్రరావు, శ్రీ గ్రంధి వీరరాఘవరెడ్డి (ఉపాధ్యక్షులు), శ్రీ పెనుమాళ్ళ సూర్యనారాయణ (కార్యదర్శి), శ్రీ [illegible] (సంయుక్త కార్యదర్శి), శ్రీ దాసరి సత్యనారాయణమూర్తి (కోశాధికారి).

వనపర్తి మున్సిపాలిటీపై కలెక్టర్‌కు ఫిర్యాదు

వనపర్తి, జూన్ 14

వనపర్తి మున్సిపాలిటీలో ఆయా మార్జిన్ స్థలాలలో కొట్లు పెట్టుకొన్న వారి విషయంలో, ఇండ్లు కట్టుకొనే పర్మిషనుల విషయంలో అధికారులు ప్రజలను త్రిప్పి త్రిప్పి వేధిస్తున్నారని వనపర్తి ప్రజలు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరుకు ఇటీవల ఒక అర్జీ యిచ్చారు.

అందులో వారిలా తెలిపారు:

"ఏ ఉద్యోగములేని బీద ప్రజలు పాన్ డబ్బాలు (కిళ్లీకొట్లు), మరియు చిన్న చిన్న ఆటవస్తువులు పెట్టి అమ్ముకొని పొట్టగడుపుకుంటున్నారు. మున్సిపల్ అధికారులు బీదప్రజలను, లంచాలు అడగటం, ఇవ్వనిపోతే నానావిధాల యిబ్బందులు పెట్టటం మామూలు. ఇండ్లు కట్టుకొనటకు అనుమతికోరిన ప్రజలను ఆఫీసు చుట్టూ త్రిప్పుచున్నారు. తొలుత అనుమతించి యిలా కట్టుకొండని చెప్పటం, తర్వాత ఇంటిప్రక్కవారిని, లేక యింటివెనక వారిని రెచ్చగొట్టటం ఉభయులకు కొట్లాటలు పెట్టటం, కట్టి నిర్మాణం, మరమ్మత్తు జరుపని నోటీసు లివ్వటం, లంచాలు యిస్తే యిజాజతు (పర్మిషన్) యివ్వటం జరుగుతున్నది.

"[illegible] నుండి వనపర్తికి రాలేదు. వారు వచ్చే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏదో ఒక సాకు చెప్పిచెప్పి పేచీలు పెట్టటం ప్రజలు విసిగిపోతున్నారు."

అందువల్ల మున్సిపాలిటీని గురించి తగు చర్యతీసుకోవాలని వారు కోరారు.

ప్రపంచంలోకల్లా పరిశుభ్రమైన నగరం

యఫ్. ల్యుత్ఫలివెకోఫ్

మాస్కోనగరం ప్రపంచంలో నగరాలన్నిటిలోకీ అతి పరిశుభ్రమైన నగరాలలో ఒకటని పరిగణిస్తారు. అందులో న్యాయముకూడా ఉంది. ఈ పరిశుభ్రత సాధించటానికి ముఖ్యమైన కారణం ఏమిటంటే, ఇందుకు సంబంధించిన నిర్వాహక శాఖలన్నిటినీ అతి సమర్థంగా నడపటం, పరిశుభ్రపరచవలసిన పనులన్నిటినీ యంత్రాలద్వారా చెయ్యటం.

మాస్కోలో ప్రధాన మార్గాలు, వీధులు, వాడలు, చౌకులు, చౌరస్తాలు, మొదలైనవన్నిటినీ ఊడిపించడం వగైరా పనులూ, పెరళ్లు, ముంగిళ్లు మొదలైన చోట్లనుంచి చెత్తాచెదారం వగైరా తీసివేయించడంలాంటి పనులూ నిర్వర్తించే బాధ్యత, మాస్కో నగర పాలక కార్యవర్గంలో పబ్లిక్ వర్క్స్ శాఖది. మాస్కో నగరంలో ప్రతి జిల్లాలోనూ ఉండే రోడ్ల పని యూనిట్లూ, పబ్లిక్ వర్క్స్ శాఖలూ మాస్కో నగరపు పబ్లిక్ వర్క్స్ శాఖ అధికారానికి లోబడి పని చేస్తాయి.

జిల్లా పబ్లిక్ వర్క్స్ శాఖలకు, ప్రత్యేక నిపుణుల సిబ్బంది ఉంటుంది- (రోడ్ల నిర్మాణ విభాగం ఇంజనీర్లు, మెకానిక్‌లు, తోటలు పెంచేవారు వగైరా) పరిశుభ్రపరిచే మంచి యంత్రాలూ, యంత్ర సాధనాలు కూడా వీరికి ఉంటాయి.

యంత్రాలతో పరిశుభ్రం చెయ్యటం.

మాస్కో నగర వీధులలో. వీధులను ఊడుస్తూనే, చెత్తఅంతా పోగుచేసే యంత్రాలు పనిచేస్తాయి.

ఉదాహరణకి, పి. యమ్. 8. అనే యంత్ర సాధనం గంటకి 12,500 చదరపు మీటర్ల మేర రోడ్లు ఊడిచి వేస్తుంది.

మాస్కోలో వీధులూ, చౌకులూ, చౌరస్తాలూ మొదలైనవి కడగటానికీ, పచ్చని తోటలకు నీరు అందించటానికీ ప్రత్యేకమైన నీళ్ళు చల్లేయంత్రాలూ నీళ్ళుపోసే యంత్రాలూ ఉన్నాయి.

అటువంటిది ఒక్కొక్కటీ గంటకి 65,000 చదరపు మీటర్ల మేరతోటలు తడుపుతుంది. లేదా గంటకి 18,000 చదరపు మీటర్ల మేర రోడ్లూ వీధులూ కడుగుతుంది.

మాస్కో ఉత్తర ప్రాంతనగరం నవంబరు మొదలు మార్చిదాకా, అయినప్పుడూ కానప్పుడూ మంచుపడుతూనే ఉంటుంది. మంచుకురిసే కాలంలో బళ్ళరాకపోకలకీ, మనుష్యులు నడవటానికీ అడ్డురాకుండా మంచుతీస్తూ ఉండాలి. ప్రక్కదారులూ, రోడ్లూ అంతటా ఇసుక చల్లుతూఉండాలి. ఈ పనికొంతఎక్కువ దేహపరిశ్రమతో కూడుకున్నదీ, చాలా ప్రయాసకరమైనదీ. ఇటువంటి పనులని, మంచు తొలగించే యంత్రాలచేతా, ఇసుకచల్లే యంత్రాలచేతా, ఇతర అద్భుతమైన యంత్రాలచేతా చేయిస్తారు.

వీధులు పరిశుభ్రం చెయ్యడానికి యంత్రాలు ఉపయోగించే పద్ధతులూ, మాస్కో మాదిరే విదేశీయులను విస్మయం చెందించి మెచ్చుకుంటారు. పి. కుర్నాడ్ అనే ఒక ఫ్రెంచి పత్రికా రచయిత ఇలాఅన్నాడు:

"సోవియట్ యూనియన్ గురించి గొప్పలక్షణాలు అనేక చెప్పవచ్చు [illegible] లక్షలాది స్త్రీ పురుషులు విజయం సాధిస్తూ ఉంటారు. ఇది సక్రమంగా లేకపోవటంవల్లనే ఇతర దేశాలలో [illegible] ముప్పు తెచ్చి పెట్టేటంతగా పరిశుభ్రం పొదపుతూ వుంటాయి. మంచుకుండీలే చిన్నచిన్న యంత్రాలూ, పెద్ద పెద్ద యంత్రాలూ వీధుల్లో మంచు తీసి పోయి మాస్కో నదిలో పారవెయ్యటానికి విరామం లేకుండా వరుసగా వెళ్ళే ట్రక్కులూ, మాస్కో ఉంటే మెప్పు కలగకమానదు."

వీధులూ, చౌకులూ పరిశుభ్రంగా ఉంచటం మాత్రమే కాదు, నివాస గృహాలు ఉండే ప్రాంతాలూ, ఆవరణలూ, ఇళ్ళ పెరళ్లూ, ముంగిళ్లూకూడా పరిశుభ్రంగా ఉండడానికి ఎంతో శ్రద్ధ చూపుతారు. మాస్కో నగరంలో జిల్లాలకు జిల్లాలు ప్రజలు నివసించే 'ఆవాసగృహాల' భవనాలు వ్యాపించి ఉన్నాయి. వీటినుంచి మురికి నీటిని ప్రవహింపచెయ్యటానికీ, చెత్తాచెదారం త్రోసివెయ్యటానికీ "షూట్"లు అనే '[illegible]' ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఇళ్లకి ఇవి ఉండవు. అటువంటి వాటికి, గట్టిగా మూతలుండే సదుపాయాల లోహపు డబ్బాలు పెద్దపెద్దవి ఏర్పాటయినాయి.

చెత్తా అవి తీసుకు పోవటానికి ప్రత్యేకమైన ట్రక్కులున్నాయి. నగర వాసులు నిద్రపోయేవేళ, రాత్రుల్లో మాత్రమే, ఈ ట్రక్కులు చెత్త తీసుకొని పోతాయి. ఈ ట్రక్కు నమూనా చిత్రంగా ఉంటుంది. అయిదు మొదలు ఎనిమిది ఘనపు మీటర్ల లోపలి పరిమాణం ఉండేలా, అన్నివైపులా మూసివున్న [illegible] తొట్టిలాగా ఉంటుంది. చెత్తని దానంతట అదే ఎక్కించుకొని లోపల కుక్కి, తీసుకుపోయి నిర్ణీత స్థలంలో మళ్లీ దానంతట అదే దింపివెయ్యడానికి వీలుగా యంత్ర సౌకర్యం ఉంది. ఈ పను లన్నిటినీ ట్రక్కు ఇంజనే నిర్వహిస్తుంది.

నగర పరిశుభ్రత పనులన్నీ సులువుగా జరిపించడానికీ, వీధులు ఊడవడం మొదలైనవన్నీ యంత్రాల సహాయంతోనే సాగించటానికీ, కొత్త నమూనా యంత్రాలూ, సాధనాలూ 1960 లో రూపొందించబడ్డాయి. ఉదాహరణకి, టి. యు. యమ్. 57 యంత్రం ఉంది. ఇది వీధులలో, ప్రక్క నడకదారులమీదా, ప్రాంగణాలలోనూ చెత్తా, ధూళి ఊడిచివేసి, మంచుతీసివెయ్యటమే కాకుండా, నీళ్లు పోసి కడిగివేస్తుందికూడా; ఇసుకకూడా చల్లుతుంది. మంచుపడే చలికాలంలో మంచుతుడవటానికీ, వేసవికాలంలో చెత్తా, చెదారం తీసుకొని పోవటానికీ- ఈ విధంగా అన్ని కాలాలకీ పనికివచ్చే విధంగా, ఈ యంత్రాన్ని మార్చుకోడానికి వీలుంది. ఇటీవల కొంతకాలంనుంచి మాస్కోలోని పెద్ద ప్రాంగణాలనుంచి ప్రత్యేకపు పైప్లైను వంటి వాటితో చెత్తా మొదలైనవి తీసివేస్తున్నారు. చెత్త డబ్బాలనుంచి ట్రక్కులకు చెత్త ఎక్కించవలసిన పని ఉండదు. అందువల్ల మాస్కో ప్రాంగణాలు మరింత పరిశుభ్రంగా ఉంటున్నవి.

వాయు పరిశుభ్రత

సోవియట్ రాజధానిలో గాలిలో దుమ్మూ, ధూళి, హానికరమైన వాయువులూ లేకుండా, గాలిని శుభ్రపరచడానికి తీసుకున్న చర్యల మూలంగాకూడా, నగరం పరిశుభ్రంగా ఉన్నట్లు కనపడుతుంది. పారిశ్రామిక కేంద్రాలలోనూ, ప్రజావసర సౌకర్యాల కేంద్రాలలోనూ, పొగమసి గాలిలోకలవకుండా పట్టివెయ్యడానికీ, గాలిలోకలవకుండా గాలి నుంచి ఫిల్టర్ చెయ్యడానికీ, హానికరమైన వాయువులను గాలిలోనుంచి తొలగించడానికీ ప్రత్యేక సాధన పరికరాలు ఏర్పాటు చేశారు. మాస్కోనగరంలో గాలి పరిశుభ్రపరచడానికి క్రమపద్ధతిలో, శాస్త్ర విహితమైన చర్యలు తీసుకున్నారు. నగరంలో వివిధ జిల్లాలలో 25 గాలి పరిశీలించే కేంద్రాలు ఏర్పాటయినాయి. గాలిలో ధూళి ఎంతవున్నదో, బొగ్గు, దుమ్ము, పొగ ఎంతవున్నదో, ఎప్పటికప్పుడు పరిశీలిస్తారు. ఏడాదికి 15 వేల నమూనాలు పరిశీలిస్తారు. కొన్నిచోట్ల వారానికి రెండుసార్లు, కొన్నిచోట్ల రోజుకి ఒకసారి పరిశీలన జరుపుతారు. 1950 లోకన్న 1958 లో మాస్కోలో కొన్ని ప్రాంతాలలో మాటికి 80 మొదలు 88 వంతులూ, కొన్నిప్రాంతాలలో మాటికి 50 వంతులూ, ధూళి మొదలైనవి తగ్గిపోయినట్లు ఈ పరిశీలనలవల్ల తెలిసింది.



లేఖలు

సవరించబడిన అటెండర్ల జి. వో. వర్తింపు సమస్య

ఆర్యా,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారిచే నియమింపబడిన పే కమిటీవారి రిపోర్టులో బంట్రోతులకు, ఆఫీసు అటెండర్లకు ఒకే విధమైన జీతము నిర్ణయించినారు. అందువలన అటెండర్లు తాము మ్యాట్రిక్ ఫైనలవరకు చదివి వుండుటవల్ల, బంట్రోతుల జీతముల కన్నా హెచ్చు జీతం లేకపోవటం తమకు అన్యాయముచేసినట్లేనని ప్రభుత్వముపై ఒత్తిడితెచ్చినారు. అందుపై ప్రభుత్వము వారు 28-8-60 న తెలిగి జి. వో. ఎమ్.ఎస్. నెం 1541 ([illegible])లో అటెండర్ల జీతము 30-1-45 నుండి 32-1-50 కి సవరించినారు. ఈ సవరించబడిన జీతముప్రకారము కొన్ని లోకల్ బోర్డులు (స్థానిక సంస్థలు) తమ అటెండర్లకు జీతములు చెల్లిస్తుండగా, కొన్ని మునిసిపాలిటీలలో (ఉదాహరణకు రాజమండ్రి మునిసిపాలిటీ)పనిచేయుచున్న అటెండర్లకు యీ సవరించబడిన జీతన నిర్ణయమును అమలు పరచుటలేదు.

ఇందుకుగల కారణమును గూర్చి ప్రశ్నించగా పై 'జి.వో.' తమకువర్తించదనీ అది రెవెన్యూ డిపార్టుమెంటు వారికే పరిమితమని తెలియచేసినారు. పై జి. వో. ప్రకారమే రెవెన్యూలోని అటెండర్లవలెనే కొన్ని స్థానిక సంస్థలలోని అటెండర్లు లబ్ధిని అనుభవిస్తున్నారు. అందుచేత ప్రభుత్వము వారు ఆ జి. వో. ప్రకారంగానీ, స్థానికసంస్థలకు వర్తించే వేరొక జి.వో ప్రకారంగానీ అటెండర్ల కొత్తజీతము అమలులో పెట్టవలసినదిగా ఆయా స్థానిక సంస్థలకు కోరవలసియున్నది.

ఇట్లు,
రాజన్న, రాజమండ్రి.

కుష్ఠురోగుల బెడద

ఆర్యా,

విజయవాడ మహాపట్టణంలో కుష్ఠురోగుల బెడద నానాటికి హెచ్చిపోతూ పట్టణప్రజలకు ఆ వ్యాధిని సంక్రమింపచేసే పరిస్థితం వచ్చినది. ప్రతినిత్యం ఈ కుష్ఠురోగులు అట్లు ఇట్లుగా బయలుదేరి బజార్లవెంట తిరుగుచుంటూ, వచ్చేపోయే మనుష్యులకు అడ్డంగా వెళ్ళి యాచిస్తూ బాధిస్తూ వున్నారు. ఇది విజయవాడ మునిసిపల్ హెల్త్ ఆఫీసరుగారుగాని హెల్త్ డిపార్టుమెంటు వారుగాని ఏమాత్రం గమనించినట్లు లేదు. ఈ కుష్ఠురోగులను ఈ విధముగా వదిలివేస్తే క్రమముగా పట్టణప్రజలకు ఆ వ్యాధి వ్యాపించి విజయవాడపట్టణం కుష్ఠురోగనిలయం అవుతుందేమోనని ప్రజలు భయాందోళన చెందుచున్నారు విజయవాడ మునిసిపల్ హెల్త్ ఆఫీసరు శ్రీ అజీజ్ [illegible]గారు దయయుంచి ఈ కుష్ఠురోగులను గురించి తగిన పథకము ఆలోచించి ఈ వ్యాధి ఇంకా ప్రజలకు వ్యాపించి నానా బీభత్సం కాకముందే ప్రజలను [illegible] పొందగలరని ఆశిస్తున్నాను.

ఇట్లు
యలమంచిలి అప్పారావు, విజయవాడ-1
[illegible] మండలకాంగ్రెసు

కానూరు కాల్వ మరమ్మతు

ఆర్యా,

పశ్చిమ గోదావరిజిల్లా, కానూరు కాల్వ త్రవ్వి సుమారు 8 ఏండ్లు అయినది. అప్పటినుండి దీని క్రింద నిడదవోలు, కలవచర్ల, మునిపల్లి, వేలువెన్ను, కానూరు, [illegible] మున్నగు గ్రామాల పొలాలు సాగులో ఉన్నవి. సుమారు 7, 8 వందల ఎకరాల వరకు ఉండును. ఈ భూములకు సకాలంలో నీరు అందక, [illegible] ఊడ్పులకు రైతులు నానాయాతనలకు గురి యగుచున్నారు. దీనికి కారణం యీ కాలువ మెరకలేసి, గండ్లుపడి ఉన్నవి. పి. డబ్ల్యు. డి. వారు కంట్రాక్టుకుయిచ్చి 8 సంవత్సరాలు అయినా యింతవరకూ గండ్లు పూడ్చుటగాని, మెరక తీయుట గాని జరగలేదు. ఈ విషయం అధికార్లతో చెప్పగా యిదిగో అదిగో అని కాలయాపన చేయుటయే గాని క్రియమాత్రం లేదు. ఇప్పుడు ఊడ్పుల తరుణం వచ్చినది.

పి. డబ్ల్యు. డి. మంత్రి దీనికి కారకులైన అధికార్లను హెచ్చరించి వెంటనే త్రవ్వకం ప్రారంభించేటట్లు చేస్తారని నమ్ముతున్నాము.

ఇట్లు.
బూరుగుపల్లి అప్పారావు,
వేలువెన్ను, రైతుసంఘం కార్యదర్శి.

◆◆◆

గమనిక

(ఆదివారం పత్రికలో వెలువడే కొన్ని శీర్షికలను ఈరోజుననే ప్రకటిస్తున్నాము. పాఠకులు గ్రహించగలరు. వి. సం)

◆◆◆

పేరుపాలెం గ్రామ బంజరును గోభూమిగా మార్చరాదు

ఆర్యా,

1961 ఏప్రియల్ 29 వ నరసాపురం తాలూకా మొగల్తూరు పంచాయితీ సమితిలో, పేరుపాలెం గ్రామం తాలూకు ఆర్. ఎస్. నెం. 1 లో గల 500 ఎకరముల బంజరు భూమిని పశు గ్రాసముకొరకు మినహాయించాలని పేరుపాలెం పంచాయితీబోర్డు అధ్యక్షుడును, మొగల్తూరు పంచాయితీ సమితి అధ్యక్షుడూ అయిన శ్రీ [illegible] మాలాస్వామిగారు తీర్మానము ప్రవేశపెట్టారు. ప్రతిపక్ష సభ్యులు శ్రీ పొలిశెట్టి శేషావతారంగారు దీనిని వ్యతిరేకిస్తూ పేరుపాలెం చాలా విశాలమయిన గ్రామమనీ, అక్కడ ప్రత్యేకించి పశుగ్రాసం కొరకు 500 ఎకరాల భూమిని కేటాయించటం సరైనదికాదనీ, ఆభూమిలో ఎకరైనా ఆక్రమణదారులున్నచో యిప్పుడు వారిని కళ్ళగొట్టడం ధర్మంకాదనీ చెప్పారు. అప్పుడు మాలాస్వామిగారి గ్రూపుకు చెందిన ఒక సభ్యుడు ఆ భూమి సేద్యమునకు పనికిరాదని [illegible] అనీ, ఆక్రమణదారులెవరూ లేరనీ, ఎవరూ దరఖాస్తులుకూడా పెట్టలేదనీ చెప్పారు. తీర్మానం ప్యాసైంది.

ఈ విషయము గురించి నేను స్వయముగా వెళ్ళి తెలుసుకొనగా ఈ 500 ఎకరముల భూమికోసం 200 మంది దరఖాస్తులు పెట్టుకొన్నారనీ, వీరిలో చాలమంది హరిజనులనీ తెలిసింది. వీరికి పట్టాలిచ్చేపనిని ఆటంకపరచటానికే ఈతీర్మానముద్దేశింపబడిందని స్పష్టం. పేరుపాలెం పంచాయతీలో కూడా యిలాంటి తీర్మానం చేశారట.

ఈ ఆటంకాలకు లొంగక సక్రమ పద్ధతిలో ప్రజలకు మేలు చేకూరే లాగున ఈ సమస్యను పరిష్కరించి దరఖాస్తు దారులకు న్యాయం కలిగించాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

కొత్తపల్లి వెంకటేశ్వరరావు
మొగల్తూరు కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, మొగల్తూరు.

చిత్రజగత్తు

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

కాలధర్మాన్నిబట్టి కొన్నిమాటలకు సువాసనలూ, దుర్వాసనలూ కలుగుతూండటం మనంచూస్తూనే ఉన్నాం. "బూర్జువా" అనేమాట గౌరవవాచకం కావటం మానేసి తిట్టుకింద పరిణమించింది. "విప్లవం" అనే మాటకు అనాదరణ పోయి గౌరవం వచ్చింది. మాటలు వాడుకలో అరుగుతాయి. అరుగుదలవల్ల కొన్ని మాటలు పదునెక్కి నిగనిగలాడితే, మరికొన్ని పలుకుబడి [illegible]. ఇది అస్వాభావికం కాదు.

నిజంగా స్వభావ విరుద్ధమైన సంగతేమిటంటే పరస్పరం ఏమీ సంబంధం లేని మాటలు సమానార్థకాలుగా చెలామణీ కావటం. సినిమారంగంలో అవాస్తవికతకూ, అసభ్యతకూ, భావదారిద్ర్యానికీ, [illegible]కీ "వినోదం" పర్యాయపదంగా పరిణమించింది. "ఇది కేవలం వినోదం ప్రధానంగా గల పిక్చరు"అని ప్రొడ్యూసరు చెప్పుకున్నాడంటే అందులో మనం ఏమీ ఆశించ నవసరం లేదన్నమాటే.

అదేవిధంగా ఇప్పుడు అంతర్జాతీయ రంగంలో అమెరికా ఏలికలు రెండు మాటలను పర్యాయపదాలుగా వాడుతున్నారు. అందులో ఒకటి స్వేచ్ఛ, రెండోది కమ్యూనిస్టువిరోధం. అమెరికా సేటో, సీటో, సెంటో మొదలైన కూటాలన్నిటినీ ఏర్పరచి, అడగని దేశానిదిపాపంగాయుద్ధసహాయం చేస్తూ డాలర్లను గుమ్మరిస్తూ, [illegible] లభించిన చోటనల్లా అగ్గిపెడుతూ, అంతర్జాతీయంగా అందరిచేతా నానా మాటలూ పడుతూ ఇంత కష్టం ఎందుకు చేస్తున్నదీ? కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టటానికని ఒక సమాధానం. స్వేచ్ఛను కాపాడటానికని మరొక సమాధానం. రెండూ ఒకటేనని నమ్మే "[illegible]" ప్రపంచంలో లక్షోపలక్షలున్నట్టు కనబడుతుంది.

ఈ రెండూ ఒకటికావు. ఈ సంగతి తటస్థ దేశాలలో వాళ్ళకు స్పష్టంగా తెలియటంమంచిది. చేతనైతే కమ్యూనిజమును నిరోధించు, లేదా స్వేచ్ఛను కాపాడు; రెండూ ఒకేసారి చెయ్యలేవు. ఈ సంగతి "స్వతంత్ర" దేశాల వాళ్ళు తామై స్పష్టం చేస్తున్నారు. అమెరికా గడచినపుష్కర కాలంలోనూ చేసిన కృషి ఫలితంగా కమ్యూనిజం విస్తరించింది. స్వేచ్ఛ సన్నగిల్లింది.

అమెరికా ఆదరణ పొంది "స్వేచ్ఛ"ను కాపాడటంలో తోడ్పడుతూ డాలర్లు భోంచేస్తున్నవాళ్ళనూ, [illegible] చెప్పబడినవాళ్ళనూ ఒక లైనులో నిలబెట్టితే "స్వేచ్ఛ" యొక్క స్వరూపం బయటపడుతుంది. చాంగ్ కై షేక్, సింగ్మన్‌రీ, న్గో దిన్ దియమ్, ఫ్రాంకో, పా లా వా కే.... అందుకే ఒకప్పుడు అడ్లాయి స్టీవెన్సన్ "మనవాళ్ళు స్వేచ్ఛ స్వేచ్ఛ అంటూ నియంతలను వాటేసుకుంటున్నారు"అని ఎత్తిపొడిచాడు.

స్టీవెన్సన్ నాయకవర్గంలో చేరిన తరువాత కూడా పరిస్థితిలో ఏమీ మార్పు లేదు. ఇటీవల మనదేశానికి వచ్చి ఎద్దుబళ్ళలో వెళ్లటం మొదలైన కసరత్తులు చేసిన లిండన్ జాన్సన్ (అమెరికా ఉపాధ్యక్షుడు) "స్వతంత్ర" ఆసియా నాయకులైన చాంగ్ కై షేక్, దియమ్ ప్రభృతులకు షేక్‌హాండ్ ఇచ్చి వారికి అభయంకూడా ఇచ్చాడు.

ఇదే సమయంలో, "స్వేచ్ఛ"కు రెండోపట్టు కొమ్మ అయిన బ్రిటిష్ ప్రభుత్వం తనపక్షాన, విదేశీయ మంత్రులైన బట్లర్, లార్డ్ హోమ్‌లను పర్యటనకు పంపింది. బట్లర్ స్పెయిన్ వెళ్ళి ఫ్రాంకో నియంత ఆతిథ్యం పుచ్చుకుని, స్పెయిన్ పశ్చిమ రాజ్యాలతో చేరి ఉండటం జరక్కపోవటం శోచనీయమన్నాడు. బ్రిటిష్ పత్రికలు గోలపెట్టాయి. అయినా లార్డ్ హోమ్, సేటో వ్యవహారాల ఉపమంత్రితో సహా స్పెయినుకు ప్రయాణమయాడు.

స్పెయిను సేటోలో చేరే లక్షణాలకు తక్కువేమీ లేదు. అహింసా సిద్ధాంతాన్ని తుపాకులతో అమలు జరిపితే ఎట్లాఉంటుందో సాలాజార్, ఫ్రాంకోలతో స్వేచ్ఛను కాపాడటం అట్లా ఉంటుంది.

అసలు సంగతేమంటే "స్వేచ్ఛ" వలస విధానానికి పర్యాయపదంగా వాడుకఅవుతున్నది. వైరం వలస విధానానికీ కమ్యూనిజమునకూ మధ్య ఉన్నమాట నిజమే.

ఈవైరం చైనా అంతర్యుద్ధంలోనూ, కొరియా, ఇండోచైనా, వియత్నాం, కాంగో మొదలైన ప్రాంతాలలోనూ విచిత్ర నినాదాలు లేవదీసింది. పోరాటాలు జరిగినది వలసవిధానాలకూ, ప్రజాశక్తులకూ, మధ్య. స్వేచ్ఛఅన్నది ప్రజలపక్షాన ఉంటుంది. వలసవిధానం తన శత్రువైన కమ్యూనిజమునే అంతటా చూస్తూవుంటుంది. అందుచేత ఇంపీరియలిస్టులు స్వేచ్ఛాకాముకు లందరికీ కమ్యూనిస్టులని ముద్రవేశారు.

తాము పోరాడుతున్నది "స్వేచ్ఛ" కోసం అని చెబితే ప్రజలు కొందరైనా మోసపోతారని వారి ఆశ. కాని కమ్యూనిస్టు వ్యతిరేకత "స్వేచ్ఛ"ను పెంచటం మచ్చుకైనా ఎక్కడా కనిపించటంలేదు. అమెరికాలో కమ్యూనిజం చేట ఫలితంగా పౌర హక్కులు కుడిచిపెట్టుకు పోతున్నాయి. కమ్యూనిజంలో విశ్వాసం గలవారు విదేశీ ఏజెంటులని ప్రకటించుకోవాలనీ, కమ్యూనిస్టు పత్రికలు "ప్రచారం"అని ప్రకటించుకోవాలని అమెరికాలో శాసనం ఉన్నది. ఈ శాసనాన్ని అక్కడి సుప్రీం కోర్టుకూడా ఆమోదించింది.

ఈ అంతర్జాతీయ భాషాసంకరం ఫలితం ఏమిటంటే నిజమైన స్వేచ్ఛాకాముకులూ కమ్యూనిజమును ఆదరణలో చూడటమూ, దుష్టులూ, దుర్మార్గులూ, దుర్భాషకులూ, స్వార్థపరులూ, దుండగీళ్లూ డాలర్లు భోంచేసి దేశద్రోహాల పాత్ర నిర్వహించడమూ జరుగుతున్నది.

నారాయణపురం ఆనకట్టకు ప్రమాదం?

నిపుణులచే పరిశీలింపజేయాలని మంత్రి శ్రీ అల్లూరికి రైతు ప్రతినిధుల వినతి

శ్రీకాకుళం, జూన్ 15

శ్రీకాకుళంజిల్లా నారాయణపురం ఆనకట్టపునాదిలోని లోపంవల్ల ఆనకట్ట భద్రతను గురించి నిపుణుల పరిశీలన జరిపించాలనిలని పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారికి జిల్లా రైతు, యువజన సంఘాల నాయకులు విన్నవించారు.

నారాయణపురం ఆనకట్టకుడికాలువ నీటిని సక్రమంగా సప్లై చేసేట్టు చూసేచుట్, ఆయకట్టు ప్రాంతంలోని సుమారు 80 గ్రామాలనుండి మహజరులు తీసికొని రైతు, యువజన సంఘాల నాయకులు, శ్రీయుతులు భోగిరెడ్డి సాంబమూర్తి, తవిటి నాయుడు, బొడ్డేపల్లి సీతారామ నాయుడు, పంచాది కృష్ణమూర్తి, చాదరి వేంకటేశ్వరరావు, డి. కృష్ణమూర్తి గార్లు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు యిక్కడకు వచ్చిన సందర్భంలో కలుసుకున్నారు. మంత్రికి సమర్పించిన మహజరులో వారిలా తెల్పారు.

"నారాయణపురం ఆనకట్టకు కుడి కాలువ హెడ్ స్లూయిస్ కు పునాదిలో రంధ్రములు పడిన కారణంగా మార్చిలో నీరు విడిచిపెడతామన్నవారు [illegible] విడిచిపెట్టలేదు. ఇంతేగాకుండా ఆనకట్ట భవిష్యత్తుకై యిక్కడి ప్రజలకు భయం ఏర్పడింది. ఆనకట్టపునాదిసక్రమంగా లేని కారణంగానే యిట్టి రంధ్రములు ఏర్పడ్డాయని ఆ ప్రాంత ప్రజలే గాకుండా ఇక్కడి ఉద్యోగులుకూడా చెబుతున్నారు. [illegible] కొట్టుకపోయి [illegible] యీ అనుమానానికి బలం చేకూర్చుతున్నాయి. అందుచేత తక్షణమే యీ ఆనకట్టను గురించి నిపుణులచే దర్యాప్తు చేయించి ప్రజల భయాన్ని పోగొట్టవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాం."

విషయాలన్నీ శ్రద్ధగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని మంత్రి హామీనిచ్చారు.

ఆనకట్టు కుడికాల్వ నీటిని తక్షణమే విడిచిపెట్టాలి

శ్రీకాకుళం, జూన్ 15

నారాయణపురం ఆనకట్ట కుడి కాల్వకు నీటిని తక్షణమే విడిచిపెట్టాలని శ్రీకాకుళం జిల్లా షేర్ మహమ్మద్ పురం బ్లాకు యువజన మహాసభ ప్రభుత్వాన్ని అర్థించింది.

ఈ మహాసభ 600 మంది ప్రతినిధులతో షేర్ మహమ్మద్ పురంలో జూన్ 7న జరిగింది. సభను జిల్లాసంఘ కార్యదర్శి శ్రీ పంచాది కృష్ణమూర్తి గారు ప్రారంభించారు. సంఘ కార్యకలాపాలను శ్రీ చాదరి వేంకటేశ్వరరావు గారు వివరించారు.

అధ్యక్షులుగా శ్రీ పైడి రాజారావు, ఉపాధ్యక్షులుగా శ్రీ దువ్వూరి స్వామిబాబు, శ్రీ కూన నరసింహాప్పడు, కార్యదర్శిగా శ్రీ డి. గోవిందరావు, సహాయ కార్యదర్శిగా శ్రీ పూజారి పాపినాయుడుగార్లు మొత్తం 11మంది గల కార్యవర్గం ఎన్నికయింది.

రాత్రి బహిరంగసభ జరిగింది. సభలో శ్రీ పంచాది కృష్ణమూర్తి, శ్రీ పప్పుల అప్పారావు, శ్రీ బి. యన్. ప్రసాద్ గార్లు ఉపన్యసించారు. సభకు శ్రీ చాదరి వేంకటేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు.

అనంతరం బొడ్డేపల్లి పేట యువజన కళాసమితివారిచే "సీతారామరాజు" నాటకం, శ్రీ పూజారి పాపినాయుడు గారిచే ఏకపాత్రాభినయం జరిగాయి.

రామచంద్రపురంలో త్యాగరాజోత్సవం

రామచంద్రపురం, జూన్ 14

రామచంద్రపురంలో జూన్ 3 నుండి 7 వ తేదీవరకు త్యాగరాజోత్సవములు శ్రీమాన్ పురిశెట్టి లక్ష్మణాచార్యులుగారి ఆధ్వర్యమున జరిగినవి. సభకు శ్రీ గాదేపల్లి సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు. శ్రీ పన్నాల వెంకటాద్రిభట్టశర్మగారు సభను ప్రారంభించగా శ్రీమతి ఎ. వి. ఆర్. కృష్ణవేణమ్మ గారు త్యాగరాజస్తుతి చేశారు.

ఉత్సవ కార్యక్రమములలో శ్రీ మల్లాది శ్రీరామమూర్తి, కుమారి టి. వి. శ్రీలక్ష్మి, కుమారి కొమ్మం కమలారత్నం, కుమారి [illegible]దేవి, శ్రీమతి [illegible] గుప్త గారలు గాత్రము సందు, శ్రీ మహేంద్రవాడ కామేశ్వరరావు, శ్రీ కంభంపాటి లక్ష్మీనారాయణశాస్త్రి గారలు ఫిడేల్ లోను, శ్రీ [illegible] వేంగిరిరావు, శ్రీ సూరపల్లి తాతారావు గారలు మృదంగంవందు, శ్రీ ముమ్మిడి వరపు కోటయ్యగారు కంజీరాలోనూ పాల్గొన్నారు. కర్ణాటక సంగీత పోటీలలో ఉత్తీర్ణులయిన బాలబాలికలకు శ్రీ దువ్వూరి ప్రభాకరమూర్తిగారు బహుమతులిచ్చారు. శ్రీ ఓ.వి.కె కె. ఆచారిగారు వందన సమర్పణ చేశారు.

హైవేస్ శాఖ కంట్రాక్టర్ల ఒప్పందం

హైదరాబాద్, జూన్ 15

ఒంగోలు హైవేసు డివిజను (ఒంగోలు, బాపట్ల, వినుకొండ, నర్సరావుపేట, పల్నాడు తాలూకాలు)లోని కంట్రాక్టర్లంతా సంఘమేర్పరచుకొని 20 లక్షల రూపాయల ఖరీదు చేసే రోడ్లపనులకు ఇటీవల టెండర్లు దాఖలు చేయ నిరాకరించి [illegible] ఫలితంగా వారు హైవేస్ డిపార్టుమెంటుతో రాజీపడి ఒడంబడిక కుదుర్చుకొన్నారు.

ఈ సందర్భంగా జరిగిన రాజీ సంప్రదింపులలో కంట్రాక్టర్ల సంఘం అధ్యక్షులు శ్రీ టి వెంకయ్య, కార్యదర్శి శ్రీ పద్మనాభయ్య, పార్లమెంటు సభ్యులు శ్రీ కొండా నారపరెడ్డి, హైవేస్ సూపరింటెండింగు ఇంజనీరు (కెవ సర్కిల్ ఏలూరు) శ్రీ నందూరి శేషగిరిరావుతో సంప్రదింపులు జరిపారు. ఇందులో ఈ క్రింది నిర్ణయాలను తీసుకొన్నారు:

1. ఆయా పనులకు అవసరమయ్యే సిమెంటు, తారు, తదితర సామాగ్రి విలువను యిదివరకులాగా గాక, వర్కు మొత్తంనుండి తొలగించటం, (2) ఆయా పనుల కవసరమయ్యే తారు, సిమెంటు పైవిధంగా తొలగించిన తర్వాత హైవేస్ డిపార్టుమెంటే వాటిని సరఫరా చేయటం. (3) ఒంగోలు హైవేస్ డివిజనులో డిపార్టుమెంటుకు, కంట్రాక్టర్లకు మధ్య జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో జరగటం, (4) సకాలంలో కనుక కంట్రాక్టర్లు పనులు పూర్తిచేసిన ఎడల కంట్రాక్టర్లపై విధించబడే జరిమానాలు సానుభూతితో ఆలోచించటం.

జెకోస్లొవేకియాలో ఉన్నత జీవిత ప్రమాణం

మద్రాసు మేయరు శ్రీ మునుస్వామి ప్రశంస

ప్రాగ్, జూన్ 8

"జెకోస్లొవేకియాలోని ఉన్నతజీవిత ప్రమాణము, విద్య, ఆరోగ్య విషయాలలో తీసుకొంటున్న ప్రత్యేక శ్రద్ధ నన్ను ఎక్కువగా ఆకర్షించాయి" అని మద్రాసు మేయరు శ్రీ వరదప్ప మునుస్వామిగారు ప్రాగ్ నుండి బెర్లిను వెళ్తూ చెప్పారు. డిప్యూటీ మేయరు శ్రీ టి. వి. రావుగారుకూడా వీరి వెంట ఉన్నారు.

వీరిద్దరూ జెకోస్లొవేకియాలో వారంరోజులపాటు ఉన్నారు. ఈ కాలంలో జెకోస్లొవేకియాలోని అనేక పట్టణాలను సందర్శించి, ప్రాగ్ లోని స్థానిక సంస్థ కార్యకలాపాలను విపులంగా పరిశీలించినారు.

గృహ నిర్మాణ పథకాలను గురించి, యంత్రాలతో తయారుచేసే వివిధ భవన నిర్మాణపరికరాల గురించి వివరాలను తెలుసుకున్నారు.

వారు ఇంకా యిలా చెప్పారు: జెకోస్లొవేకియాలోనూ, యితరసోషలిస్టు దేశాలలోనూ ప్రజలు సుఖదాయకంగా లేరని పశ్చిమదేశాలవారు చేస్తున్న ప్రచారంలో యదార్థంలేదనీ, దానికి భిన్నమైన విషయాలను ఇక్కడ పట్టణాలలోనూ, గ్రామాలలోనూ పరిశ్రమలలోనూ చూచామనీ పెట్టుబడిదారీ ఆర్థికవిధానం కంటే, సోషలిస్టు ప్రణాళికాబద్ధ జాతీయ ఆర్థిక విధానం ఎంతో అనుకూలంగాఉంది. జీవితావసర వస్తువుల ధరలు తక్కువగా ఉన్నవి. శాంతిపోరాటంలో జెకోస్లొవేకియా భారతదేశం ప్రజలు ఐక్యంగా ఉన్నారు."

గోపాలన్ కోర్కెలను ఆమోదించండి

అద్దంకి, జూన్ 15

శ్రీ ఎ. కె. గోపాలన్ గారు నిరాహారవ్రతమును విరమించునట్లు వారి కోర్కెల నామోదించి సహాయపడవలసిందిగా [illegible] మంత్రికి అద్దంకి ప్రజలు 14న ఒక తంతి నిచ్చారు.

నేటి సోవియట్ సాహిత్యం

రచయిత శైలి విభిన్నంగా ఉంటుంది. 'డాన్ నదీ ప్రశాంత ప్రవాహం', 'బీళ్ళు దున్నారు', 'మానవుడి పాట్లు' మొదలైన నవలలను రచించిన మైకేల్ షోలొఖోవ్ శైలి ఉదాత్తమైనది. ఆయన శైలి రష్యన్ శాస్త్రీయ సంప్రదాయాలను పుణికి పుచ్చుకున్నది. చరిత్రాత్మక ఘటనల చిత్రణలో ఆయనది అందెవేసిన చెయ్యి. విప్లవ కాల సంఘటనలు, సోషలిస్టు పునర్నిర్మాణకాలపు పల్లెపట్టుల జీవితం, దేశభక్తిపూరిత మహాయుద్ధం మొదలైనవి ఆయన అభిమాన రచనాసామాగ్రి. సాంఘిక, రాజకీయ, మానసిక సంఘర్షణలను విశ్లేషించి చెప్పటంలో, దృశ్యాత్మక వర్ణనలలో ఆయన కాయనే సాటి.

అట్లాగే త్వార్డోవ్‌స్కీ కవితలు. "మురావియా దేశం", "వాసిలీ తెర్కిన్", "దూరానికావలి ప్రదేశం" మొదలైన అలెగ్జాండర్ త్వార్డోవ్‌స్కీ కావ్యాలు విశిష్టమైనవి. ఆయన "శతాంగకవి"గా పేరొన్నికగన్నారు. కానీ ఆయనకవితా వాహిని ప్రవహించని జీవిత క్షేత్రమంటూ లేదు. ప్రజలయొక్క ఆత్మిక ప్రపంచాన్ని ఆయన శబ్దాలతో చిత్రీకరించరు. కార్మిక, కర్షకుల, మేధావుల భావాలను ఆయన ప్రతిబింబింప చేశారు. మన కాలపు సాంఘిక సమస్యలను "దూరానికావలి ప్రదేశం" అన్న దాంట్లో ఆయన గుచ్చెత్తారు. అనేక ఉజ్వల సమస్యలను ప్రతిభావంతంగా ఆయన చిత్రించగలరు.

ముందర పేర్కొన్న ఆ పెద్దరచయితల కృతులేకాదు; ఇప్పుడు ప్రాముఖ్యాన్ని పొందుతున్న గ్రంథాలనేకం ఉన్నాయి. "సైబీరియా ప్రజలు" అన్న గిరోర్గి మార్కోవ్ నవలలో, సైబీరియా ప్రజలు, ఆ ప్రాంతపు సహజ సంపదలు, ఆ ప్రజల లౌకిక జ్ఞానమూ, సాహసమూ, అక్కడ జరుగుతున్న పరిశోధనాత్మక కృషి యావత్తూ ప్రత్యక్షమవుతున్నది. కాన్‌స్టాంటిన్ సిమొనోవ్ నవల "సజీవులు, మృతజీవులు" అన్నది యుద్ధకాలపు తొలి ఘటనలను స్ఫురణకు తెస్తుంది. ఫాసిస్టు దండులను ప్రజలు ఎట్లా ఎదుర్కొన్నదీ, ఆ ప్రజల అపురూప సాహసం, ఆ ప్రజలు సాధించిన ఘనవిజయాలను చిత్రిస్తున్నది "బలుయేవ్ పరిచయం" అన్న వదిం కొజెవ్నికోవ్ నవలలో గ్యాస్ పైపులను వేసే కార్మికుల జీవితం కళ్ళకు కట్టినట్టుంది. చెంగిజ్ ఐత్మతోవ్ రచించిన "జమీలా," ఒక యువతి జీవితానికి, కిర్గిజ్ యువ మహిళ మున్నోదయానికి పతాక చిహ్నంగా వున్నది. వాసిలీ అక్సియోవ్ "సహచరులు" అన్న నవల విద్యార్థి జీవితాన్ని ప్రతిబింబిస్తున్నది. వెరా పనోవా రచించిన "శ్వేతరాత్రులకు వీడ్కోలు" అన్న నాటకం యువకుల జీవితాన్ని, ప్రేమ, పరస్పర బాధ్యతలను కళ్లకు కడుతున్నది

సాహితీ విమర్శకుడు విక్టర్ పాన్కోవ్

సోవియట్ సాహిత్యకారులు ఎట్లా ఉన్నదీ పై రచనలనుబట్టి కొంత ఊహించుకోవచ్చు. రచయిత జీవిత దృక్పథం ఏమిటి? ఆ రచయిత ఏ యే కళాత్మక సాధనలను, ప్రక్రియలను తన భావ వ్యక్తీకరణాకి వినియోగించు కొంటున్నాడు. అన్న దానినిబట్టి ఆ రచయిత ఏ కోవకు చెందినవాడో స్పష్టపడుతుంది. సోవియట్ రచయితలు సోషలిస్టు వాస్తవికరీతికి చెందినవారు. చారిత్రక సత్యాన్ని, విప్లవాత్మకంగా వస్తున్న పరిణామాలను సమన్వయించుకొని రచయిత వాటికి కళా చక్కటి రూపాన్నివ్వకలసిన అవశ్యకత ఈనాడు ఎంతగానో ఉన్నది.

చారిత్రక ప్రత్యక్ష సత్యం, జీవితం అన్నది జరుగుతున్న దానిని మాటలతో చిత్రించటంతో సరిపోదు. వివిధ వ్యక్తుల జీవితాలలో, సాంఘిక జీవితంలో వస్తున్న పరిణామాలను [illegible] రచయిత పసికట్టి వాటికి అక్షరరూపం, కళాస్వరూపం రచయిత యివ్వగలగాలి. విప్లవాత్మక జీవిత పరిణామాలను చిత్రించను దూరదృష్టి ఉండాలి. భవిష్యత్తును నేటి మన జీవితపు అభివృద్ధిగా మేము పరిగణిస్తాము సామ్యవాద వ్యవస్థనుండి కమ్యూనిస్టు సమాజానికి వేసే ముందడుగే అది. భవిష్యత్తును నిర్లక్ష్యంచేస్తే వర్తమానం అర్థంకాదు. అప్పుడు రచయిత చెదురు చెదురుగా కొన్ని సంఘటనలు చిత్రించినట్టే అవుతుంది. రచన ఛాయా చిత్రంలా, మూక ప్రతిమలా తయారవుతుంది. ఉన్నదున్నట్టు వర్ణించటంలో సమగ్రత, రచనకు జీవం రాదు. కళ ప్రజలకు మార్గదర్శకంగా ఉండాలి. ప్రజలకు ఒక ధ్యేయాన్ని మనస్సుకు నచ్చేటట్టుగా చూపగల ఉదాత్తమైన కృషికి ప్రజల రచన ఒక ఉద్దేశం కావాలి.

ఈ నూతన రచనావిధానం, సోషలిస్టు వాస్తవికరీతి పెంపొందను, సుప్రసిద్ధ సోవియట్ రచయిత మాక్సిం గోర్కీ మహత్తరంగా తోడ్పడ్డాడు. సోషలిస్టు వాస్తవికత "గతకాలపు దుష్టవారసత్వాన్ని తుడిచిపెట్టి, ఆ అవశేషాలను నిర్మూలించి, బలహీన పరిచే ప్రతిదానిని నిశ్చేష్టంచేసి, జీవితం పట్ల ఒక విప్లవాత్మక, ప్రగతిశీలక, సృజనాత్మక దృక్పథాన్ని కల్పిస్తుంది" అని ఆయన వర్ణించారు.

సోవియట్ సాహిత్యం, ప్రజాభ్యున్నతి కోసం, సకల మానవాళికి శ్రేయస్సుగూర్చగల సమర్థుడైన వ్యక్తిని, ఒక నూతన మానవుణ్ణి సృష్టించటం కోసం సకలవిధాలా ప్రయత్నిస్తున్నది. మానవుణ్ణి ఉన్నతస్థాయికి కొనిపోవటానికి ఒక పెద్ద పోరాటం కొనసాగించబడుతున్నది. ఇప్పటికే ఎంతో కృషి జరిగినా, ముందు జరగవలసినదే అధికాధికంగా ఉన్నది. సామ్యవాద వాస్తవికత ప్రధానంగా మనిషి నిర్ధేయంగా పెట్టుకొన్నది. మానవ మేథస్సు, భావనా జగత్తు, మానవుడి ఆర్థిక, కళాత్మక లక్ష్యాలకు యిది ప్రాధాన్యం యిస్తున్నది. జీవితపు వివిధ భాగాలైన వ్యక్తుల్ని, సమగ్రంగా అర్థంచేసుకొనటానికి యీ దృక్పథం విలక్షణ స్థానాన్ని యిస్తున్నది ధైర్యసాహసాలను ప్రదర్శిస్తూ, తమ నిరంతర కృషిద్వారా మహత్తర సృజనాత్మక కార్యాలను, కళాత్మక, నిర్మాణాత్మక విజయాలను సాధిస్తున్న వ్యక్తులు యీ రీతి రచనలకు నాయక భూమికలవుతారు ప్రజలలోనుంచివచ్చే యీ అపూర్వ వ్యక్తులు, ప్రజలతో వారికున్న సన్నిహిత సంబంధాలు, ఒక జాతికి మహత్తర శక్తులైన యీ వ్యక్తులు యీ రచనలలో సర్వాంగసుందరంగా ఉదాత్తంగా చిత్రించబడతారు.

వస్తువులలోనే కాదు నేటి సోవియట్ రచయితలు, భావవ్యక్తీకరణలో, తమ కళాత్మక ప్రక్రియలలో వినూత్నతను, విశిష్టతను, విపులతను, వైవిధ్యాన్ని, శైలిలో నవ్యతను ప్రస్ఫుటంగా ప్రతిబింబింపచేస్తున్నారు.

సోవియట్ జీవితంలాగే, సోవియట్ సాహిత్యం కొత్త తెన్నులు తొక్కుతూ ధృవతారలా వెలుగొందుతున్నది.

[illegible] దేశాలలో [illegible] సాంకేతిక శిక్షణా సమస్యపై సదస్సు ప్రారంభమైందని వార్త.

కాల్వల్లో నీరు వదలనందున మాగాణి రైతుల ఆందోళన

యలమర్రు, జూన్ 15

జూన్ 1వ తేదీకి కాల్వలకు నీరు వదలగలమనియున్నా యిప్పటివరకూ నీరు వదలలేదు. ఫలితంగా తెనాలితాలూకా, బాపట్ల తాలూకా, రేపల్లె తాలూకాలలో కొంతభాగము రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. గ్రామాలలో ఎచ్చటా చెరువులలో నీరులేదు. ప్రస్తుతం వీడుతున్న పెద కాల్వలకు బావులలోకూడా నీరులేదు. జూన్ 10న నీరువదలుతారని పత్రికలలో వచ్చిన వార్తలతో రైతులు కొంత పూరట చెందిరికాని యింతవరకూ నీరువదలని కారణంగా మునుముపోసిన [illegible] ఎండిపోయినవని ఆందోళన పడుచున్నారు. పైగా. యీ నెల 20వ తేదీవరకూ నీరురాదని వార్తలు తెలుపుచున్నందున [illegible] ఆగస్టు నెలవరకు మిగిలియుండునని రైతులు భయపడుచున్నారు.

కాన వెంటనే ప్రభుత్వం [illegible] అన్ని కాల్వలకుపూర్తిగానీరు సప్లయి చేయునట్లు క్రింది అధికార్లకు వుత్తరువులు యివ్వవలెనని కోరుతూ గుంటూరుజిల్లా రైతుసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ వల్లంపాటి కోటయ్యగారు ఒక ప్రకటన చేశారు

అల్లాపురంలో కమ్యూనిస్టు బహిరంగ సభ

కన్నవరం, జూన్ 16

కన్నవరం బ్లాక్ అల్లాపురం గ్రామంలో మొన్నరాత్రి కమ్యూనిస్టు పార్టీ బహిరంగ సభ జరిగింది. బ్లాక్ కమ్యూనిస్టు కమిటీ సెక్రటరియేట్ సభ్యులు శ్రీ గొంది వెంకటేశ్వరరావు గారు అధ్యక్షత వహించారు,

కన్నవరం పంచాయతీ అధ్యక్షులు శ్రీ కాట్రగడ్డ పెదవెంకట్రాయుడు గారు పంచాయతీ సమితి కార్యకలాపాలను గురించి ప్రజలకు వివరించారు

తరువాత శాసనసభ్యులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, నదీజలాల సమస్యలపై ప్రసంగించారు.

బుద్ధవరం పంచాయతీ ఆదాయవ్యయాలను, శ్రీ గొంది వెంకటేశ్వరరావుగారు అల్లాపురం పంచాయతీ ఆదాయవ్యయాలను దాని అధ్యక్షుడు శ్రీ యన్. సీతారామయ్య గారు చదివారు.

తరువాత శ్రీ కోనూరు పున్నయ్య గారు [illegible] చెప్పారు.

పులిపాటి వెంకటేశ్వర్లు షష్టిపూర్తి సన్మానాలు

తెనాలి, జూన్ 15

తెలుగు రంగస్థల నటుడు, సినీ నటుడు శ్రీ పులిపాటి వెంకటేశ్వర్లు గారి షష్టిపూర్తి (జూలై 1) సన్మాన కార్యక్రమము ఘనంగా జరుగుచున్నది. షష్టిపూర్తి సన్మాన సందర్భమున కళాశోభానము, సువర్ణ కంకణ ప్రధానము, దుశ్శాలువలు, నగదు సమర్పించి సత్కారము, శోభాయమానముగ చేయ ప్రయత్నములు జరుగుచున్నవి. కావున తెలుగు ప్రజలు, కళాభిమానులు యీ సన్మాన కార్యక్రమమును ప్రోత్సహించి తోడు పడవలెనని సన్మానసంఘంవారు కోరుతున్నారు.

వివరం తెలిపినా విచారించని 'మద్య నిషేధం' కేసులు

ఎర్రముక్కాం, జూన్ 14

శ్రీకాకుళం జిల్లా సోంపేట తాలూకా ఎర్రముక్కాంలో ఒక ప్రముఖవ్యక్తి సారాయి ఉత్పత్తి కేంద్రాన్ని నిర్వహిస్తున్నాడనీ, ఇందువల్ల గ్రామంలో కొట్లాటలు, దొంగతనాలు మితిమీరాయని వివరాలు తెలుపుతూ ఒడబడ్డీకులస్తులు కొందరు స్థానిక ప్రొహిబిషన్ సబ్ యిన్‌స్పెక్టర్ కు రెండుసార్లు రిపోర్టు యిచ్చుకున్నారు. అయినా ఎటువంటి విచారణకూడా జరగలేదు.

విజయవాడ విశేషాలు

'నదీజలాల దినం': నగరంలో కార్యక్రమం

విజయవాడ, జూన్ 16

అఖిలపక్ష కార్యాచరణసంఘ తీర్మానానుసారం, విజయవాడలో జూన్ 25 న "నదీజలాలదినం" నాటి కార్యక్రమం నిర్ణయించుటకు నిన్న సాయంత్రం ఛాంబర్ ఆఫ్ కామర్సు కార్యాలయంలో వివిధ రాజకీయ పక్షాల ప్రముఖుల సమావేశం జరిగింది.

అఖిలపక్ష సమాజ కన్వీనర్ డా॥ ప్రకాశచంద్రశతపథిగారు "నదీజలాల దిన" కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ అంతటా మహోత్సాహంగా జరగనున్నదని తెలిపి, వివిధ ప్రాంతాల నుండి తమకు చేరిన సమాచారాన్ని నివేదించారు

జూన్ 25న సాయంత్రం శ్రీ రామమోహన గ్రంథాలయంలో బహిరంగసభ జరుపుటకు సాయంత్రం గం 3-30 కు కృష్ణాబ్యారేజి నుండి ఊరేగింపుగా బయలుదేరి, 5-30 గంటలకు రామమోహన గ్రంథాలయంలో బహిరంగ సభకు చేరుకునేటట్లు నిర్ణయించారు.

ఈ ఊరేగింపునకు ప్రజ లెల్లరూ పాల్గొనగోరుచూ విజ్ఞప్తి చేశారు పార్లమెంటు సభ్యులను, శాసనసభ్యులను, అన్ని రాజకీయపక్షాల ప్రముఖులను ఉపన్యాసకులుగా ఆహ్వానించ నిర్ణయించారు.

* * *

విజయవాడ [illegible]రోడ్డులోని ఓరియంటల్ కళాశాల (సంస్కృత విద్యాలయం) వేసవి సెలవుల అనంతరం జూన్ 26న తెరువబడుతుంది. భాషా ప్రవీణ పరీక్షకు తెలుగు, హిందీలలో శిక్షణ యివ్వబడుతుంది.

ప్రదేశ్ కమ్యూనిస్టు మహాసభ సంస్కృతి ప్రదర్శనలు

విశిష్టమైనవని ప్రేక్షకుల ప్రశంసలు

రాజమండ్రి, జూన్ 15

ఆంధ్రప్రదేశ్ 9వ కమ్యూనిస్టుపార్టీ మహాసభల సందర్భంగా 7వ తేదీనుండి 11వ తేదీ వరకూ జరిగిన సంస్కృతి ప్రదర్శనలు విశిష్టమైనవిగా ప్రేక్షకుల, కళాకారుల ప్రశంసలు పొందుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్ 9వ కమ్యూనిస్టు మహాసభల సందర్భంలో నాలుగు నాటకాలూ, ఒక నాటిక ప్రదర్శించబడ్డాయి. ఇందులో 10వ తేదీన ప్రదర్శింపబడిన "రక్తకన్నీరు" నాటకం గురించి వేరే చెప్పనక్కరలేదు.

7వ తేదీన ఒంగోలు ప్రజానాట్య మండలివారిచే శ్రీ పడాల రచించిన "అల్లూరి సీతారామరాజు పితూరీ", నాటకం ప్రదర్శించబడింది. దీనిని ప్రజలెంతో [illegible] మెచ్చుకున్నారు. దీనికి దర్శకత్వం వహించింది జి. వరలక్ష్మి సోదరులు శ్రీ కృష్ణమూర్తిగారు ఈ నాటకాన్ని తయారుచేయటానికి అప్పయ్యశాస్త్రిగారు (మల్లుదొర పాత్రధారి) తన సొంతడబ్బు ఆరువేల రూపాయలు పెట్టుబడి పెట్టారు. నాటకం చూసిన ప్రతివారూ ఆ పెట్టుబడి వృధాకాలేదని భావించారు.

సీతారామరాజు పాత్రలో శ్రీ [illegible] (మదరాసు - సినీ నటుడు) ప్రేక్షకులను ఉర్రూతలూగించి రెండు పార్టుల్లా తన డైలాగ్సుకు కరతాళధ్వనులు మిన్నుముట్టేలా చేసుకున్నారు.

తరువాత 8వ తేదీన పెద్దాపురం రాఘవ ఆర్టు థియేటరువారు "[illegible]" నాటకం ప్రదర్శించారు.

9 వ తేదీన ప్రదర్శించిన [illegible] వారి "కప్పలు" నాటకం బాగుంది. ఇందులో శ్రీపతి పాత్ర శ్రీ ముండా సుబ్బిరెడ్డి, శ్రీపతి భార్య పాత్ర [illegible] చాలా చక్కగా నటించారు.

11వ తేదీన విజయవాడ ప్రజానాట్య మండలివారి "నిజరూపాలు" నాటిక (రచన, దర్శకత్వం శ్రీ మాచిరాజు)చాలా బాగుంది. శ్రీ కోనూరి పున్నయ్యగారి హాస్యాభినయాన్ని అంతా మెచ్చుకున్నారు. [illegible] పరమార్థంగాగల కాంగ్రెసు పెద్దదార్ల నిజస్వరూపమే యీ నిజరూపాలు. [illegible] శ్రీ పడాల రామారావుగారు మాచిరాజుని పుష్పమాలాలంకృతులనుచేసి, వారికళాసేవ నెంతో కొనియాడారు.

నాటకాలూ, నాటికలూగాక మూడు బుర్రకథలు ఇందులో చెప్పబడ్డాయి. పసలపూడి జూనియర్ నాజర్ దళం [illegible] సరిగ్గాలేక "బొబ్బిలి యుద్ధా"న్ని చక్కగా చెప్పలేకపోయింది.

పలనాటియుద్ధం బుర్రకథ చెప్పిన నిట్టల బ్రదర్సువారు మాత్రం ప్రేక్షకులను, తాము కథ చెప్పిన అరగంటసేపూ ఉర్రూతలూగించారంటే అతిశయోక్తి కాదు.

ఆఖరిరోజున వేపకాయల వెంకట్రావు దళంవారు "అల్లూరి సీతారామరాజు" బుర్రకథ చెప్పారు. వర్షంవల్ల మాటిమాటికీ జనం చెదిరిపోతున్న కారణంగా కథ అంతగా రక్తికట్టలేదు.

ఇక చెప్పుకోదగినది - శ్రీ కోరాడ శిష్యురాలు కుమారి గీతా శేషాచలం కూచిపూడి నృత్యం.

కూచిపూడి నృత్యం - శాస్త్రీయమైన భారత నాట్యమేగాని, అనేక [illegible] శ్రీ కోరాడ అభినందనీయులు [illegible] కుమారి దశావతారముల నృత్యములలో స్థిరపడింది. "కస్తూరీ తిలకం లలాట ఫలకే..." ప్రజలను సమ్మోహితులను చేసింది. శ్రీ [illegible] రామారావుగారి కోరికపై శ్రీ కోరాడ కూచిపూడి నాట్యరీతిపై ఉపన్యసించారు

శ్రీమతి సుమిత్రాదేవిగారు శ్రీ శ్రీ, గురజాడ గేయాలను మిళితంచేసి హిందూస్థానీ గానంచేసి, ప్రేక్షకులను ముగ్ధులను గావించారు.

ఆంధ్రలో కమ్యూనిస్టు మహోద్యమం ప్రతిపాదించిన చైతన్యమే - యీ సాంస్కృతిక కార్యక్రమాలని అనేకులు చెప్పుతున్నారు.

యాడికి కేంద్ర ఉపాధ్యాయసమావేశం

యాడికి, జూన్ 16

అనంతపురంజిల్లా యాడికి కేంద్ర ప్రాథమికోపాధ్యాయ సంఘ వార్షికోత్సవం జూన్ 10 వ తేదీన జిల్లా పరిషత్సభ్యులు శ్రీ వి. కె. ఓబిరెడ్డిగారి అధ్యక్షతను స్థానిక పాఠశాలలో జరిగింది.

వార్షికోత్సవానికి తాడిపత్రి స్కూళ్ళ డెప్యూటీ ఇన్స్పెక్టరు శ్రీ వి. హెచ్. రామపున్నయ్యగారు హాజరై నిర్బంధ విద్యావిధానం, ఉపాధ్యాయుల బాధ్యతలను గురించి విపులీకరించారు.

ఉపాధ్యాయులు శ్రీ ఫై. రామకృష్ణయ్య, శ్రీ ఎ. కేశవయ్య, శ్రీ యం. జోసఫ్, శ్రీ పి సంజీవరాజు, శ్రీ బి. వరదరాజు గార్లు ఉపాధ్యాయుల, యిబ్బందులు, పరిషత్తు ఆఫీసులో జరుగు అంతులేని జాప్యములు గురించి ప్రసంగించారు.

అధ్యక్షులు శ్రీ ఓబిరెడ్డిగారు ఉపాధ్యాయులకు తమ శాయశక్తులా తోడ్పడుతానని తెలిపారు.

కార్యదర్శి శ్రీ శేషానందంగారు వందన సమర్పణ చేశారు.

నక్కపల్లి బ్లాక్ లో రోడ్డు శ్రమదానం

దార్లపూడి, జూన్ 18

విశాఖజిల్లా నక్కపల్లిబ్లాక్ లోని దార్లపూడి, నక్కపల్లి, పెదగుమ్ములూరు, పెనుగొల్లు మున్నగు వివిధ గ్రామాల యువజన సంఘాల సభ్యులు ఇటీవల బ్లాక్ అధికారుల ఆధ్వర్యాన శ్రమదానంతో రోడ్డునిర్మించారు

బి. డి. ఓ. ఆఫీసునుండి గ్రాండ్ ట్రంక్ రోడ్డుకు కలుపుతూ సుమారు 8 గజముల వెడల్పు 60 గజముల పొడవుతో ఈ నూతనరోడ్డు నిర్మించబడినది.

నెల్లూరుజిల్లా కోవూరులో సాయి బ్రాహ్మణసంఘ ఆధ్వర్యమున శ్రీ త్యాగరాజస్వామి వుత్సవములు, పాటకచ్చేరీలు మూడురోజులపాటు జరిగినవి.

నూజివీడు పంచాయతీ అధ్యక్షుని ఎన్నిక

నూజివీడు, జూన్ 15

నూజివీడు పంచాయతీ అధ్యక్షులుగా శ్రీ ఆకుల కాంతారాయుడు (కాశాని వెంకటరత్నం గ్రూపు) గారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నిన్న డివిజనల్ పంచాయతీ ఆఫీసరు సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది.

నూజివీడు పంచాయతీలో స్థానిక శాసనసభ్యులు శ్రీ ఎమ్. ఆర్. అప్పారావుగారి వర్గంవారు తొమ్మిదిమంది, శ్రీ కాశానివర్గంవారు ఏడు గురు వున్నారు.

ఇదివరకు అప్పారావుగారి వర్గానికి చెందిన శ్రీ పి. సీతాచలంగారు అధ్యక్షులుగావుండి [illegible] రాజీనామా నివ్వటంవలన ఆయన అధ్యక్ష పదవికి రాజీనామా నిచ్చారు. ఫలితంగా ఈ ఉపఎన్నిక జరిగింది.

శ్రీ కాంతారాయుడుగారు గత 30 సంవత్సరాలనుంచీ పంచాయతీ సభ్యులు. 9 సంవత్సరాలు అధ్యక్షులుగా కూడా పనిచేశారు. (వి.వి.)

ప్రకటన

అగ్రికల్చరల్ కాలేజీ, బాపట్లలో అగ్రికల్చరల్ లో ప్రీ ప్రొఫెషనల్ మరియు బి. యస్. సి (అగ్రి) డిగ్రీకోర్సు మొదటి సంవత్సరంలో ప్రవేశములు.

పైన పేర్కొన్న కోర్సులకు దరఖాస్తులు స్వీకరించు గడువు 30-6-61 వరకు పొడిగించబడినది. అగ్రికల్చరల్ లో ప్రీ-ప్రొఫెషనల్ కోర్సు మరియు 3 సం॥ల బి యస్సి. (అగ్రి) దరఖాస్తు పారము, ప్రాస్పెక్టసుల కొరకు ఒక్కొక్కదానికి విడిగా 1 రూపాయి మనియార్డరుద్వారా గాని లేక ప్రత్యక్షముగాని చెల్లించి ప్రిన్సిపాల్ అగ్రికల్చరల్ కాలేజి బాపట్లవారివద్దనుండి పొందవచ్చు. పోస్టల్ ఆర్డర్లు, పోస్టల్ స్టాంపులు మరియు స్వంత చిరునామా కలిగిన కవరులు అంగీకరించబడవు.

దరఖాస్తు పారముల నిమిత్తమై ఇంతవరకు ఈ ఆఫీసుకు చేరిన మనియార్డరు దారులకు దరఖాస్తులు త్వరలో పంపబడును.

ప్రిన్సిపాల్,
అగ్రికల్చరల్ కాలేజి, బాపట్ల.

ఓవర్సీర్స్ కోర్సు, ఏలూరు.

ఎస్. ఎస్. ఎల్. సి., హెచ్. ఎస్. సి., మెట్రిక్ తప్పినా, ప్యాసయినా యీ కోర్సు మా కాలేజీలో చదివి ప్యాసయి, మైనరు యిరిగేషన్, మునిసిపాలిటీ, పంచాయతీ, రైల్వే, భిలాయ్-నాగార్జునసాగర్ మొదలగు ప్రాజెక్టులలో నెల 1కి రు 90/- నుండి రూ 230/-ల వరకు జీతము పొందుచున్నారు. ఉద్యోగములు పొందుటకు కాలేజీ పూర్తిగా సహాయపడును. ఈ కాలేజీలో నూటికి 85 మంది ప్యాసగుచున్నారు లాడ్జింగు ఉచితము. కోర్సు 10 మాసములు. అప్లికేషను ఫారమునకు 0-50 న.పై. మనియార్డరు చేయవలయును.

కాలేజీ ప్రారంభము: 1-7-1961
ప్రిన్సిపాల్, పాలిటెక్నిక్ కాలేజి, ఏలూరు

సౌమ్యమైనది అయినా
త్వరగా కడుపును క్రమపరుస్తుంది
బాల్ శూలార్క
గ్రైప్ మిక్శ్చర్

జండు ఫార్మస్యూటికల్ వర్క్స్
లిమిటెడ్.
గోఖలె రోడ్ సౌత్ బొంబాయి 28
మేస్సర్సు దామోదర్ & కంపెనీ, 113 నైనియప్ప నాయకన్‌వీధి, మద్రాసు.
మెస్సర్సు సౌరాష్ట్ర మెడికల్ స్టోర్సు, 14/342 మిల్లురోడ్డు, కోయంబత్తూరు

★ కుటుంబం అంటే ఏమిటి?
అది ఏ రూపంనుండి ఏ రూపం ధరిస్తూ వచ్చింది?
★ వ్యక్తి ఆస్తి. దాని పుట్టుక ఎలా కల్గింది?
దీని పరిణామం ఏమిటి?
★ రాజ్యాంగ యంత్రం ఏ క్రమంలో,
ఏ అవసరాలకోసం ఏర్పడింది?
దీని అసలు స్వభావం ఏమిటి?

ఇవన్నీ అందర్నీ ఎదుర్కొనే ప్రశ్నలు నిత్యమూ....
వాటికి శాస్త్రీయంగా సోదాహరణంగా
సమాధానాన్ని యిచ్చే గ్రంథమే.

కుటుంబం, వ్యక్తిగత ఆస్తి, రాజ్యాంగయంత్రాల పుట్టుక
రచన: ఫ్రెడరిక్ ఏంగెల్స్
అనువాదం: మ. రామమోహనరావు
268 పేజీలు — రూ. 2/-లు
(పోస్టేజి అదనం)
ప్రతులకు:
విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ
పీపుల్సు బుక్ హౌస్, హైదరాబాద్

ఆంధ్ర జాతీయ కళాశాల
మచిలీపట్నం

1961-62 సంవత్సరపు కాలేజీ 16-6-61 నుండి తెరువబడినది. ప్రీ యూనివర్శిటీ, మూడేండ్లు బి. ఏ., బి. యస్‌సి., బి. కాం. డిగ్రీ కోర్సులకు 15-6-61 నుండి అడ్మిషనులు ప్రారంభింపబడినవి.

అడ్మిషను, దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టస్ కాలేజీనుండి లభింపగలవు. లేదా స్వంత అడ్రసు వ్రాసి, తగినంత పోస్టేజి స్టాంపులు అంటించబడిన కవరు పంపి, పొందవచ్చును.

ఎం. శివకామయ్య, ప్రిన్సిపాల్.

రు. 100 బహుమతి

నాతాలూకు లో కలకల్లు నాకు రావలసిన ప్రోనోట్లు, తనఖాపత్రాలు కలిపిన కాగితములు రెండు చిన్న చిన్న కట్టలుగా కట్టి నా యింటియందు అవనిగడ్డ కి॥ శె॥ కొత్తపేటలో వుంచుకున్నాను. నాకు యింటివల [illegible] యిప్పటికి 15 రోజులక్రిందనుంచి అవనిగడ్డలోనుండి శ్రీ కె. రాధాకృష్ణమూర్తి ఎం. బి. బి. ఎస్. డాక్టరుగారిచే వైద్య సేవ చేయించుకొనుచున్నాను. నిన్నటి రోజున యింటికి వెళ్ళి చూడగా నా కట్టలు కనబడలేదు. ఆ కట్టలో నున్న నా ఆసాముల పేర్లు, నా బకాయి మొత్తములు యీక్రింద వివరించడమైనది. యీ కాగితాల కట్ట ఎవరికైనా దొరికి నాకు యిచ్చువారికి పై బహుమతి యివ్వగలను.

నా వివరం : (1) భూపతి కిష్టయ్య గా॥ విశ్వనాధపల్లి తనఖా 1 కి॥ కొత్తపాలెం రు. 1500/-, (2) మాచెపల్లి కాశీవిశ్వనాధరావు నోట్లు 2 రు. 1500/-, (3) కమ్మిలి చాదరి నారాయణ నోటు 1 రు. 200/-, (4) సనకా లక్ష్మయ్య గా॥ వి. కొత్తపాలెం నోటు 1 రు 800/-, (5) బడే (కోదండ రామయ్య) తిప్పపాలెం, నోటు 1 రు. 200/-, (6) కమ్మిలి కాలకోటయ్య తిప్పపాలెం నోటు 1 రు. 50/- (7) అప్పికట్ల ఘంటయ్య గా॥ మాచవరం తనఖా 1 వడ్లు పోను అసలు రు 250-0-0/-, (8) వల్లిశెట్టి కోటయ్య నోటు 1 రు. 500-0-0 (9) పేరిల జనార్దనరావు, తెనాలి నోటు 1 రు. 550-0-0 (10) జగ్గ మంగయ్య గా॥ మాచవరం నోటు 1 రు. 500-0-0 (11) [illegible] శివరామస్వామి గా॥ కలందపాలెం నోటు 1 రు. 100-0-0 (12) గోళ్ళ అప్పయ్య గా॥ రామకోటిపురం నోటు 1 రు. 150-0-0 యివిగాక యింకా మరికొన్ని ప్రోనోట్లు, కాగితములు వున్నవి (ఆ పోయిన కట్టలోను)

మాచెపల్లి వెంకటకృష్ణయ్య, 16-6-61

మూల సూత్రాలపై స్థూలంగ అంగీకారం

తటస్థ దేశాల సన్నాహక సమావేశంలో భారత వైఖరికి విజయమని శ్రీ ఆర్. కె. నెహ్రూ

న్యూఢిల్లీ, జూన్ 15

కెయిరోలో జరిగిన తటస్థదేశాల సన్నాహక సమావేశంలో స్థూలంగా అంగీకారం కుదిరిందనీ, భారతదేశం అనుసరిస్తున్న మూలసూత్రాలను, వైఖరిని సాధారణంగా ఆమోదించడం జరిగిందనీ భారతీయ విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ నేడు చెప్పారు..

కెయిరోనుండి శ్రీ నెహ్రూ నేడిక్కడికి వచ్చారు. సెప్టెంబరు 1 వ తేదీన యుగోస్లావియాలో జరగాలనున్న తటస్థదేశాల ప్రభుత్వాధిపతుల సమావేశంలో పాల్గొనడానికి భారతదేశం మాట ఇవ్వలేదన్నారు. "ఈ సన్నాహక సమావేశంలో మేము పాల్గొన్నామంటే అర్థం అలాంటి అధిపతుల సభ జరగవచ్చుననే సూత్రానికి వ్యతిరేకులం కాదని మాత్రమే" అన్నారు.

శ్రీ ఆర్. కె. నెహ్రూ విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడారు.

"శాంతి, అభ్యుదయ ప్రయోజనాల కోసం తటస్థదేశాలతో ఎప్పుడూ సన్నిహిత సహకారాన్ని కోరుతుంటూనే వున్నాం. అలాగే ఇప్పుడు ఈ తటస్థదేశాధిపతులసభ ఎప్పుడైనా జరగడమంటూ సంభవిస్తే ఆ ఆశయాన్ని నెరవేర్చగలదనే ఆశిస్తున్నాం" అన్నారు.

తటస్థదేశాలసభకు గిజెంగా ప్రభుత్వానికి ప్రాతినిధ్యం ఇవ్వాలన్న సమస్యమీద భారతదేశం అసంబద్ధమైన వైఖరిని, పరస్పర విరుద్ధమైన వైఖరిని తీసుకుంటున్నదని తెలుపబడిన పత్రికా వార్తలపై వ్యాఖ్యానిస్తూ ఇలా అన్నారు:

"అదంతా పూర్తిగా తప్పు. గిజెంగా ప్రభుత్వం విషయంలో భారతప్రభుత్వ వైఖరిలో మార్పేమీ లేదు. ఈ సన్నాహక సమావేశంలో ఆ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం ఇవ్వడానికిగానీ, అధిపతుల సభలో ప్రాతినిధ్యం ఇవ్వడానికిగానీ భారతప్రభుత్వం అంగీకరించలేదు."

అధిపతుల సభలో పాల్గొనడానికి ఆహ్వానాలు పంపేందుకు ప్రాతినిధ్య సూత్రాలను నిర్ణయించారనీ, ఇప్పుడు కెయిరోలోవున్న రాయబారుల సంఘం వాటిని అమలు జరుపుతుందనీ చెప్పారు.

ఈ సన్నాహక సమావేశంలో కుదిరిన అంగీకారాన్ని వివిధ ప్రభుత్వాలు పరిశీలిస్తున్నాయి.

గిజెంగా ప్రభుత్వానికి ప్రాతినిధ్యం ఇచ్చే విషయాన్ని మరొకసారి ప్రస్తావించి ప్రస్తుతం కాంగోలో పార్లమెంటు ద్వారా ఒక కొత్త ప్రభుత్వం ఏర్పడడానికి విరాను కృషిచేస్తున్నదనీ, ఇప్పుడు ఒకరి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇంకొకరి ప్రభుత్వాన్ని గుర్తించడం సరికాదనీ, యీ విషయంలో భారతప్రభుత్వం ఎప్పుడూ ఒకే విధమైన వైఖరిని అవలంబించుతున్నదనీ చెప్పారు.

ఆల్జీరియా తాత్కాలిక ప్రభుత్వం విషయం [illegible]. ఆ ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం గుర్తించకపోయినా ఆల్జీరియా ప్రజలలో విభేదాలులేవనీ, అక్కడ ఘర్షణ ఒక విదేశంతోననీ చెప్పారు. ఆల్జీరియా ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం గుర్తించకపోయినా ఆల్జీరియాప్రజల పోరాటాన్ని పూర్తిగా బలపరుస్తున్నదన్నారు. కెయిరో సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులలో అధికసంఖ్యాకులు ఆ ప్రభుత్వానికి కూడా ప్రాతినిధ్యం ఇవ్వాలని ప్రతిపాదించినప్పుడు భారతదేశం ఓటింగులో పాల్గొనలేదన్నారు.

రాజధానిలో "జాజ్" గడియారాల ఫ్యాక్టరీ

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, జూన్ 16

ప్రఖ్యాతిగాంచిన "జాజ్" అలారం గడియారాలను త్వరలోనే హైదరాబాద్‌లో తయారుచేయబోతున్నారు.

స్విస్, ఫ్రెంచి కంపెనీల సహకారంతో ఒక భారతీయ కంపెనీ ఈ ఫ్యాక్టరీని సనత్‌నగర్‌లోని పారిశ్రామిక ప్రాంతంలో నెలకొల్పాలని నిశ్చయించింది. ఫ్యాక్టరీ భవనాలకు శంకుస్థాపన యీనెలలోనే జరుగుతుందనీ, ఫ్యాక్టరీని అంతా ఎయిర్ కండిషన్ చేస్తారనీ తెలుస్తున్నది.

రష్యా, ఉత్తర వియత్నామ్‌లపై హారిమన్ ఆరోపణ

జెనీవా, జూన్ 15

లావోస్‌లోని విప్లవ సేనలకు సోవియట్ ఇప్పటికీ ఇంచుమించు ప్రతిరోజూ విమానాలద్వారా ఆయుధాలను అందజేస్తున్నదని, అమెరికా ప్రతినిధి అవ్రెల్ హారిమన్ నేడు జెనీవాలోని 14 దేశాల సమావేశంలో ప్రసంగిస్తూ ఆరోపించారు. ఈ సప్లయిలకు ఉత్తర వియత్నామ్ ఒక వేదికగా ఉపయోగపడుతున్నదన్నారు.

బాన్‌పడాంగ్‌పై వారం క్రితం పాథెట్‌లావో సేనలు జరిపిన దాడిలో ఉత్తర వియత్నామ్ సైనికదళాలు కనీసం రెండయినా పాల్గొన్నాయని హారిమన్ అన్నారు.

బాన్‌పడాంగ్ ఘటనకు బౌనోమ్ పక్షంవారి కవ్వింపుచర్యలే కారణమనీ, విప్లవసేనల అధీనంలో ఉన్న ప్రాంతంలోకి అమెరికావారి ప్రత్యక్ష నాయకత్వాన బౌనోమ్ పక్షపు సైనికులను చొప్పించారనీ సౌవన్నా ఫౌమా, పాథెట్‌లావో పక్షాలు చేసిన ప్రకటన నిజంకాదని హారిమన్ బుకాయించారు.

బౌనోమ్‌పక్ష సైనికులకు అమెరికా సైనికాధికారులు నాయకత్వం వహించారని గ్రోమికో అన్న మాటలకు జవాబు చెబుతూ, అక్కడ ఏడుగురు అమెరికన్లు మాత్రమే ఉన్నారనీ, వారిలో ఒక్కడుమాత్రమే సైనికాధికారి అనీ, వారక్కడ ఏప్రిల్ మాసం నుండి ఉన్నారనీ, ఇదేమీ రహస్యం కాదనీ హారిమన్ అన్నారు.

బాపట్ల పంచాయతీ సమితివారి ఆధ్వర్యమున జిల్లెలమూడి గ్రామంలో జూన్ 11, 12, 13 తేదీలలో గ్రామసహాయకుల శిక్షణ శిబిరము నిర్వహించబడినది.

లావోస్‌లో యుద్ధ విరమణ : చక్కగా జరుగుతున్నదని ప్రకటన

జెనీవా, జూన్ 15

లావోస్‌లో యుద్ధవిరమణ చక్కగానే అమలు జరుగుతున్నదనీ, ఇది మరింత సమర్థవంతంగా అమలు జరిగేలాగా చేయగల అవకాశాలున్నాయనీ, లావోస్ యుద్ధవిరమణ తనిఖీ సంఘం జెనీవా సమావేశానికి పంపిన తన తాజా నివేదికలో తెలిపింది.

జెనీవా సమావేశ సహాధ్యక్షులయిన బ్రిటిష్, సోవియట్ విదేశాంగమంత్రులకు పంపిన ఈ నివేదికను నేడు ప్రచురించారు.

బాన్ పడాంగ్ ఘటనను గురించి ఈ నివేదికలో ఇలాఉంది:

ఇది యుద్ధవిరమణకు భంగకరమైన ఘటనే. ఇటువంటివి యిక జరగవనే ఆశిస్తున్నాము. మే 20 వ తేదీనుండి వచ్చిన ఫిర్యాదులను, ఎదురు ఫిర్యాదులను పరిశీలించి చూస్తే, యుద్ధవిరమణ మొత్తంమీద చక్కగానే అమలు జరుగుతున్నదని తేలుతూంది.

యుద్ధవిరమణ ఇంకాబాగా అమలు జరిగేలా చేయడానికి అవకాశం ఉంది. ఇందుకు అవసరమయిన చర్యలను గురించి సహాధ్యక్షులకు నివేదిక పంపాము.

ఉభయపక్షాల సేనలు చేరువగా ఉన్న ప్రాంతాలకువెళ్లి యుద్ధవిరమణ తనిఖీ దళాలను ఏర్పాటుచేయడానికీ, సంప్రతింపులు జరుగుతూన్నకాలంలో ఘర్షణలు జరక్కుండా చూడడానికీ, తనిఖీ సంఘానికి అవకాశం కలిగించేందుకు బాన్ నామోన్‌లో సంప్రతింపులు జరుపుతూన్న మూడు లావోస్ ముఖ్యపక్షాలూ అంగీకరించాయి.

బాన్‌పడాంగ్ ఘటనను గురించి జూన్ 11 న వియంతియాను (బౌనోమ్ పక్షం) అధికారులు తనిఖీ సంఘానికి ఫిర్యాదు చేశారు. అక్కడ తమ సైనికులు తొమ్మిదిమంది చనిపోయారనీ, 21 మంది గాయపడ్డారనీ, ముగ్గురు కనపడడం లేదనీ అన్నారు. పాథెట్‌లావో పక్షానికి ఈ ఘటనలో జరిగిన నష్టంగురించి సమాచారం లేదు, కాని వారికి కలిగిన నష్టాలన్నీ ఎదుటి పక్షం వారు పాతినమందు పాతరలు ప్రేలడం వల్ల కలిగినవే అని తెలుస్తూంది.

యుద్ధవిరమణ తనిఖీ సంఘంవారు [illegible] అవసరంలేకుండానే, లావోస్ మూడు పక్షాలవారూ బాన్ నామోన్ గ్రామంలో రాజకీయ, సైనిక సంప్రతింపులు సాగించుకోటానికి మొదట కుదిరిన ఒప్పందంలో వియంతియాను (బౌనోమ్) పక్షంవారు తరువాత విభేదించారని తనిఖీ సంఘం ఈ నివేదికలో తెలిపింది.

రాజశేఖరరెడ్డి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

తరలించదలచినప్పుడు వారికి ముందుగా పునరావాసం కల్పించడం ఏ నాగరిక ప్రభుత్వానికైనా బాధ్యత అవుతుంది. అందుచేత కేరళ ప్రభుత్వం కామ్రేడ్ గోపాలన్‌ను తక్షణం విడిచిపెట్టాలనీ, అత్యంత సమంజసమైన ఆయన కోర్కెలను అంగీకరించాలనీ, వేలాదిగా భూమిలేని రైతులు, వ్యవసాయ కార్మికులకు న్యాయం కలుగజేయాలనీ అభ్యర్థిస్తున్నాను.

"కాంగ్రెసు, కమ్యూనిస్టు, పి. ఎస్. పి., సోషలిస్టు పార్టీలకు చెందినవారికీ ప్రజాతంత్రవాదులందరికీ యీ న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం అంగీకరించేలాగ ముక్తకంఠంతో ఒత్తిడిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విధంగానే మన జాతీయోద్యమంలో ప్రముఖపాత్ర వహించినవారి అమూల్యమైన ప్రాణాలను రక్షించగలం.

"ఇది రాజకీయాలకు, సిద్ధాంతాలకు సంబంధించిన సమస్య కాదు. తమ స్వస్థలాలనుండి వెళ్లగొట్టబడినవారికి న్యాయం కలుగజేయటమనే అతి సామాన్యమైన విషయం మాత్రమే. కాబట్టి అందరూ కామ్రేడ్ గోపాలన్ ప్రాణాలను రక్షించడానికి కృషిచేయాలని కోరుతున్నాను.

50,000 గడియారములు
ఉచితం!!!
- క్రాస్‌వర్డ్ కాదు
- లాటరీకాదు
- జూదముకాదు

ఖాళీ సమయంలో పనిచేయుటకు మంచి జీతము లేక కమీషను పద్ధతిపై అన్ని చోట్ల ఏజెంట్లు కావలయును.
పూర్తి వివరములతో వ్రాయండి.
పి. యస్. వాచ్ కం.
ఆనందనగర్, బొంబాయి-26.

పెళ్ళి కుమారులకు ఆశాభంగం

ఆగ్రా, జూన్ 15

ధోల్పూరు నుండి బాజాభజంత్రీలతోనూ, బంధుమిత్ర పురోహితులతోనూ ఇక్కడికివచ్చిన నలుగురు పెళ్ళికొడుకులు పెళ్ళి కూతుళ్ళ మొగమైనా చూడకుండా తిరిగి పోవలసివచ్చింది.

పెళ్ళికుమారులు కట్నాలుగా చాలా డబ్బు పెళ్ళి కూతురు తల్లిదండ్రులకు చెల్లించారట. కాని మొగపెళ్ళివారు ఆగ్రాకు వచ్చి చేరేసరికి ఆడపెళ్ళివారు అంతులేరు. పెళ్ళి కుమార్తెలూ, వారి తల్లిదండ్రులూ అయిపు లేకుండాపోయారు.

విజయవాడకు గుల్హాతీ కమిషన్ 24 వ తేదీ రాక

విజయవాడ, జూన్ 16

కృష్ణా, గోదావరి నదులలో ప్రవహిస్తున్న నీటి లెక్కలను తిరిగి పరిశీలించటానికి కేంద్రంచే నియమించబడిన గుల్హాటీ కమిషన్ యీనెల 24వ తేదీ ఉదయం ఢిల్లీనుండి యిక్కడకు వస్తోంది.

ఆరోజు ఉదయం కృష్ణా బ్యారేజ్, తూర్పు డెల్టాప్రాంతంలో గుడివాడ, పులిగడ్డ, మచిలీపట్నం ప్రాంతాలు సందర్శిస్తారు. సాయంత్రం పశ్చిమ డెల్టా ప్రాంతంలో దుగ్గిరాల, తెనాలి ప్రాంతాలు చూస్తారు. 25 వ తేదీ ఉదయం యిక్కడనుండి ధవళేశ్వరం వెళ్తారు. అక్కడ గోదావరి ఆనకట్ట ప్రాంతం, గోదావరి డెల్టాలో ముఖ్యమైన ప్రాంతాలు పరిశీలిస్తారు

రాష్ట్రప్రత్యేకసలహాచీఫ్ ఇంజనీర్ శ్రీ యల్. వెంకటకృష్ణఅయ్యర్, ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు శ్రీ వెంకట్రామన్ గార్లు ఈ కమిషన్ వెంట ఉంటారు.

గత పదిసంవత్సరాలుగా కృష్ణాలో విజయవాడవద్ద ఎంత నీరు ప్రవహిస్తున్నదీ, పి. డబ్ల్యు. డి. శాఖవారు నిర్వహిస్తున్న లెక్కలనుబట్టి తనిఖీచేస్తారు. వరదలొచ్చినప్పుడు, వేసవికాలంలో రేవు ఎండిపోయినప్పుడు ప్రవహించే నీటి లెక్కలుకూడా చూస్తారు. దీనితోపాటు కృష్ణాడెల్టాలో సాగవుతున్న భూములకు రెండు పంటలకూ నీరు ఎంత అవసరమోకూడా పరిశీలిస్తారు ఇదేవిధంగా గోదావరినదీజలాల విషయం, సాగుకు అవసరమైన నీటి లెక్కలు చూస్తారు.

ప్రధానికి కేరళ ప్రభుత్వ నివేదిక

తిరువనంతపురం, జూన్ 15

శ్రీ ఎ. కె. గోపాలన్ నిరాహార దీక్షకు దారితీసిన పరిస్థితులను గురించి వివరిస్తూ కేరళప్రభుత్వం ప్రధాని నెహ్రూకు నేడొక నివేదిక పంపించిందని తెలుస్తున్నది.

శ్రీ గోపాలన్‌నుండి తనకు వచ్చిన లేఖను శ్రీ నెహ్రూ కేరళముఖ్యమంత్రికి పంపించగా అందుకు సమాధానంగా పై నివేదికను పంపారని తెలుస్తున్నది.

సంపూర్ణమైన చర్మ ఆరోగ్యమునకు ఒక సబ్బును తయారుచేయుటలో విజ్ఞానము ప్రకృతికి సహాయపడుతోంది

ఉత్తమ్ నీమ్ సబ్బు సూక్ష్మజీవులను నాశనము చేస్తుంది మరియు మీ చర్మ ఆరోగ్యమునకు రక్షణనిస్తుంది ఉత్తమ్ నీమ్ సబ్బులో విజ్ఞానపు సహాయముతో వేపయొక్క ఆరోగ్యరక్షక మరియు స్వస్థతవరచెడు గుణములు యితర ప్రత్యేకమైన ఔషధములతో కలుపబడినవి అందువలన దివ్యమైన ఔషధములు చేర్చబడిన యీ సబ్బు మీ చర్మమునకు ఎల్లప్పుడూ రక్షణనిస్తుంది



మోడల్ సోప్ కంపెనీ, పి. బి. నెం. 2287, కలకత్తా



ఉత్పత్తిచేయువారు :
బాటా షూ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
చూపులందు మంచిది
నడచుటకు మంచిది
మన్నుటలో మంచిది



ఆంధ్ర: వాణీ ఫిలింస్ విజయవాడ , సీడెడ్ బ్యానర్ పిక్చర్స్ గుంతకల్లు , నైజాం. ఉదయశ్రీ పిక్చర్స్ సికింద్రాబాదు..

సంపాదకవర్గం : మోటూరు హనుమంతరావు (అధ్యక్షుడు) కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరు బలరామమూర్తి, విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు స్వతంత్ర అక్ష ప్రింటర్సు, విజయవాడ-2.